# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

మంగళవారం 31, డిసెంబర్ 2024 | 16 పేజీలు




## ప్రజావాణి సమస్యలకు సత్వర పరిష్కార మార్గం చూపాలి

- ప్రజావాణి ఫిర్యాదులు: 32 - జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్




జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త: ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు సత్వర పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ బి,సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

2లో...

## కాంగ్రెస్ కమీషన్ల సర్కార్



కరీంనగర్, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏ బిల్లు మంజూరు కావాలన్నా 8 నుంచి 14 శాతం కమీషన్లు దండుకుంటోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆరోపణలు చేశాడు. కాంగ్రెస్ కేబినెట్ లో కొందరు నిజాయితీ మంత్రులున్నారని, వారికి ఈ విషయం ఏ మాత్రం నచ్చడం లేదన్నారు. ఈ కమీషన్లపై కాంగ్రెస్ లోనే అంతర్యుద్ధం నడుస్తోందన్నారు. ఎప్పుడైనా ఈ కమీషన్ల భాగోతం బద్దలు కావొచ్చని అన్నారు.

- బిల్లులివ్వకుండా అప్పులపాలు చేయడం దుర్మార్గం
- కాంగ్రెస్ బిల్లులు చెల్లించేలా చేస్తాం
- కాంగ్రెస్ సర్కార్ వల్లే రాష్ట్రంలో క్రైం రేట్ పెరిగింది
- అల్లు అర్జున్‌కు, రేవంత్‌కు ఎక్కడో చెడింది
- ఆరు గ్యారంటీలపై చర్చ మళ్లించేందుకు కాంగ్రెస్ డ్రామాలాడుతోంది
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

2 లో..

వివరాలు 2 లో..

## 31 వేడుకలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

రాత్రి 10గంటల నుంచి స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

పట్టుబడ్డ వారిపై కేసు నమోదు చేసి బైండోవర్ చేస్తాం

రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్



2లో...

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల ప్రజలు 31 వేడుకలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఒక సూచించారు. ఈ సందర్భంగా కమిషనరేట్ పరిధిలోని ప్రజలందరికీ పోలీసు శాఖ తరుపున నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. డిసెంబర్ 31 రాత్రి నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో స్థానిక పోలీసులతోపాటు ట్రాఫిక్, టాస్క్‌ఫోర్స్, క్రైమ్, షీ టీమ్స్, మఫ్టీ టీమ్స్, స్పెషల్ బ్రాంచ్ సిబ్బందితో ప్రమాదాల నివారణకు, అక్రమ సిట్టింగులు, ఆరు బయట మద్యం సేవించడం, గుంపులు గుంపులుగా తిరుగుతూ మహిళలను వేధింపులకు గురి చేస్తూ, ఇబ్బందులు పెట్టే వారిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణతోపాటు పెట్రోలింగ్ విభాగాలకు చెందిన పోలీసులు ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహిస్తారని తెలిపారు.

## మా భూమి మాకు ఇప్పించండి సారు

### కలెక్టర్‌తో మొరపెట్టుకున్న 80 ఏండ్ల వృద్ధురాలు



వేములవాడ టౌన్, ప్రభాత వార్త: తమ భూమిని కబ్జా కోరల్లో నుండి విడిపించి తమకు అప్పగించాలని ఓ 80 ఏండ్ల వృద్ధురాలు జిల్లా కలెక్టర్ తో మొరపెట్టుకుంది. వేములవాడ పట్టణానికి చెందిన వేముల నాగవ్వకు పట్టణ శివారులోని 696, 697 సర్వే నంబర్లలో ఎకరం 20 గుంటల భూమి ఉంది.

## జోరందుకున్న యాసంగి వరి నాట్లు



ఇల్లంతకుంట, ప్రభాతవార్త: మండలంలోని అన్ని గ్రామాల్లో యాసంగి వరి నాట్లు జోరందుకున్నాయి. మండలంలో దాదాపు అన్ని గ్రామాలలో వ్యవసాయ ఆధారిత కుటుంబాలు ఎక్కువ. ఉన్న కొద్దో గొప్పో భూమిని వ్యవసాయ భూమిగా మార్చుకొని నేలను బట్టి రైతులు పంటను వేయడం జరుగుతుంది . గత కొద్ది కాలంగా వర్షాభావం వల్ల సాగు నీరు ఎక్కువ అందు బాటులో ఉండటంతో రైతులు ఇతర పంటల కంటే వరి నాట్ల వైపే ఎక్కువ మొగ్గుచూపుతున్నారు.

2 లో..



# ప్రజావాణి సమస్యలకు సత్వర పరిష్కార మార్గం చూపాలి






మొదటి పేజి తరువాయి..

సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు, కలెక్టర్లు బి,ఎస్ లత గౌతమ్ రెడ్డి,కలసి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 32, ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు, బి ఎస్ లత గౌతమ్ రెడ్డి,ఆర్డీవోలు,మధు సుధను,జివాకర్ రెడ్డి,కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంతరావు, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కమీషన్ల సర్కార్

మొదటి పేజి తురువాయి..

కమీషన్ల మోజులో పడి ఢిల్లీ కాంగ్రెస్ నేతలకు కప్పం కడుతూ తమ సీటును కాపాడుకోవడానికే కాంగ్రెస్ పాలకులు పరిమితమయ్యారే తప్ప ప్రజా సమస్యలను పూర్తిగా గాలికొదిలేశారని మండిపడ్డారు. రాష్ట్రంలో పెండింగ్ బిల్లులు మంజూరు కాక రాష్ట్రవ్యాప్తంగా 12 వేలకు పైగా మాజీ సర్పంచులు రోడ్డున పడ్డా రేవంత్ రెడ్డి సర్కార్ కు చీమ కుట్టినట్లయినా లేదని మండిపడ్డారు. మాజీ సర్పంచులకు కిషన్ రెడ్డి నాయకత్వంలో బీజేపీ అండగా నిలుస్తోందన్నారు. మాజీ సర్పంచుల పక్షాన అతి త్వరలోనే ఉద్యమిస్తామన్నారు. సోమవారం తాజా మాజీ సర్పంచుల రాష్ట్ర సంఘం అధ్యక్షుడు అక్కినపల్లి కరుణాకర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జేఏసీ నాయకులు కరీంనగర్ ఎంపీ కార్యాలయానికి తరలివచ్చి బండి సంజయ్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కరుణాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నో సమస్యలపై పోరాడి పరిష్కారం చూపిన నాయకుడు బండి సంజయ్ అన్నారు. మాజీ సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా ఆయన దృష్టికి తీసుకొచ్చి పరిష్కరిస్తారనే నమ్మకంతో కలిసి వినతి పత్రం సమర్పించామని తెలిపారు. మేం ప్రజల కోసం పనులు చేసి అప్పుల పాలైతే... కనీసం పెండింగ్ బిల్లులు మంజూరు చేయకపోవడంతో ఇయాళ రోడ్డున పడ్డామన్నారు.మా పక్షాన పోరాడాలని సంజయన్నను కోరామని తెలిపారు.. అండగా ఉంటానన్న భరోసానిచ్చిన బండి సంజయ్ అన్నకు రుణపడి ఉంటాం...అని తెలిపారు. అనంతరం బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కార్ తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.. కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ నాయకత్వం ఎప్పుడు సమావేశమైనా తాజా మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లుల అంశం చర్చకు వస్తుందన్నారు.మాజీ సర్పంచులు ప్రజల కోసమే పనులు చేశారన్నారు.సొంత డబ్బు ఖర్చు పెట్టి అభివృద్ధి పనులు చేసిన మాజీ సర్పంచులకు అండగా ఉండాలని నిర్ణయించామన్నారు. వాస్తవానికి రాష్ట్రవ్యాప్తంగా 12వేల 769 మంది తాజా మాజీ సర్పంచులు ఉన్నారని, వాళ్లందరికీ దాదాపు 13 వందల కోట్ల రూపాయలు బిల్లులు రావాలన్నారు. గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకుగాను ఒక్కో సర్పంచుకు 3 లక్షల నుండి కోటి రూపాయల వరకు బిల్లులు పెండింగ్ లో ఉన్నాయన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ బిల్లులన్నీ చెల్లిస్తామని హామీ ఇచ్చి ఓట్లు దండుకున్న రేవంత్ ప్రభుత్వం ఏడాదైనా నయా పైసా బిల్లు చెల్లించకపాయే అని అన్నారు.పాపం బిల్లుల కోసం ఈ తాజా మాజీ సర్పంచులు ఎక్కని గడప లేదు... దిగని గడప లేదన్నారు.ఎంపీడీఓ నుండి కలెక్టర్, చీఫ్ సెక్రటరీ వరకు....



ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రుల మొదలు ముఖ్యమంత్రి వరకు అందరినీ కలిసి మొర పెట్టుకున్నరన్నారు. అయినా రాష్ట్ర ప్రభుత్వానికి చీమ కుట్టినట్లయినా లేదన్నారు. మీరు చేసే ఉద్యమానికి బీజేపీ పూర్తి అండగా ఉంటుందన్నారు. ఈ విషయంలో కాంగ్రెస్ లో అంతర్యుద్ధం జరుగుతోందన్నారు. అది ఎప్పుడైనా బహిరంగం కావొచ్చన్నారు. అసలు ప్రభుత్వంపట్ల ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేదన్నారు. ఫీజు రీయంబర్స్ మెంట్ చెల్లించకపోవడంతో లక్షల మంది విద్యార్థులు అల్లాడుతున్నరన్నారు.వాళ్లకు సర్టిఫికేట్లు ఇవ్వడం లేదన్నారు. కాలేజీ యాజమాన్యాలు జీతాలు చెల్లించలేక కాలేజీలను మూసి వేస్తున్నారని,ఆరోగ్యశ్రీ బకాయిలను విడుదల చేయకపోవడంతో ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్సకు వచ్చే రోగులను చేర్చుకోవడం లేదన్నారు.ఇకనైనా ప్రభుత్వం దిగిరావాలి,లేనిపక్షంలో కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పేందుకు సర్పంచులతో కలిసి ఉద్యమిస్తామన్నారు..రాష్ట్ర ప్రభుత్వ మెడలు వంచి బిల్లులు చెల్లించేలా చేస్తామన్నారు. రాష్ట్రంలో క్రైం రేటు పెరిగింది: రాష్ట్రంలో 22శాతం క్రైం రేటు పెరిగిందన్నారు. మహిళలపై అత్యాచారాలు 28 శాతం పెరిగాయన్నారు.శాంతి భద్రతలను కాపాడాలేని చేతగాని సర్కార్ నడుస్తోందన్నారు. ప్రజల బాధలు పట్టవు,ఢిల్లీకి పోయి కప్పం కట్టి పదవులను కాపాడుకోవడంపై ఉన్న శ్రద్ధ ప్రజలను ఆదుకోవాలని లేదన్నారు.6 గ్యారంటీలను అమలు చేయాలనే ధ్యాస లేదన్నారు.. 6 గ్యారంటీలపై చర్చ జరగకుండా దారి మళ్లించాలనే కుట్రలో భాగమే,నాకు తెలిసి రేవంత్ రెడ్డికి, అల్లు అర్జున్ కు మధ్య ఏదో చెడిందన్నారు. అల్లు అర్జున్ పై కేసును మృతురాలి భర్త వాపస్ తీసుకుంటున్నట్లు ప్రకటించాడు కదా,ఇంకా దీనిపై ఎందుకు రాద్ధాంతం చేస్తున్నారు.

# జోరందుకున్న యాసంగి వరి నాట్లు

మొదటి పేజి తరువాయి..

పెట్టుబడి తక్కువ మరియు యాసంగి వరి పంట ఎక్కువ దిగుబడి వస్తుందనే అనే ఉద్దేశముతో దాదాపు అన్ని గ్రామాల్లో రైతులు వరి నాట్లపై దృష్టి సారిస్తున్నారు. మహిళా కూలీల కొరత మండలములో ఎక్కువగా ఉండటంతో మహారాష్ట్ర ,జార్ఖండ్ , ఉత్తరప్రదేశ్ , ఛత్తీస్ ఘడ్ తదితర రాష్ట్రాల నుండి మగ ,ఆడ కూలీలు వలస వచ్చి వరి నాట్లపై ఎక్కువ మక్కువ చూపుతున్నారు . ఒక్కొక్క గ్రామంలో కనీసం 100 మంది పైనే కూలీలు ఉపాధి కోసం ఇప్పటికే వచ్చి పనిలో నిమగ్నమయ్యారు . గ్రామాల్లో ఉన్న మహిళా కూలీలకు ఒక్కొక్క రోజు 400 నుండి 500 రూపాయల కూలీ చెల్లించిన రైతుకు అనుకున్న రీతిలో పని జరుగక పోవడముతో ఆయా రాష్ట్రాల కూలీల పై రైతులు మొగ్గు చూపుతున్నారు . రైతు ఎకరాకు 5 వేలు రూపాయలు చెల్లిస్తూ ఇతర రాష్ట్రాల కూలీలతో తక్కువ సమయములో తనకున్న భూమిలో నాట్లు వేయించడం జరుగుతుంది . ఇప్పటికే నర్సక్క పేట ,గాలి పెల్లి ,తాళ్ల పల్లి ,ఆరెపల్లె గ్రామాల్లో దాదాపు ఇతర రాష్ట్రాల కూలీలు వందల సంఖ్యలో ఉన్నారు . వరి నాట్లతో పాటు వ్యవసాయానికి సంబందించిన అన్ని పనులు చేయడం వల్ల కొద్దిగా కూలీల కొరత తక్కువగా ఉందని ఆయా గ్రామాల రైతులు పేర్కొంటున్నారు .స్వరాష్ట్రంలో ఉపాధి లేకపోవడముతో తెలంగాణకు రావడం జరిగిందని ఉత్తరప్రదేశ్ కు చెందిన కూలీ పేర్కొన్నారు .ఉపాధి ఉన్న తక్కువ కూలీకే పని చేయడం వల్ల కుటుంబ పోషణ కరువవడముతో నాట్లు వేయడం కోసం మండలానికి వచ్చామని పేర్కొన్నారు.



**ప్రవీణ్ (ఉత్తరప్రదేశ్) :** తెలంగాణలో ఉపాధి అవకాశాలు ఎక్కువని అందుకే మండలానికి రావడం జరిగిందని తెలిపారు. పొద్దంత నాటు వేస్తే కనీసం 1 వేయి నుండి 15 వందల కూలీ లభిస్తుందని పేర్కొన్నారు.

## 31 వేడుకలు శాంతియుత
# వాతావరణంలో జరుపుకోవాలి

మొదటి పేజి తురువాయి..



31 రాత్రి నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో స్థానిక పోలీసులతోపాటు ట్రాఫిక్, టాస్క్ఫోర్స్, క్రైమ్, షీ టీమ్స్, మఫ్టీ టీమ్స్, స్పెషల్ బ్రాంచ్ సిబ్బందితో ప్రమాదాల నివారణకు, అక్రమ సిట్టింగులు, ఆరు బయట మద్యం సేవించడం, గుంపులు గుంపులుగా తిరుగుతూ మహిళలను వేధింపులకు గురి చేస్తూ, ఇబ్బందులు పెట్టే వారిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణతోపాటు పెట్రోలింగ్ విభాగాలకు చెందిన పోలీసులు ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహిస్తారని తెలిపారు. ముఖ్యంగా ఈ వేడుకలను ప్రజలు అర్ధరాత్రి 12.30గంటల లోపు ముగించుకోవాల్సి ఉంటుందని, నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసే సాంస్కృతి కార్యక్రమాలకు నిర్వహకులు తప్పనిసరిగ పోలీసు అధికారుల నుంచి ముందస్తు అనుమతులు తీసుకోవాలని సూచించారు. ఆర్కెస్ట్రా, డిజెలు, మైకులు ఉపయోగించడం, బాణ సంచా నిషేధమని, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మద్యం దుకాణాలు, వైన్ షాప్స్, బార్స్, రెస్టారెంట్స్ ప్రభుత్వం అనుమతించిన సమయ పాలన పాటించాలని సూచించారు. రాత్రి 10గంటల నుంచి స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. వేడుకల్లో అపశృతులు జరగకుండా వాహన తనిఖీలు, పెట్రోలింగ్ పికెట్స్, మఫ్టీ టీమ్స్, ముఖ్యమైన కూడలిలలో సిసి కెమరాలు ఏర్పాటు లాంటి ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. న్యూ ఇయర్ వేడుకలలో నిషేధిత డ్రగ్స్, గాంజా మత్తు పదార్థాలు విక్రయించిన, వినియోగించిన కఠిన చర్యలు తప్పవని, నూతన సంవత్సర వేడుకలను ప్రజలు, యువత శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా, కుటుంబ సమేతంగా తమ ఇళ్లలో సంతోషంగా నిర్వహించుకోవాలని సూచించారు.

# మా భూమి మాకు ఇప్పించండి సారు

మొదటి పేజి తురువాయి..



కాగా అదే పట్టణానికి చెందిన పొనుగుంటి బుచ్చయ్య అనే వ్యక్తి తమకు తెలియకుండా పట్టా చేయించుకున్నాడని, సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కు ఫిర్యాదు చేసింది. అనంతరం నాగవ్వ మాట్లాడుతూ చాలా ఏండ్ల నుండి ఆ భూమిలో వ్యవసాయం చేసుకున్నామని, 20 ఏళ్ల క్రితం తన భర్త పెంటయ్య చనిపోతే ఆ భూమిలోనే అంత్యక్రియలు చేసి, సమాధి కూడా కట్టామని ఆవేదన వ్యక్తం చేసింది. తరువాత ఆ భూమిని బుచ్చయ్య అనే వ్యక్తి కబ్జా చేశాడని, ఎక్కడికి వెళ్లినా తనకు న్యాయం జరగడం లేదని నాగవ్వ కన్నీరు మున్నీరైంది. తమ భూమిని తమకు అప్పగించి, కబ్జా చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకొని, తమకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ ను వేడుకుంది.

# నర్సింగాపూర్‌లో పౌర దినోత్సవం

**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండలంలోని నర్సింగాపూర్ దళిత కాలనీలో సోమవారం పౌర దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు దళితులను హోటల్ లో రెండు గ్లాస్ ల పద్ధతి, దేవాలయంలో నిరాకరణ, కులం పేరుతో దూషించిన విషయాలపై అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి అవమానకర సంఘటనలు జరగడం లేదని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ పరిశీలకులు రవి, పంచాయతీ కార్యదర్శి, పోలీసులు మాత్రమే హాజరయ్యారు. మిగతా శాఖల అధికారులు హాజరు కాలేదు.



# శాంతియుత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలి

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**-డిసెంబర్ 31 వేడుకల సందర్భంగా చేసిన భద్రత ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ**

వేములవాడ రూరల్ ప్రభాతవార్త: శాంతియుత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. సోమవారం రాత్రి వేములవాడ పట్టణంలో పర్యటించిన ఆయన డిసెంబర్ 31 వేడుకల సందర్భంగా పట్టణంలో చేపట్టిన భద్రత ఏర్పాట్లను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ప్రజలెవరు రోడ్లపైకి వచ్చి వేడుకలు నిర్వహించరాదని, వేడుకల సందర్భంగా టపాసులు పేల్చడం, డీజే లు ఏర్పాటు చేయడం పూర్తిగా నిషేధించడం జరిగిందని, జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో



పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆయన వెంట సిఐ వీరప్రసాద్, ట్రాఫిక్ ఎస్సై రాజు తదితరులు ఉన్నారు.

## సీఎం కప్ క్రీడలలో పాల్గొనే క్రీడాకారులకు జెర్సీలను అందించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



సీఎం కప్ క్రీడలలో భాగంగా రాష్ట్ర స్థాయిలో పాల్గొనే కబడ్డీ జట్టుకు సెలెక్ట్ అయిన రాజన్న సిరిసిల్ల జిల్లా కబడ్డీ క్రీడాకారులకు వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జెర్సీలను అందించారు. క్రీడాకారులు కబడ్డీ క్రీడలో మరింతగా రాణించి జిల్లా జట్టుకు పేరు తేవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. తమకు జెర్సీలను అందించిన ప్రభుత్వ విప్ కు క్రీడాకారులు కృతజ్ఞతలు తెలిపారు

## ఎమ్మెల్సీ ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి

**-వేములవాడ లో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి విస్తృత ప్రచారం**

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్య రంగ సమస్యలపై అవగాహన ఉన్న తనను భారీ మెజారిటీ తో గెలిపించాలని అల్ఫోర్స్ విద్య సంస్థల చైర్మన్ డా. వి నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు...



సోమవారం వేములవాడ పట్టణంలో పలువురు పట్టభద్రులను కలిసి మద్దతు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం తాను కట్టుబడి ఉంటానని అన్నారు. ఉద్యోగ, నిరుద్యోగ, పట్టభద్రుల సమస్యల పై అవగాహన ఉన్న తనను ఆశీర్వదించి అవకాశం ఇస్తే చట్టసభల్లో పట్టభద్రుల గొంతుక వినిపిస్తానని స్పష్టం చేశారు. పట్టభద్రుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని విద్య రంగంనుండి తాను ఎమ్మెల్సీ గా బరిలోకి దిగుతున్నాని విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాడుతానని వెల్లడించారు..రాష్ట్ర వ్యాప్తంగా చాలా లైబ్రరీ లలో వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతి, యువకులకు వివిఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన ఉచిత స్టడీ మెటీరియల్ ను అందజేస్తున్నామని వెల్లడించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ పరిధిలోని నాలుగు ఉమ్మడి జిల్లాలలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని రెండు నెలల తన పర్యటనలో పలు గ్రంథాలయాలను సందర్శించి తన వంతుగా చాలాచోట్ల మౌళిక సదుపాయాలు కల్పించారని గుర్తు చేశారు. దూర ప్రాంతాల నుండి జిల్లా కేంద్రం లోని లైబ్రరీలకు వచ్చి చదువుకునే నిరుద్యోగుల కోసం చాలా చోట్ల తన సొంత డబ్బులతో మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పించినట్టు వెల్లడించారు.. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతి యువకులు వీఎన్ఆర్ ఈ క్లాసెస్ ద్వారా ఉచితంగా అందజేసే స్టడీ మెటీరియల్ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు... నిరుద్యోగ నిర్మూలనకు కృషి చేస్తున్న తనకు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటు వేసిగెలిపించాలని విజ్ఞప్తి చేశారు..

## దీప దూప నైవేద్య అర్చకుల సమావేశం

చందుర్తి డిసెంబర్ 30 ప్రభాతవార్త :



చందుర్తి మండలం మల్యాల గ్రామంలో చందుర్తి,రుద్రంగి మండలాల ధూప దీప నైవేద్య అర్చక మండల సమావేశం సోమవారం మల్యాల గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించారు,ప్రతి నెల అమావాస్య రోజున మండల ధూప దీప సమావేశం నిర్వహిస్తామని అర్చక మండల అధ్యక్షుడు కందాలై వెంకటరమణచార్యులు తెలిపారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల అమావాస్య రోజున అర్చక సమావేశం చందుర్తి రుద్రంగి మండలాల సమావేశాన్ని అన్ని గ్రామాల అర్చకులు కలిసి ఈ సమావేశాన్ని నిర్వహిస్తామని ఆయన తెలిపారు, దీప దూప నైవేద్య అర్చకుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు,ఈ కార్యక్రమంలో చందుర్తి,రుద్రంగి మండలాల అన్ని గ్రామాల అర్చకు లు పాల్గొన్నారు.

## అంటరానితనం నిర్మూలనకు కృషి చేయాలి

**- తహసిల్దార్ శ్రీనివాస్**

చందుర్తి డిసెంబర్ 30 ప్రభాతవార్త:



గ్రామాల్లో అంటరానితనం నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని చందుర్తి తాహసిల్దార్ శ్రీనివాస్ అన్నారు, చందుర్తి మండలం మల్యాల గ్రామంలో సోమవారం సివిల్ రైట్స్ డే (అంటరానితనం నిర్మూలన) కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా తాసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామాల్లో అంటరానితనాన్ని నిర్మూలించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు, గ్రామాల్లో అంటరానితనాన్ని ప్రదర్శిస్తే అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు, ఈ సందర్భంగా అంటరానితనంకు వ్యతి రేకంగా ప్రతిజ్ఞ చేశారు,ఈ కార్యక్రమంలో ఎస్సై అంజయ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్ శంకరమ్మ, మండల పరిషత్ సూపరిండెంట్ సురేందర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి నరేందర్ గ్రామ స్తులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

పెగడపల్లి, ప్రభాతవార్త: మండలంలోని బతికేపల్లి గ్రామానికి చెందిన బొమ్మెన రాజయ్య( 46) అనారోగ్య సమస్యల వల్ల జీవితంపై విరక్తి చెంది ఆదివారం రాత్రి పురుగుల మందు తాగగా కుటుంబ సభ్యులు గమనించి చికిత్స కోసం కరీంనగర్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతి చెందాడని ఎస్సై రవి కిరణ్ తెలిపారు. మృతుని భార్య సత్తవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## నాటుబాంబు కలకలం

**- వెంకట్రావుపల్లి నాటు బాంబు లభ్యం**

**- పోలీసులకు బాధితుని ఫిర్యాదు**

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలంలో నాటు బాంబు కలకలం రేపింది. మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామంలో సోమవారం నాటు బాంబు లభ్యమైంది. గ్రామానికి చెందిన గురుక ఎల్లయ్య అనే వ్యక్తి తన ట్రాక్టర్తో గ్రామ శివారులో ఉన్న పొలం దున్నేందుకు వెళ్లాడు. ఈ క్రమంలో పొలం దున్నిన తరువాత మరో రైతు పొలంను దున్నేందుకు తీసుకు వెళ్లి రాత్రి కావడంతో అక్కడే ఉంచాడు. ఎల్లయ్య కుమారుడు ప్రణయ్ సోమవారం పొలం దున్నేందుకు ట్రాక్టర్ వద్దకు వెళ్లాడు. ఈ క్రమంలో ట్రాక్టర్ ఆన్ చేయడంతో ఒక్కసారిగా సైలెన్సర్ నుంచి నాటుబాంబులు ఎగిరిపడ్డాయి. దీంతో సదరు డ్రైవర్ ఒక్కసారిగా షాక్కు గురయ్యాడు. వెంటనే బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు.

## గీత కార్మికునికి గాయాలు

ముత్తారం, ప్రభాతవార్త. ముత్తారం మండలంలోని లక్కారం గ్రామానికి చెందిన పంజాల సాయిలు గౌడ్ అనే గీత కార్మికుడు గాయ పడ్డాడు. సోమవారం ఈత చెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా, ప్రమాద వశాత్తు కాలు జారి కిందప డిపోయాడు. దీంతో అతనికి తీవ్ర గాయాలు అయ్యాయి. తోటి గీత కార్మికులు పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతున్నాడు.

## రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త: జమ్మికుంట పట్టణంలోని ప్లైఓవర్ బ్రిడ్జి వద్ద రైలు పట్టాలపై ఎగువ ఈఎండు గూడ్స్ రైలు కిందపడి గుర్తు తెలియని వ్యక్తి(35) మృతి చెందాడు. రామగుండం ప్రభుత్వ రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ గంగారపు తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం రాత్రి మృతుడు గూడ్స్ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకొని మృతి చెందినట్లు భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. మృతుని కుడి చేయి తెగి వేరు అయిందని తెగిపోయిన చేయి సంఘటనా స్థలంలో కనబడలేదని, బహుశా ట్రైన్ భాగాలకు ఇరుక్కొని పోయి ఉండవచ్చునని లేదా ఎక్కడైనా పడి ఉండవచ్చునని తెలిపారు. మృతుడు నలుపు జీన్స్ ప్యాంటు, తెలుపు నలుపు గీతల డిజైన్ గల ఫుల్ షర్ట్ ధరించి ఉన్నాడని, మృతుని వద్ద ఎలాంటి గుర్తింపు కార్డులు లేవని తెలిపారు. శవాన్ని జమ్మికుంట ప్రభుత్వ హాస్పిటల్ మార్చురీ గదిలో భద్రపరిచినట్లు ఆయన తెలిపారు. ఈ కేసును ప్రభుత్వ రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ జి. తిరుపతి దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి సంబంధించిన ఏమైనా వివరాలు తెలిసినచో ఫోన్ నెంబర్లకి 9949304574, 8712658604 సమాచారం ఇవ్వాలని కోరారు.

# బిజెపి పార్టీ మండల అధ్యక్షునిగా అవకాశం ఇవ్వండి

**- కేంద్ర మంత్రిని కోరిన విజేందర్**

చందుర్తి డిసెంబర్ 30 ప్రభాతవార్త : చందుర్తి మండల బీజేపీ పార్టీ అధ్యక్షునిగా అవకాశం ఇవ్వాలని బిజెపి పార్టీ సీనియర్ నాయకులు మోకిలే విజేందర్ అన్నారు, సోమవారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను కరీంనగర్ లో విజేందర్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు, గత కొన్ని సంవత్సరాలుగా బిజెపి పార్టీలో క్రమశిక్షణతో పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయడం జరిగిందని, గతంలో మండల అధ్యక్ష పదవికి పోటీ పడినప్పటికీ అనివార్య కారణాలవల్ల పదవి రాకపోయినప్పటికీ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేయడం జరుగుతుం దన్నారు, ఇప్పటికైనా జిల్లా అధిష్టానం తనను గుర్తించి మండల అధ్యక్ష పదవి ఇవ్వాల న్నారు, బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామ



కృష్ణను కలవడం కూడా జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో మండల బిజెపి నాయకులు హన్మ య్య చారి, తీపిరెడ్డి మనోహర్ రెడ్డి, అయోధ్య పర్శరాములు,మటకం మల్లేశం ఉన్నారు.

# పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన డిఎస్పీ

కోరుట్ల, ప్రభాతవార్త :



జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశానుశారం వార్షిక తనిఖీల్లో భాగంగా సోమవారం కోరుట్ల సర్కిల్ ఆఫీసును, పోలీస్ స్టేషన్ ను డీఎస్పీ రాములు సోమవారం తనిఖీ చేశారు..సర్కిల్ లోని గ్రేవ్ ఫైల్ త్వరగా ఇన్వెస్టిగేషన్ పూర్తి చేయాలని తెలిపారు.అదే విధంగా సర్కిల్ పరిధిలో గల మూడు పోలీస్ స్టేషన్లను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ సజావుగా డ్యూటీల నిర్వహణ జరిగే విధంగా చూడాలని సూచించారు. సర్కిల్ ఆఫీస్ నిర్వహణ సంతృప్తికరంగా ఉండడంతో స్థానిక సీఐ సురేష్ బాబుని డిఎస్పి గారు అభినందించారు. అలాగే కోరుట్ల పోలీస్‌స్టేషన్‌లోని స్టేషన్ పరిసరాలతో పాటు, రికార్డులు, సిబ్బంది ఆర్టికల్స్ పరి శీలించి, కేసుల పురోగతి, సిబ్బంది యోగక్షేమాల గురించి యోగక్షేమాల గురించి అడిగి తెలుసుకున్నారు. బాధితులు ఏ సమయంలో స్టేషన్‌కు వచ్చినా న్యాయం అందేలా చూడాలని, బాధితులు తీసుకువచ్చే ఫిర్యాదులు పెండింగ్‌లో ఉంచొద్దన్నారు. పెండింగ్‌లో ఉంటే అందుకు సంబంధించిన సమాచారం బాధితులకు తెలియపర్చాలన్నారు. అక్రమ వ్యాపారాలు చేసే వారిపై, రౌడీలు వారి కదలికపై నిఘా ఉంచాలన్నారు. డయల్ 100 కాల్స్ కు తక్షణమే స్పందించాలని, విజిబుల్ పోలీసింగ్ ను పెంచాలన్నారు. రాబోయే నూతన సంవత్సరంలో ఎటువంటి సంఘటనలు జరగకుండా ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో సీఐ తీ. సురేష్ బాబు , ఎస్సై లు శ్రీకాంత్, రామచంద్రం, మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సాఫ్ట్ బేస్బాల్ పోటీలలో సత్తా చాటిన కెపిఎస్ విద్యార్థులు

కోరుట్ల టౌన్, ప్రభాత వార్త:




మంచిర్యాల్ జిల్లా బెల్లంపల్లి లో జరిగిన 9 వ జాతీయస్థాయి సాఫ్ట్ బేస్బాల్ సబ్ జూనియర్ పోటీలలో తెలంగాణ బాయ్స్ అండ్ గర్ల్స్ జట్టు తరఫున కేపీస్ విద్యార్థులు పాల్గొని తెలంగాణ జట్టు తరఫున జాతీయస్థాయిలో రెండవ మరియు మూడవ స్థానాలను కైవసం చేసుకొన్నారు. తెలంగాణ జట్టు తరఫున కోరుట్ల పబ్లిక్ స్కూల్ విద్యార్థులు బాలికల విభాగం లో సిల్వర్ మెడల్ మరియు బాలుర విభాగం లో బ్రౌంజ్ మెడల్ సాధించడం జరిగిందని కోరుట్ల పబ్లిక్ స్కూల్ కరెస్పాండెంట్, ప్రిన్సిపల్ గుజ్జేటి వెంకటేష్ తెలియజేశారు విద్యార్థులు అకాడమిక్స్ తో పాటు రాష్ట్ర మరియు జాతీయస్థాయిలో వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరచడం గర్వకారణం అని స్కూల్ ప్రిన్సిపాల్ తెలియజేశారు ఇంతటి విజయాన్ని అందించడానికి కృషి చేసిన పీఈటి లను పాఠశాల యాజమాన్యం మరియు అధ్యాపక బృందం అభినందించారు.

## పెండింగ్ వేతనాలకై ఆర్‌పిల మహాధర్నా

మెట్‌పల్లి అర్బన్ ప్రభాత వార్త :




రాష్ట్ర ప్రభుత్వం ఆర్పి లకు గత ఏడు మాసాల నుండి వేతనాలు ఇవ్వనందున వేతనాలు తక్షణమే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ప్రభుత్వ స్పందించకపోవడంతో సోమవారం ఇంది రాపార్క్ హైదరాబాదులో మహాధర్నా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షురాలు మునుగోటి సునీత పేర్కొన్నారు రాష్ట్రం నుండి ఎనిమిది వేల ఆర్పీలు హాజరై మహాధర్న నిర్వహించారు ఆర్పి లకు కనీస వేతనం 26000 ఇవ్వాలని ప్రభుత్వం పరంగా కనీస బడ్జెట్ను కేటాయించాలని వివో ఏ లుగా కనీస వేతనం ఇవ్వాలని మెప్మా ఉద్యోగులుగా గుర్తించాలని జాబ్ చాట్ ను రూపొందించి ఉద్యోగ భద్రత కల్పించాలని ఆర్పీలకు యూనిఫామ్ అమలు చేయాలని ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలని ఇట్టి డిమాండ్లను తక్షణమే అమలు చేయాలని ఆర్పీల సంఘం అధ్యక్షురాలు సునీత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ మహాధర్నా కు పట్టణం నుండి శ్రీదేవి, సరిత,సుజాత, ప్రేమలత పద్మ,సునీత,అమల, రాధా శోభారాణి తదితరులు పాల్గొన్నారు

## కోరుట్ల పోలీస్ స్టేషన్లో రౌడీ మేళ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సోమవారం కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ మేళ ను నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా ఎవరు కూడా చట్ట వ్యతిరేక పనుల్లో భాగం కావద్దని, సత్ప్రవర్తన కలిగి ఉండాలన్నారు. రానున్న 31 డిసెంబర్ వేడుకల్లో ఎక్కడ కూడా పాల్గొని చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేయవద్దని కోరుట్ల సీఐ సురేష్ బాబు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎస్సై శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

## చట్టాన్ని అతిక్రమిస్తే చర్యలు తప్పవు

### -మెట్‌పల్లి డీఎస్పీ రాములు.

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



మెట్ పల్లి,కోరుట్ల డివిజన్ ల పరిధిలో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎవరైనా సరే చట్టాన్ని అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని డిఎస్పీ ఏ. రాములు అన్నారు.మెటుపల్లి పట్టణంలోని డిఎస్పీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..నూతన సంవత్సర వేడుకల సందర్భంగా అన్ని ప్రాంతాల్లో నిరంతరం పోలీస్ పెట్రోలింగ్ నిర్వహిస్తామని, డ్రంక్ అండ్ డ్రైవింగ్ లో పట్టుపడితే కేసులు నమోదు చేస్తామని, డిసెంబర్ 31న రాత్రి రోడ్లపైన కేకులు కట్ చేయడం, బాణాసంచాలు పేల్చడం చట్టరీత్యా నేరమన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తుల పై దాడులకు పాల్పడ్నట నేరమని, తల్లిదండ్రులు తమపిల్లల భవిష్యత్తు పాడవకుండా వాహనాలు డ్రైవింగ్ చేయకుండా చూసుకునే బాధ్యత తీసుకోవాలని లేదంటే కేసులు నమోదైతే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు.ఈ సందర్భంగా డివిజన్ ప్రజలకు డిఎస్పీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతంగా నూతన సంవత్సర వేడుకలను జరుపుకోవాలని ,అలాగే నూతన సంవత్సర సందర్భంగా వేడుకలు నిర్వహించేవారు ముందస్తుగా పోలీసుల అనుమతి తీసుకోవాలని సూచించారు.

## కొత్త సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

బుగ్గారం ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో స్థానిక ఎస్సై శ్రీధర్ రెడ్డి పాత్రికేయులతో మాట్లాడుతూ కొత్త సంవత్సర వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలని అన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది జరగకుండా ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు చేసుకోవాలన్నారు. రాత్రి వేళల మద్యపానం సేవించి రోడ్లపై తిరగడం గాని, అతివేగంగా వాహనాలు నడపడం గాని,కేకలు వేస్తూ అజాగ్రత్తగా బాణాసంచ పేలుస్తూ , దీరి లు పెట్టి ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలి పారు.

# కోరుట్ల వార్త



## పలు గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



కోరుట్ల మండలంలోని మాదాపూర్, కల్లూరు, సర్పరాజ పూర్,ఐలాపూర్ గ్రామాలలో ఇంది రమ్మ ఇండ్ల సర్వేను ఎంపీడీవో రామకృష్ణ పరిశీలిం చారు. ఇంది రమ్మ ఇండ్ల మొబైల్ సర్వే లో సరైన డాటాను నమోదు చేయా లని, తప్పులు లేకుండా జాగ్రత్తగా చేయాలని సర్వేయర్లకు కు సూచించారు. కార్యక్రమంలో కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇసుక రవాణా అనుమతి ప్రారంభం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



కోరుట్ల మండలంలోని పైడిమడుగు వాగు నుండి అనుమతి పొందిన ఇసుక రవాణా ప్రారంభమైందని ఎమ్మార్వో కిషన్ తెలిపారు. ఈ సందర్భంగా కోరుట్ల తహసిల్దార్ ఇట్యాల కిషన్ మాట్లాడుతూ ఇసుక రవాణా చేయాలనుకునే ట్రాక్టర్ యజమానులు వారి సరిఅయిన వాహన పత్రములు, డ్రైవర్ లైసెన్స్ వివరాలు తహసిల్దార్ ఆఫీసు లో సమర్పించి ఒక్కో ట్రాక్టర్ ట్రిప్ కి 800 రూపాయలు డిడి చెల్లించినచో ప్రతి రోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల లోపు ఇసుక రవాణా కి అనుమతి ఇవ్వబడుతుందని తెలిపారు. ఈ రవాణా సెలవు దినములలో ఉండదని, కేవలం ప్రభుత్వ పని దినములలో మాత్రమే ఉంటుందని తెలిపారు. అనుమతి లేకుండా అక్రమగా రవాణా చేసినా, రాత్రి సమయాల్లో చేసినా సంబంధిత వాహనాలపై క్రిమినల్ కేసులు బుక్ చేసి జప్తు చేయబడుతాయని పేర్కొన్నారు.

## రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైన వెంకట్రావుపేట్ విద్యార్థి నిశిత్

భీమారం, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా స్థాయిలో నిర్వహించిన సీఎం కప్ బ్యాడ్మింటన్ పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెంకట్రావుపేట కు చెందిన టువంటి బొజ్జ నిషిత్ జిల్లా స్థాయిలో గెలుపొంది రాష్ట్రస్థాయికి ఎన్నిక య్యాడు. రాష్ట్రస్థాయికి బొజ్జ నిషిత్ ను,ఎంపికకు కృషి చేసిన వ్యాయా మ ఉపాధ్యాయులు కిషోర్ లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్, వాహన తనిఖీలు

గొల్లపల్లి , ప్రభాతవార్త:



గొల్లపల్లి మండలం కేంద్రం లోని బస్టాండ్ వద్ద ఎస్సై చిర్ర సతీష్ ఆధ్వ ర్యంలో సోమావారం సాయంత్రం డ్రంక్ అండ్ డ్రైవ్, వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వాహనాలను తనిఖీ చేశారు మద్యం సేవించి వాహనాలు నడిపినా,ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించక పోయినా, వాహన అనుమతి పత్రాలు, లైసెన్స్ లేకపోయినా చట్టప రమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై సతీష్ హెచ్చరించారు. ఈ తనిఖీల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# బతికేపల్లిని మండలంగా ఏర్పాటు చేయాలి

## - ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిలకు వినతి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లాలోని పెగడపల్లి మండలంలో కొనసాగుతున్న మేజర్ పంచాయితీ బతికేపల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని బతికేపల్లి మండల సాధనసమితి ఆధ్వర్యంలో ప్రజలు, నాయకులు సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. వివిధ గ్రామాలనుండి పెద్ద సంఖ్యలో ప్రజలు జగిత్యాల కలెక్టరేట్ కు చేరుకొని కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. పెగడపల్లి మండలంలోని బతికే పెల్లి గ్రామపంచాయతీలో సుమారు 8వేల జనాభా కలిగి ఉండి రెండు ఎంపిటిసిలతో విస్తరించి ఉన్నది . దీనికి అనుబంధ గ్రామంగా పుల్లయ్యపల్లి, కొండయ్యపల్లి ఆవాస గ్రామాలు కలవు. పాలన సౌలభ్యం కొరకు రెవెన్యూ మండలం ఏర్పాటు చేయుటకు అనువైన ప్రదేశం మరియు మౌలిక వసతులు కలవు. బతికే పెల్లి గ్రామమును మండలం గా ఏర్పాటు చేస్తున్నట్లు అప్పటి టిడిపి ప్రభుత్వం 1983లో ప్రైమరీ నోటిఫికేషన్ లో పేర్కొంటూ ప్రైమరీ గెజిట్ జారీ చేసి అర్ధాంతరంగా రెవెన్యూ మండలం ఏర్పాటును ఆపివేసింది. 1983 నుండి బతికేపల్లి గ్రామ ప్రజలు రెవెన్యూ మండలం ఏర్పాటు చేయాలంటూ పలు సందర్భాల్లో సంబంధిత అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. బతికే పెల్లి గ్రామంలో 1967 లోనే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1983లో ప్రభుత్వ హోమియో వైద్యశాల 1965 లో హెల్త్ సబ్ సెంటర్ కలదు. బతికే పెల్లి పంచాయతీని రెవెన్యూ మండలం ఏర్పాటు చేస్తే దీని పరిసర గ్రామాలైన మద్దులపల్లి, ఆరవెల్లి, దోమలకుంట, సుద్దపెల్లి, లింగాపూర్, శాలపల్లె గ్రామాలకు పాలన సౌలభ్యం ఏర్పాటు అయితది. బతికేపల్లి గ్రామంలో రెండు ఎంపీటీసీ స్థానాలు ఉండగా మద్దులపల్లి1, ఆరవెల్లిదోమలకుంట కలిపి 1 సుద్దపల్లి1 లింగాపూర్‌శాలపల్లి గ్రామాలు కలిపి 1 ప్రస్తుతం ఆరు మండల ప్రాదేశిక నియోజకవర్గాలు ఉండగా నూతన రెవెన్యూ మండలం తో పాటు దోమలకుంట గ్రామానికి ఎంపీటీసీ నియోజకవర్గం కేటాయిస్తే 7 ఎంపీటీసీలు, 8 గ్రామపంచాయతీలు ఏర్పాటు అవుతాయని పరిపాలన సౌలభ్యం కొరకు బతికే పల్లి గ్రామన్ని మండలం గా ఏర్పాటు చేయాలని ప్రజలు జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వ విప్, ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పట్టభద్రుల శాసనమండలి సభ్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి లను కలిసిన మండల సాధన సమితి సభ్యులు బతికేపల్లిని మండలంగా ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. స్పందించిన ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోవడంతో పాటు ప్రభుత్వానికి లేఖలు రాస్తామని పేర్కొన్నారని మండల సాధన సమితి నాయకులు తెలిపారు.

## నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి

### -బీర్పూర్ మండల ఎస్.ఐ కుమారస్వామి

ప్రభాతవార్త బీర్పూర్:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల పరిధిలోని గ్రామాల ప్రజలంతా నూతన సంవత్సర వేడుకలను డిసెంబర్ 31 వ రోజు వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్సై కుమారస్వామి తెలియజేశారు. నూతన సంవత్సరం వేడుకలు సందర్భంగా ప్రశాంత వాతావరణంలో కుటుంబ సభ్యులతో కలిసి చట్టాలను అతిక్రమించకుండా వేడుకలను నిర్వహించుకోవాలన్నారు. మండలంలో అన్ని గ్రామాలలో అడుగడుగునా డిసెంబర్ 31న డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు నిర్వహించి కేసులు నమోదు చేస్తామని ముఖ్యంగా యువత చట్టాన్ని చేతిలోకి తీసుకొని దాడులకు పాల్పడితే వారి పైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. రహదారుల పైన కేకులు కట్ చేయడం బాణాసంచా కాల్చడము, డీజేలు, అధిక సౌండ్ వచ్చే మ్యూజిక్ సిస్టం లాంటి వాటిని ఉపయోగించడము నిషేధం అన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ఒక్క రోజుతో జీవితం ఏం ముగిసిపోదని అనవసరంగా హద్దు మీరి ప్రవర్తించవద్దని సంవత్సరం మొత్తం లాగే ఈరోజు కూడా ఉండాలని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని చుట్టుపక్కల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రశాంతంగా వేడుకలు నిర్వహించుకోవాలని మండల ప్రజలందరికీ ముందస్తుగా బీర్పూర్ పోలీసుల తరఫున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని ఎస్.ఐ కుమారస్వామి తెలియజేశారు.

## మహిళల లైంగిక వేధింపులపై చర్యలు

రాయికల్ ప్రాబకతావార్త :



రాయికల్ మండలంలోని తాసిల్దార్ కార్యాలయం నందు మహిళల వేధింపుల ఫిర్యాదుల పెట్టెను ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా మండల తహసిల్దార్ ఖయ్యూం గారు మాట్లాడుతూ రాయికల్ మండలంలోని మహిళలకు పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపుల గురించి మరియు బంధుమిత్రులలో లైంగిక వేధింపులు ఉన్నచో మరియు స్నేహపూర్వక లైంగిక వేధింపులు ఉన్నచో టోల్ ఫ్రీ నెంబర్ కాకుండా మన రాయికల్ మండలంలోని తహసిల్దార్ కార్యాలయము నందు ఫిర్యాదుల పెట్టెను నిర్వహించినారు మహిళలపై ఎలాంటి వేధింపుల గురించి అయినను ఉత్తరం రాసి ఆ పెట్టెలో వేసినచో గోప్యంగా విచారణ చేయడం జరుగుతుందని తెలియజేసినారు ప్రతి ఒక్క మహిళకి చాలా అందుబాటులో ఉంటూ అనువైన సేవను అందించగలమని ఇట్టి విషయంలో ఎలాంటి సమస్య వచ్చినాను ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు తెలియజేయడం జరిగిందని ఇందులో భాగంగా మండల తాసిల్దార్ ఖాయం గారు ఎక్సస్ ఆఫీసర్ శ్రీ. రీ స్వప్న మేడం గారు ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి గారు మరియు రాధా సూపర్వైజర్ గారు మరియు జూనియర్ సహాయకురాలు సంధ్య మరియు జల రికార్డ్ అసిస్టెంట్ గంగజల సీనియర్ అసిస్టెంట్ రాజలింగం పాల్గొనడం జరిగింది.

## ఘనంగాసోమాతి అమావాస్య

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలో సోమతి అమావాస్య సందర్భంగా పలు దేవాలయాల్లో రావి చెట్టు చుట్టు 108 ప్రదర్శన చేసి పూజలు నిర్వహించారు. సోమావతి అమావాస్య సందర్భంగా శివాలయాల్లో వుండే రావిచెట్టు వెంట 108 సార్లు ప్రదక్షిణలు చేస్తే జాతక దోషాలుండవని ఆధ్యాత్మిక పండితులు చెప్పున్నారు. అంతేగాకుండా పితృదేవతలకు ఈ రోజున పిండప్రదానం చేయడం చేస్తే సంతృప్తి చెందుతారని.. తద్వారా మనకు మంచి చేస్తారని విశ్వాసం. ఈ రోజున వివాహితులు, అవివాహితులు రావిచెట్టును 108 సార్లు ప్రదక్షిణలు చేయడం ద్వారా కోరుకున్న కోరికలను తీర్చుకోవచ్చునని పండితులు అంటున్నారు. సోమవారం నాడు వచ్చే అమావాస్యకు ఎంతో ప్రాముఖ్యత వుంది. ఆ రోజును సోమావతి అమావాస్య అని పిలుస్తారు. సోమావతి అమావాస్య రోజున ఉపవాసం చేసి రావి చెట్టుకు 108 సార్లు ప్రదక్షిణలు చేస్తే జాతకంలో వుండే సకల దోషాలు తొలగిపోతాయని విశ్వాసం. సోమావతి అమావాస్య రోజున శివారాధన చేసి.. రావిచెట్టుకు ప్రదక్షిణలు చేసి.. సోమావతి కథను ఒకసారి గుర్తు చేసుకుని.. ఉపవాస దీక్షను తీసుకుంటే జాతక దోషాలు తొలగిపోతాయి. సోమాతి అమావాస్య రోజున రావిచెట్టును 108 సార్లు ప్రదక్షిణలు చేసేవారికి అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయి. ముఖ్యంగా జాతకంలో సర్పదోషాలు తొలగిపోతాయి. కాల సర్పదోషాలు తొలగిపోవాలంటే.. సోమాతి అమావాస్య రోజున రావిచెట్టును 108 సార్లు ప్రదక్షిణాలు చేసి నట్లయితే అంతా శుభం కలుగుతుంది.

## జగిత్యాలను కార్పొరేషన్ చేయాలి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణమును కార్పొరేషన్ గా ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం జిల్లా ప్రజావాణిలో భారత్ సురక్ష సమితి నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. .ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జగిత్యాల పట్టణం అతి పెద్దదిగా అవతరించిందని, పట్టణంలోని రోడ్లను విశాలంగా చేయాల్సిన అవసరం ఉందని ఎన్నో ఏళ్లుగా యావర్ రోడు వెడల్పు చేయడం ఒక సవాలుగా మారిందని అన్నారు. అనేక మంది రాజకీయ నాయకులు వాగ్దానాలు చేస్తున్నారని కానీ యావర్ రోడ్డు వెడల్పు కావడం లేదని జగిత్యాల పట్టణాన్ని మాస్టర్ ప్లాన్ అనుగుణంగా అభివృద్ధి పథంలో నడిపించాల్సి ఉందని, అన్నారు. అదేవిధంగా జగిత్యాల ను కార్పొరేషన్ అయినట్లయితే ప్రస్తుతం మున్సిపల్ గా కొనసాగుతుందని దీనిని కార్పొరేషన్ చేసినట్లయితే అనేక రకాలుగా అవకాశాలు వస్తాయి కనుక జగిత్యాలను కార్పొరేషన్ చేసినట్లయితే జగిత్యాల జిల్లా అభివృద్ధి చెందుతుందని వెంటనే కార్పొరేషన్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఎడిఎస్ రాజు , సింగం గంగాధర్, పుప్పాల సత్యనారాయన, అక్కినపెల్లి కాశీనాథ , నరేందులూ శ్రీనివాస్, చిట్ల గంగాధర్, రామచంద్రం, బండారి మల్లికార్జున్, గాధసు భూమయ్య, బండి సత్యనారాయన, తుజికి అంజన్న, ఎడమల వెంకట్ రెడ్డి, కొత్తకొండ భలన్నా, వేముల దేవరజం, బహెట్టి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణం లోని చైతన్య పబ్లిక్ స్కూల్ 1996 97 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థుల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో నిర్వహిం చుకున్నారు. జగిత్యాల పట్టణానికి చెందిన పాఠశాల పూర్వ విద్యార్థి గడ్డం సుశాంత్ రెడ్డి ఇటీవల అమెరికా నుండి తిరిగి వచ్చి 28 సంవత్సరాల తర్వాత 2024 డిసెంబర్ 30న చైతన్య హైస్కూల్ 1996 బ్యాచ్ పాఠశాల మిత్రులందరితో కలిసి ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించాలని నిర్ణయించుకున్నారు. దీనితో పాఠశాలనే వేదికగా కార్యక్రమాన్ని నిర్వహించుకొని ఆ పాఠశాల వ్యవస్థాపకులు, కరస్పాండెంట్ గంగారెడ్డి ని ముఖ్యఅతిథిగా ఆహ్వానించారు. వారితో పాటు కేరళ ఉపాధ్యాయులు రవికుమార్, కరుణాకర్, వర లక్ష్మి, ప్రభాకరన్, మధుసూదన్, పాఠశాల స్థానిక ఉపాధ్యాయులు 28 ఏళ్ల తర్వాత ఈ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. పాల్గొన్న విద్యార్థులు చిన్ననాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సత్కరించారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

రాయికల్ ప్రభాతవార్త :

ఈరోజు రాయికల్ మండలంలోని వస్తాపూర్ గ్రామనికి చెందిన తాజా మాజీ ఉపసర్పంచ్ ముజాహిద్ కొడుకు ఇటీవల ట్రాక్టర్ ప్రమాదంలో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు అలాగే పంచాయతీరాజ్ వర్క్ ఇన్స్పెక్టర్ ఎగంటి అజయ్ తండ్రి గంగాధర్ అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో గోపి రాజిరెడ్డి గుర్రం మహేందర్ గౌడ్ మహిపాల్ రెడ్డి దివాకర్ రెడ్డి హరీష్ రావు సుధీర్ రోండి గంగారం తిరుపతి రాజేందర్ రెడ్డి భాష మున్ను సంతోష్ నాయక్ సుధాకర్ రెడ్డి కోసరి మహేష్ జక్కుల సాగర్ జలపతి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు



# ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలి

### కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి నర్సింగరావు

మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త:

నూతన వేడుకలను నియోజకవర్గ ప్రజలు ప్రశాంత వాతావరణంలో, ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రభాతావార్తతో సోమవారం మాట్లా డుతూ.. కొత్త సంవత్సర వేడుకలు ప్రజ లు తమ ఇళ్లలోనే కుటు ంబ సభ్యులు, బంధు వులు, స్నేహి తులతో కలిసి సంతోషంగా వేడు కలను జరుపుకోవాలని కోరా రు. యువత మద్యం సేవించి ద్విచక్ర వాహనాలు, ఇతర



వాహ నాలు నడపవద్దని , ఈ కొత్త సంవత్సరం నియోజకవర్గ ప్రజలకు అన్ని విధాలుగా కలిసి రావాలని, ప్రజలంతా సంతోషంగా ఉండాలని తాను ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు. కొత్త సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకునే విధంగా ప్రజలు పోలీసులకు, పోలీసులు ప్రజలకు సహకరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## రౌడీషీటర్లు గొడవలకు పాల్పడితే పిడి యాక్ట్

### సిఐ నిరంజన్ రెడ్డి

మెట్ పల్లి, ప్రభాతవార్త:



రౌడిసీటర్లు గా పేర్లు నమోదు అయిన వారు ఏదైనా గొడవలకు పాల్పడితే పిడి యాక్ట్ కేసు నమోదు చేయడం జరుగుతుందని మెటుపల్లి సిఐ నిరంజన్ రెడ్డి అన్నారు. మెటుపల్లి పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో మెట్పల్లి, మండలం , ఇబ్రహీంపట్నం,మల్లాపూర్ మండలా లకు చెందిన సుమారు 30 మంది రౌడీషీటర్లకు సిఐ నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో మెట్పల్లి ఎస్సై కిరణ్ కుమార్, ఇబ్రహీంపట్నం ఎస్సై అనిల్, మల్లాపూర్ ఎస్సై రాజులు సోమవారం వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రౌడీషీటర్లలో ఎవరైనా డిసెంబర్ 31 వ తేదీన త్రాగి రోడ్లపై తిరిగిన, రోడ్లపై కేకులు కట్ చేయడం, బాణసంచాలు పేల్చడం చేసినట్లయితే వారిని కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. అలాగే వారిపై ఇప్పటికే రౌడీషీటర్లుగా పేర్లు నమోదు చేయడం వలన వారు ఇకనుండి ఏదైనా గొడవలో పాల్గొన్నట్లయితే వారిపై పీడీ యాక్ట్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని, ఇక నుండి వారు మంచి ప్రవర్తన కలిగి ఉన్నట్లయితే వారిని మేము గమనించి వారిపై ఉన్న రౌడీ షీటర్ లను తొలగించడానికి మా పై అధికారులకు సిఫారస్ చేస్తామని తెలిపారు. ముఖ్యంగా గంజాయి గనుక ఎవరైనా విక్రయించిన, త్రాగిన తీవ్రమైన చర్యలు తీసుకొబడతాయని హెచ్చరించారు.

## ఆర్థిక సహాయం అందించిన గ్రామస్తులు

మల్లాపూర్, ప్రభాతవార్త:



మల్లాపూర్ మండలం వెంకట్రావు పెట్ గ్రామంలో అనారోగ్యంతో ఇటీవల మరణించిన అన్నపు వెంకటేష్ కుటుంబానికి వెంకట్రావు పెట్ గ్రామానికి చెందిన దాతల సహకారంతో మృతుని కుటుంబానికి రూ. 21,616 ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విరాళాలు అందించిన దాతలు... బైన ప్రశాంత్, బోగే శ్రీనివాస్,తోట శ్రీనివాస్, వేముల నరేష్, బియ్యం సురేష్, దేశాయ్, తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.

## సర్వే ల్యాండ్ రికార్డ్స్ డిపార్ట్మెంట్ నూతన జిల్లా కార్యవర్గం ఎన్నిక

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాలలో సర్వే ల్యాండ్ రికార్డ్స్ డిపార్ట్మెంట్ జగిత్యాల జిల్లా నాన్ గేజిటెడ్ ఉద్యోగుల కార్యవర్గం ఎన్నిక సోమవారం నిర్వహించడం జరిగినది. ఎన్నికల అధికారిగా మహసీబుద్దీన్ మోయిజ్ వ్యవహరించడం జరిగినది. ఎన్నికల్లో ముఖ్యఅతిథిగా టీఎన్జీవో జగిత్యాల జిల్లా అధ్యక్షుడు మిర్యాల నాగేందర్ రెడ్డి,జిల్లా కార్యదర్శి అమరేందర్ రెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ వెంకట్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు మిర్యాల నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ సర్వే ల్యాండ్ రికార్డు డిపార్ట్మెంట్లోని ఉద్యోగుల సమస్యలన్నీ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ మరియు ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుసేని ల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు టీఎన్జీవో సంఘం ఎప్పుడు అండగా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్వే ల్యాండ్ రికార్డ్స్ నూతన జిల్లా అధ్యక్షులు గా దుర్గా ప్రసాద్, కార్యదర్శి గా నవీన్ కుమార్, కోశాధికారి గా జితేందర్ రెడ్డి ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో డి ఐ విఠల్ రావు, శ్రీనివాస్, కోరుట్ల యూనిట్ అధ్యక్షుడు కుమారస్వామి, గంగనర్సయ్య, మమత, దేవరావు, ఉమారాణి, పరమేష్, తిరుపతి, ఉద్యోగులు పాల్గొన్నారు.

## న్యాయవాది మ్యాన మహేష్ కుమార్‌కు గౌరవ డాక్టరేట్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త :



జగిత్యాల పట్టణానికి చెందిన న్యాయవాది, సామాజిక సేవకుడు మ్యాన మహేష్ కుమార్ గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. ఈనెల 28 న సికింద్రాబాద్ లోని సిటీ కల్చరల్ ఆడిటోరియంలో స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా ఎన్జీవో, స్ఫూర్తి ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్, ఏషియన్ వేదిక్ ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ అకాడమీ, స్ఫూర్తి సకల కళా వేదిక ఆధ్వర్యంలో వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన వారికి ప్రముఖులచే గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేశారు. మ్యాన మహేష్ కుమార్ "ప్రేరణ ఫౌండేషన్" ఆధ్వర్యంలో చేస్తున్న సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్ ఇవ్వడం జరిగిందని నిర్వాహకుడు ఆకుల రమేష్ తెలిపారు. హైకోర్టు న్యాయవాదిగా, రాష్ట్ర యువజన సంఘాల సమైక్య అధ్యక్షులుగా, జగిత్యాల జిల్లా ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్యాల సంఘం అధ్యక్షులుగా ఏబీవీపీ, బిజేవైయమ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బీజేపీ నిర్మల్, మంచిర్యాల జిల్లాల ఇంచార్జి గా పనిచేసి సామాజిక సేవతో పాటు పలు సంఘాలకు బాధ్యులుగా వ్యవహరిస్తున్నందుకు గాను గౌరవ డాక్టరేట్ ను మ్యాన మహేష్ కుమార్ కు అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. గౌరవ డాక్టరేట్ అందుకున్న మ్యాన్ మహేష్ కుమార్ ను న్యాయవాదులు, పట్టణ ప్రముఖులు, సన్నిహితులు అభినందించారు.

## రోడ్డు ప్రమాదాలను నివారించాలి

### -జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



రోడ్డు ప్రమాదాల నివారించడానికి రోడ్డు పై ఉన్న గుంతలు పూడ్చాలని అలాగే సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు రోడ్డు భద్రతా సేఫ్టీ జిల్లా అధికారులు జిల్లా ఎస్పీ తో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్ సోమవారం రోజున కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో రోడ్ సేఫ్టీ ఆర్అండ్ బి,రవాణా, ఎన్ హెచ్ 63, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రతా సేఫ్టీ చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్పాట్ లను గుర్తించి సీసీ టీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. అలాగే జిల్లాలో రోడ్డు ప్రమాదం నివారణ చర్యలు తీసుకొని ప్రమాదాలను తగ్గించాలని తెలిపారు. హైవే రోడ్లలో గాని ఆర్ అండ్ బి రోడ్డు లో ప్రమాదాలను జరగకుండా చర్యలు తీసుకోవాలని రోడ్డు గుంతలను బావులను పూర్తిస్థాయిలో పూడ్చాలని ఆదేశించారు. అలాగే మున్సిపాలిటీలో టౌన్ లో స్ట్రీట్ లైట్లు సీసీ టీవీ కెమెరాలను స్పాట్లను గుర్తించి ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్లకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో, అదనపు కలెక్టరు, బి ఎస్ లత, ఎస్పీ అశోక్ కుమార్ , ఆర్ అండ్ బి అధికారులు ,రవాణా, మున్సిపల్ కమిషనర్ అధికారులు తదిరులు ,పాల్గొన్నారు.

## నూత్నగా ఎన్నికైన డైరెక్టర్ కి సన్మానం

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:



మెట్పల్లి పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ఎన్నికైన పుల్లూరి నవీన్ కుమార్ ను సోమవారం పట్టణం లోని సాయి వాసవి వాడకట్టు సంఘం అధ్యక్షులు ఘనంగా సన్మానించారు అనంతరం సభ్యులు మాట్లాడుతూ..ఆయన ఇంకా గొప్ప గొప్ప పదవులు చేపట్టాలని ఆశిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమం లో సోమేశ్వర్ ,శంకర్ ,చొక్కయ్య, నరహరి, జగదీశ్వర్, కిరణ్, పాల్గొన్నారు.

## స్నేహలయా కిట్టి పార్టీ ఆధ్వర్యంలో ముందస్తు నూతన సంవత్సర వేడుకలు

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:



మెట్పల్లి పట్టణంలోని బండారి గోపి హరీష దంపతుల నివాసంలో జరిగిన కిట్టి పార్టీ వేడుకలు నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ సోమవారం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ కొత్త సంవత్సరం లో.అందరు సుఖ సంతోషలతో వుండాలని అన్నారు ఈ కార్యక్రమంలో స్నేహలయా ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షులు కోట కిరణ్ కుమార్ దంపతులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ పుల్లూరు నవీన్ కుమార్, చైతన్య నగర్ అధ్యక్షులుగా ఎన్నికైన బండారి గోపికృష్ణ లను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎలగందుల వేణు సంధ్య, మహిళా సంఘం అధ్యక్షురాలు పుల్లూరి మధుమిత, బండారి రేవతి, మంజుల, అనంతుల స్మిత, బండారి పావని,తదితరులు పాల్గొన్నారు.

## చిన్నాపూర్ చందయ్యాపల్లెను ఎంపిటిసిగా ఏర్పాటు చేయాలి

### ప్రజావాణిలో కలెక్టర్ కు ప్రజల వినతి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా బుగ్గారం మండలంలోని చిన్నాపూర్ చందయ్యాపల్లె గ్రామాలను కలిపి ప్రత్యేక ఎంపిటిసి గా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ను రెండు గ్రామాల ప్రజలు కోరారు. ఈ మేరకు సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు వినతిపత్రం సమర్పించారు. ప్రస్తుతం చిన్నపూర్, చందయ్యాపల్లె, బుగ్గరాం మూడు గ్రామాలు కలిపి బుగ్గారం ఎంపిటిసి(మండల ప్రాదేశిక నియోజకవర్గం ) గా ఉన్నది. అయితే బుగ్గారం మండల కేంద్రంగా ఏర్పడడంతో పాటు జనాభా పెరుగడంతో పాటు మూడు కిలోమీటర్ల దూరం ఉన్న దృష్ట్యా చిన్నాపూర్, చందయ్యాపల్లె గ్రామాలను కలిపి నూతనంగా ఎంపిటిసి ఏర్పాటు చేసినట్లయితే ప్రజలకు ప్రభుత్వ సేవలు అందుబాటులో ఉంటాయాని ప్రభుత్వానికి జిల్లా కలెక్టర్ ధ్వారా ప్రజలు విజ్ఞప్తి చేశారు. చిన్నాపూర్ చందయ్యాపల్లె గ్రామాలను బుగ్గారం ఎంపిటిసి పరిధి నుండి విడదీసి ప్రత్యేక ఎంపిటిసిగా ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు చిన్నాపూర్, చందయ్యాపల్లె గ్రామాల ప్రజలు ఇటీవలే కలిసి వినతిపత్రం సమర్పించగా స్పందించిన లక్ష్మణ్ కుమార్ ఉన్నతాధికారులకు ఈ విషయాన్ని తెలియజేసి తగు చర్యలు తీసుకోవాలని అదేశించారని ప్రజలు తెలిపారు.

# ఆక్రమణకు గురైన రెండు ఎకరాల భూమి ప్రభుత్వానికి అప్పగింత

-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

-ప్రభుత్వ భూమిని తిరిగి ప్రభుత్వానికి అప్పగించిన లక్ష్మీపురం మాజీ సర్పంచ్ మిట్టపల్లి పద్మ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



జిల్లాలో ఆక్రమణకు గురైన రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని లక్ష్మీపురం మాజీ సర్పంచ్ మిట్టపల్లి పద్మ తిరిగి ప్రభుత్వానికే అప్పగించడం జరిగిందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు.సోమవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రభుత్వ భూమి అప్పగింత పై ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ తంగళ్ళపల్లి మండలం లక్ష్మీపురం గ్రామ మాజీ సర్పంచ్ మిట్టపల్లి పద్మ 2018 సంవత్సరంలో తాడూరు గ్రామ సర్వే నెంబర్ 545/1/1/3/1 లో గల 2 ఎకరాల భూమి ప్రభుత్వం తనకు కేటాయించిందని, 2 ఎకరాల భూమిని మాజీ సర్పంచ్ పద్మ ప్రభుత్వానికి తిరిగి అప్పగించడానికి నిర్ణయించారని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఎవరైనా భూ ఆక్రమణలకు పాల్పడి ఉంటే సదరు భూమిని ప్రభుత్వానికి స్వచ్ఛందంగా అప్పగించాలని, ఈ భూములను పేద ప్రజల సంక్షేమం కోసం వినియోగిస్తామని , పేద ప్రజలకు ఇంటి పట్టాల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించేందుకు వినియోగిస్తామని కలెక్టర్ తెలిపారు. 2018 నుంచి 2023 వరకు ప్రభుత్వ భూమి ఆక్రమణలో ఉంటూ రైతు బంధు మొదలైన ప్రభుత్వ పథకాలు లబ్ది పొందినందుకు ఆ సొమ్ము రికవరీ కోసం డిమాండ్ నోటీసు జారీ చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.

# సారంపల్లిలో అక్రమ వెంచర్

- వ్యవసాయ భూమిలో ప్లాట్లు
- అనుమతులు లేకుండా పనులు
- ఫామ్ ల్యాండ్ పేరిట దందా

తంగళ్ళపల్లి, డిసెంబర్ 30, ప్రభాతవార్త





అనుమతులు లేకుండా వెంచర్లు ఏర్పాటు చేస్తూ రియల్ ఎస్టేట్ వ్యాపారులు అమాయక ప్రజలను మోసం చేస్తున్నారు.తంగళ్ళపల్లి మండలం సారంపల్లి గ్రామంలో సారంపల్లి నుండి అంకిరెడ్డిపల్లి గ్రామానికి వెళ్లే రోడ్డులో సారంపల్లి పెద్దమ్మ ఆలయం ఆవరణలో అక్రమ వెంచర్ వెలిసింది.సర్వే నెంబర్ 427 లో వున్న ఐదు ఎకరాల భూమిలో వెంచర్ ను ఏర్పాటు చేసి చుట్టూ ఫెన్సింగ్ చేశారు.ఫామ్ ల్యాండ్ పేరిట చెట్లు నాటేందుకు గుంతలు కూడా తీశారు. 500 నుంచి 600 గజాల వరకు ప్లాట్లను ఏర్పాటు చేసి విక్రయించేందుకు సిద్ధం చేశారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ వెంచర్ ను తొలగించాలని,అనుమతులు పొందేలా చర్యలు తీసుకోవాలని,అప్పటివరకు రిజిస్ట్రేషన్లు కాకుండా నిలుపుదల చేయాలని స్థానికులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.నిబంధనలు పాటించకుండానే..ఏదైనా ఒక వెంచర్ ను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వ నియమాలు తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుంది. లేఅవుట్ అనుమతుల కోసం సంబంధిత అధికారులకు దరఖాస్తు చేసుకోవాలి.ఎంత స్థలంలో ఏర్పాటు చేస్తున్నారు.. ఆ విస్తీర్ణంలో 10 శాతం భూమిని గ్రామపంచాయతీలకు రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వడంతో పాటు, ఆ లేఅవుట్ భూ యజమానులే 30 ఫీట్ల రోడ్డు, విద్యుత్ స్తంభాలు, డ్రైనేజీ నిర్మాణం చేపట్టి లేఅవుట్ కు అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది.కానీ అక్రమ వెంచర్లు ఏర్పాటు చేయవద్దని నిబంధనలు ఉన్న రియల్టర్లు గ్రామపంచాయతీ ఆదాయానికి గండి కొడుతూ యదేచ్ఛగా వెంచర్లు ఏర్పాటు చేయడం గమనార్హం...నోటీసులు జారీ చేసాం.పంచాయతీ కార్యదర్శి సమీర్..అక్రమంగా వెలిసిన వెంచర్ విషయంపై పంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా అక్రమ లే అవుట్ విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు.అక్రమ వెంచర్ కు నోటీసులు జారీ చేశామని కార్యదర్శి తెలిపారు.




## బాల సాహితివేత్త, రచయిత రాణి ప్రసాద్‌కు ఘనంగా సన్మానం

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త :



ప్రముఖ బాల సాహితి వేత్త, రచయిత డాక్టర్ కందేపి రాణి ప్రసాద్‌ను తెలుగు రచయితల మహాసభ ఘనంగా సన్మానించింది. 6వ ప్రపంచ తెలుగు రచయితల మహాసభలో సిరిసిల్లకు చెందిన రాణి ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెను మహాసభ ఘనంగా సన్మానించింది. అనంతరం రాణి ప్రసాద్ మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు తెలుగు బాషను అందించడం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మార్పు కోవాల్సిన అభిప్రాయాలు తదితర వాటిపై చర్చించినట్లు తెలిపారు. రాణి ప్రసాద్ ఆసుపత్రి ప్రిస్క్రిప్షన్‌పై తెలుగు పద్యాన్ని ఉంచడం పట్ల పలువురు అభినందించారు. ఆసుపత్రి ప్రారంభించి 25 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా సృజన్ చిల్డ్రన్స్ లైబ్రరీ ద్వారా ఆసుపత్రి ప్రిస్క్రిప్షన్‌లో పద్యాన్ని పెట్టడంతో అందరిని ఆకర్షిస్తుందని రాణి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రచయితలు పాల్గొన్నారు.

## అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించిన మున్సిపల్ సిబ్బంది

మెట్‌పల్లి, ప్రభాతవార్త:

పట్టణంలో ఓ అనాధ మహిళ మృతి చెందగా.. మున్సిపల్ సిబ్బంది సోమవారం దహన సంస్కారాలు నిర్వహించి మానవత్వం చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే.. గత ఎనిమిది సంవత్సరాల నుండి నాగులపేట కు చెందిన రజిత(30) అనే మహిళ భిక్షటన చేస్తూ జీవనం సాగిస్తుండేది..కాగా చెన్నకేశవ ఆల్లయ ఎదురుగా ఉన్న కోనేరులో మృతిచెంది ఉండటాన్ని ప్రజలు గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వగా.. ఎస్ ఐ కిరణ్ కుమార్ విజ్ఞప్తి మేరకు మున్సిపల్ కమిషనర్ టీ . మోహన్ ఆదేశాలతో మున్సిపల్ సిబ్బందితో దహన సంస్కారాలు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ అన్వర్ బేగ్, డాక్టర్ ప్రతాప్,మున్సిపల్ సిబ్బంది ముజీబ్, పొట్ట ప్రేమ్ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిది చెక్కు పంపిణి

ఎల్లారెడ్డి పేట, డిసెంబర్ 30, ప్రభాతవార్త.



ఎల్లారెడ్డి పేట మండలం రాచర్ల గొల్లపల్లి లో గ్రామ శాఖ అధ్యక్షులు గుడ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో చెక్కు పంపిణీ చేయడం జరిగింది గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యం తో అందె మైసయ్య మృతి చందగా వారి కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద అందె మైసయ్య భార్య అందె రామవ్వ కు 60.000రూపాయల చెక్కు అందించడం జరిగింది ఈ కార్యక్రమం లో జిల్లా మైనారిటీ అధ్యక్షులు షేక్ సాహెబ్ జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు మర్రి శ్రీనివాస్ రెడ్డి మార్కెట్ కామెటి డైరెక్టర్ మర్రి నారాయణ రెడ్డి పాతూరి భూపాల్ రెడ్డి తుక్క్యయ్య గారి నర్సారెడ్డి ముచ్చ స్త్రైలాప్ అందె బాబయ్య అందె నర్సయ్య అందె దేవరాజ్ అందె సతీష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి

తంగళ్ళపల్లి,డిసెంబర్ 30,ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి రజిత ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ మేరకు హాజరు పట్టికను,మందుల నిల్వలను, కేంద్ర ఆరోగ్య పథకాల రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ (అబా) ఆన్లైన్లో నమోదు,ఎన్ సి డి, డయాబెటిస్,రక్తపోటు,క్యాన్సర్,మాతా శిశు సంరక్ష కార్యక్రమాల లక్ష్యాలు సాధించాలని స్థానిక డాక్టర్ స్నేహ కు సూచించారు..

## అబాకస్ పోటీలలో వాణి నికేతన్ విద్యార్థుల ప్రతి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన రక్షిత్ రెడ్డి

ఇల్లంతకుంట , ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని వాణి నికేతన్ హై స్కూల్ విద్యార్థులు అబాకస్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. కరీంనగర్ లో విశ్వం ఎడ్యుటెక్ ఆధ్వర్యంలో జరిగిన జోనల్ స్థాయి పోటీలలో బొమ్మకంటి రక్షిత్ రెడ్డి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడని పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ నిధి తెలిపారు . తీగల అవంతిక, మామిడి అరవింద్, కూనబోయిన అద్వైత్, పిల్లి జాహ్నవిలు తమ తమ విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనబరచి బహుమతులు అందుకున్నారు. హసిత్, అమూల్య, వాత్సల్య, సల్మాన్ , సహస్ర , అనురాగ్ రెడ్డి , శ్రీనిత , సమన్విత శ్రీ , సాత్విక , ఆరుష్ , అర్జున్ , అద్విత్ , ఆయేషా తస్లీమ్ , మనుష్ లు ప్రశంసా పత్రాలు అందుకున్నారు. పాఠశాల ఆవరణలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు.

ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ తూముకుంట్ల శ్రీనివాస్ రెడ్డి , అబాకస్ ఉపాధ్యాయులు తీగల రమేష్ , మామిండ్ల రాజు , కొడిముంజ సుమంగళి, ఈదుల రాజులతోపాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 31 న స్పెషల్ డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు

ప్రభాతవార్త , ఇల్లంతకుంట:



డిసెంబర్ 31 సంవత్సర ముగింపు సందర్భంగా ప్రత్యేక డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేపడతామని స్థానిక ఎస్ ఐ శ్రీకాంత్ గౌడ్ తెలిపారు . బహిరంగ ప్రదేశాల్లో మందు సేవించకూడదని ఆయన అన్నారు. రోడ్లపై అర్ధ రాత్రి కేకులు కట్ చెయ్యారాదని తెలిపారు . ప్రజలకు ఇబ్బందులు కలిగేలా రోడ్లు మరియు కూడళ్లపై డిజెలు ఏర్పాటు చేస్తే చర్యలు తప్పవని పేర్కొన్నారు . మైనర్లకు బైకు లు ఇవ్వకూడదని సూచించారు. అతి వేగంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దని ,ఉన్న వారి శోకాన్ని మిగల్చకూడదని అన్నారు . ప్రశాంత వాతావరణములో 31 డిసెంబర్ ను జరుపుకోవాలని ఎస్ ఐ సూచించారు.

## జాతీయ బిసి యువజన సంఘం మండల కమిటీ నియామకం

తంగళ్ళపల్లి,డిసెంబర్ 30,ప్రభాతవార్త:

తంగళ్ళపల్లి మండల జాతీయ బిసి యువజన సంఘం కమిటీని జిల్లా అధ్యక్షుడు దండు వినోద్ నియమించారు.తంగళ్ళపల్లి మండల గౌరవ అధ్యక్షులుగా ఎగుర్ల ప్రశాంత్, మండల అధ్యక్షునిగా రాళ్ల పేట గ్రామానికి చెందిన ఘనది కిషన్, ఉపాధ్యక్షునిగా మండపల్లి గ్రామానికి చెందిన అమరగుండ ప్రశాంత్, ప్రధాన కార్యదర్శిగా రామన్నపల్లి గ్రామానికి చెందిన మేడుదుల గంగరాజు, కార్యదర్శిగా గోపాల్ రావు పల్లి గ్రామానికి చెందిన రంగు మని కుమార్ లను నియమించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల కమిటీ మాట్లాడుతూ బీసీల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వంగ వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు..

# శాంతి భద్రతలు పటిష్టం

## కేసుల సంఖ్య పెరిగింది
## క్రైమ్ రెట్ తగ్గిందివచ్చే ఏడాది విజిబుల్ పొలిసింగే లక్ష్యం
## వార్షిక నివేదికలో సిపి అభిషేక్ మొహంతి వెల్లడి



**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:**
కరీంనగర్ కమీషనరేట్ పరిధిలో నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కమిషనరేట్ అస్త్ర కన్వెన్షన్ లో 2024 వార్షిక నేర నివేదిక వివరాలను ప్రెస్ మీట్ నిర్వహించి కమిషనర్ వెల్లడించారు. 2023లో 6041 కేసులు నమోదు కాగా 2024లో 7027 కేసులు నమోదైనట్లు సిపి తెలిపారు.అందులో 5180 కేసుల విచారణ పూర్తయిందన్నారు. 2025 లో విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెడతామన్నారు..సైబర్ నేరాలకు పాల్పడే వారిపై దృష్టి పెట్టీ అడ్డుకట్ట వేస్తామని తెలిపారు. సైబర్ నేరాలపై అవగాహన పెంపొందించడానికి,కార్యక్రమాలు చేపడతామన్నారు. 2024 వార్షిక నివేదిక వివరాలు: 2023లో కమిషనరేట్ వ్యాప్తంగా అన్ని పోలీసుస్టేషన్లకు కలిపి 14,296 ఫిర్యాదులు రాగా 2024 లో 18,625 ఫిర్యాదులు అందాయని తెలిపారు. 2023లో కమిషనరేట్ వ్యాప్తంగా 6041 కేసులు నమోదు కాగా, ఈ ఏడాదిలో 7027 కేసులు నమోదు కాగా 5180 విచారణ పూర్తి అయినట్లు తెలిపారు. కమిషనరేట్ వ్యాప్తంగా 2023 లో 19 హత్య కేసులు నమోదుకాగా, 2024 లో 14 కేసులు నమోదయ్యాయన్నారు. కమిషనరేట్ వ్యాప్తంగా గత ఏడాది చైన్ స్నాచింగ్ కేసులు 10 నమోదుకాగా, ఈ ఏడు 07 కేసులు నమోదయ్యాయన్నారు. 2023 సంవత్సరంలో ఆర్థిక సైబర్ నేరాలు 258 కేసులు నమోదుకాగా, 2024 లో 270 కేసులు నమోదయ్యాయన్నారు. అయితే 2023 సంవత్సరంలో ఆర్థిక సైబర్ నేరాల్లో 114 కేసుల్లో బాధితులు కోల్పోయిన 1.74 కోట్ల రూపాయలు పుట్ ఆన్ హుల్డ్ లో పెట్టామన్నారు. 2024 సంవత్సరంలో ఆర్థిక సైబర్ నేరాల్లో 233 కేసుల్లో బాధితులు కోల్పోయిన 9.87 కోట్ల రూపాయలు పుట్ ఆన్ హుల్డ్ లోపెట్టి 2.57 కోట్ల రూపాయలు బాధితులకు అప్పగించుటకు కోర్టు ద్వారా ఉత్తర్వులు పొందినట్లు తెలిపారు. 2024 సంవత్సరంలో భూతగాదాలకు సంబందించి, నకిలీ పత్రాలు సృష్టించి భూమి కాజేసిన ఘటనల్లో 113 కేసులు నమోదై, 179 మంది అరెస్ట్ చేయబడినట్లు వెల్లడించారు.అందులో 60 కేసులు నకిలి సరిహద్దులు సృష్టించినందుకు నమోదు చేశామన్నారు.కమిషనరేట్ వ్యాప్తంగా 2024 సంవత్సరంలో చిట్ ఫండ్ మోసాలకు సంబంధించి 50 కేసులు నమోదై 09 మంది చిట్ ఫండ్ డైరక్టర్స్ తో సహా 16 మందిని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు.. జాబ్ ఫ్రాడ్ మోసాలకు సంబంధించి 33 కేసులు నమోదై 27 మందిని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు.. 2023 సంవత్సరంలో ఇసుక అక్రమ రవాణా చేసినందుకు గాను 27 కేసులు నమోదై 120 మంది ఆరెస్ట్ కాగా 244 వాహనాలను స్వాధీనం చేసుకోగా, 2024 సంవత్సరంలో ఇసుక అక్రమ రవాణా చేసినందుకు గాను 610 కేసులు నమోదై 1198 మంది అరెస్ట్ అయి 797 వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. 2023లో గంజాయి కేసులు 22 నమోదై, 55 మంది అరెస్ట్ కాగా, 27 కిలోల గంజాయి స్వాధీనం చేసుకోగా, 2024 లో గంజాయి కేసులు 39 నమోదై, 85 మంది ఆరెస్ట్ కాగా 128 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నమని చెప్పారు. 2023లో 43 జూదం కేసులు నమోదై, 281 మంది నిందితులు అరెస్ట్ కాగా, 2024 సంవత్సరంలో 91 జూదం కేసులు నమోదై, 593 మంది నిందితులు అరెస్ట్ అయ్యారన్నారు. 2023 సంవత్సరంలో పి.డి.ఎస్. బియ్యం అక్రమ రవాణా చేసినందుకు గాను 10 కేసులు నమోదై 22 మంది అరెస్ట్ కాబడి 06 వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.553 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకోగా, 2024 సంవత్సరంలో పి.డి.ఎస్. బియ్యం అక్రమ రవాణా చేసినందుకు గాను 99 కేసులు నమోదై 189 మంది అరెస్ట్ కాబడి, 96 వాహనాలు స్వాధీనం చేయబడి, 4289 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకోబడినవని అన్నారు. కమీషనరేట్ వ్యాప్తంగా 2023 సంవత్సరంలో నిర్వహించిన వాహన తనిఖీలు, స్పెషల్ డ్రైవ్ లలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారిపై 5329 మందిపై కేసులు నమోదుకాగా, 53 మందికి జైలు శిక్ష పడిందన్నారు. 2024 సంవత్సరంలో నిర్వహించిన వాహన తనిఖీలు, స్పెషల్ డ్రైవ్ లలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారిపై 6005 మందిపై కేసులు నమోదు కాగా, 147 మందికి జైలు శిక్ష పడిందన్నారు. 2023 సంవత్సరంలో సరైన నెంబర్ ప్లేటు లేని వాహనాలు 766 పట్టుబడగా, 2024లో 1281 వాహనాలు పట్టుబడినట్లు తెలిపారు. 2023లో మైనర్లు వాహనాలు నడుపుతూ 294 మంది పట్టుబడగా, 2024లో 195మంది పట్టుబడ్డట్లు చెప్పారు.కరీంనగర్ కొత్తపల్లిలో తెలంగాణ రాష్ట్ర పోలీసుశాఖ ఉమెన్ సేఫ్టీవింగ్ ఆధ్వర్యంలో కరీంనగర్ కమిషనరేట్ కొరకు నూతనంగా, ప్రతిష్టాత్మకంగా 1000 చదరపు గజాల స్థలంలో, 6800 చదరపు అడుగుల విస్తీర్ణంలో చాల అద్భుతంగా నిర్మించబడిన భరోసా కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ గత 22న డిసెంబర్ ప్రారంభించినట్లు తెలిపారు. 2025 సంవత్సరంలో రెగ్యులర్ పోలీసింగ్ తో పాటు విజిబుల్ పోలీసింగ్ కి మరింత ప్రాముఖ్యత పెంచనున్నట్లుతెలిపారు. వార్షిక నివేదిక సమావేశంలో జిల్లా పోలీసు ఉన్నతాధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# మొగిలిపాలెం దేవునిగుట్టపై రాతి పనిముట్ల పరిశ్రమ

## డిస్కవరీ మ్యాన్ రెడ్డి రత్నాకర్





**తిమ్మాపూర్, ప్రభాతవార్త :** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పరిధిలోని మొగిలిపాలెం దేవునిగుట్టపై రాతి పనిముట్ల పరిశ్రమను గుర్తించినట్లు డిస్కవరీ మ్యాన్ రెడ్డి రత్నాకర్ రెడ్డి తెలిపారు. దేవునిగుట్టకు వాయువ్య దిశలో "పోచమ్మ మెట్ట " అని పిలిచే ఎత్తైన సమతల ప్రాంతం ఉంది. ఈ శిలపై అనేక సంఖ్యలో గ్రూవ్స్ ఉన్నాయి.గ్రూవ్స్ అంటే శిలల ఉపరితలం మీద తెలంగాణలో సిర్ర గోనే ఆడే ఆటలో నేల మీద బద్ది తవ్వుకున్నట్టు ఉంటాయి. దేవుని గుట్టపై 42 సెంటి మీటర్ల పొడవు ఉన్న గ్రూవ్స్ ఉండటం విశేషం.వీటి పొడవు , లోతు , సంఖ్య, రకాలను బట్టి నవీన శిలాయుగంలో ఆది మానవులు నునుపైన, పదునైన రాతి గొడ్డళ్లను ఎక్కువ సంఖ్యలో తయారు చేసుకున్నారు. వెడల్పాటి మరియు లోతు తక్కువ ఉన్న గ్రూవ్స్ ఉండటం వలన ఇక్కడ నునుపైన నూరుడు రాళ్ళు, దంపుడు రాళ్ళను తయారు చేసుకున్నారని పరిశోధకుడు తెలిపారు. ఇక్కడ రోల్లు కూడా ఉండటం మూలంగా గుట్టపై ఆహార పదార్థాలను దంచుకున్నారు . ఆది మానవులు గుట్ట దిగువన స్థిర నివాసం ఏర్పరచుకుని వ్యవసాయం చేసినట్లు తెలిపారు. గుట్ట దిగువన విశాలమైన పాటిగడ్డను గుర్తించారు. గుట్టకు ఆనుకొని ఒకవైపు చెఱువు , మరో వైపు అడవి ఉండటం వలన పశుపోషణ , చేపలు పట్టడం వీరి ప్రధాన వృత్తిగా చేసుకున్నారని పరిశోధకుడు తెలిపారు. మొదట్లో గుట్టపైన ఉన్న గుహల్లో జీవించి , ఆ తరువాత గుహలను విడిచి పోచమ్మ మెట్ట మీద మరియు గుట్ట దిగువన వీరు జివించినట్లు తన పరిశోధన ద్వారా తెలిపారు.కేశవస్వామి గుట్ట వెనుక విశాలమైన గుహలో దేవతా శిల్పం ఉంది. గుట్టకు మరోవైపు కాకతీయుల కాలంలో నిర్మించిన ధ్వంసమైన శివ కేశవాలయాలను గ్రామస్తులు తిరిగి పునరుద్ధరించుకున్నారు. గుట్టపై గ్రామం కోసం ప్రాణాలర్పించిన ఒక వీరగల్లు (వీరుడు)విగ్రహం ఉంది. కుడి చేతిలో కత్తి, నడుముకు పిడి బాకు ఉన్న కింద పడి ఉంది. గుట్ట పూర్తి ఉపరితలంపై దొంగల దర్వాజా, కొలను ఉన్నట్లు తెలుస్తుంది. ఇటీవల ప్రతీ పౌర్ణమి రోజున "గిరి ప్రదక్షిణ" నిర్వహించుకోవాలని గ్రామస్తులు నిర్ణయం తీసుకున్నారు. గుట్టకు ఆనుకొని చెఱువు ఉండటం వలన పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తుంది.గ్రామస్తులు గుట్టపై ఉన్న చారిత్రక ఆధారాలను ఒకవైపు కాపాడుకుంటూనే , మరోవైపు దేవుని గుట్ట పూర్తి పైభాగానికి ఎక్కేలా చర్యలు తీసుకోవాలి.గిరి ప్రదక్షిణ రోజున బోటింగ్ చేయడానికి అభివృద్ధి ప్రణాళికలు వేయాలి.ఇప్పటికే పోచమ్మ గుడి, ఏనుగును అధిరోహించిన పురాతన మడేలయ్య గుడి ఉన్నాయి.పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుకోవడానికి అన్ని అవకాశాలు ఉన్నాయని పరిశోధకుడు కోరారు.



## మిగతా శాఖల
# అధికారులు ఎక్కడ...?
## తూ.తూ.. మంత్రంగా పౌర హక్కుల దినోత్సవం...

**మానకొండూర్. ప్రభాతవార్త :** మండల పరిధిలోని వేగురు పల్లి గ్రామంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనంలో పౌర హక్కుల దినోత్సవం రెవెన్యూ శాఖ అధికారులు ఆధ్వర్యంలో సోమవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామాలలో దళితుల పట్ల వివెక్షత, అంటరానితనం , రెండు గ్లాసుల పద్ధతి, దళితులను దేవాలయం లో నికి రానివ్వకపోవడం, దళితుల పట్ల చిన్నచూపు వంటి గ్రామాలలో కొనసాగితే అధికారులకు ఫిర్యాదు చేయాలని వచ్చిన అధికారులు అవగాహన కల్పించారు. మూడు శాఖల అధికారులు మాత్రమే వచ్చారు.. మిగతా శాఖ అధికారులకు సమాచారము ఉన్నప్పటికీ పౌర హక్కుల దినోత్సవానికి అధికారులు రాకపోతే మా సమస్యలు ఎవరికి చెప్పుకోవాలని ఇలాంటి అప్పుడు ఎందుకు నిర్వహించారని దళితులు ఆరోపించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతినెల పల్లెల్లో దళితవాడల్లో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహిస్తూ అవగాహన కల్పించవలసిన అధికారులు రాకపోతే ఎలా అని దళితులు వాపోయారు. గ్రామ పాలన అధికారి కూడా సమావేశానికి డుమ్మా కొడితే ఎలా అని ప్రశ్నించారు. దీంతో వచ్చిన శాఖ అధికారులు కార్యక్రమాన్ని తూ.తూ.. మంత్రంగా నిర్వహించి ముగించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారి ఎండి పహిమొద్దీన్, పంచాయతీ కార్యదర్శి అనిత, హెచ్ డబ్ల్యు ఓ అధికారి, అంబేద్కర్ సంఘ అధ్యక్షులు మహేష్, దళిత సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పూర్తి చేయాలి

**పకడ్బందీగా వివరాలు నమోదు చేయాలి**

**ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించాలి**

**నిరంతర ప్రక్రియగా ఇండ్ల మంజూరు**

**కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల సర్వేను సత్వరమే పూర్తి చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి, సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించిన అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ఇందిరమ్మ సర్వేను పకడ్బందీగా నిర్వహించి, అన్ని వివరాలు పక్కాగా నమోదు చేయాలన్నారు. గతంలో ప్రజాపాలన గ్రామసభల్లో ఇందిరమ్మ ఇళ్ల కోసం జిల్లా వ్యాప్తంగా 2,10,677 దరఖాస్తులు రాగా వాటి పరిశీలనకు 623 మంది సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 80.77 శాతం సర్వే పూర్తయిందన్నారు. గ్రామాల్లో 87.04 శాతం, మున్సిపాలిటీలైన జమ్మికుంటలో 96.94 శాతం, హుజురాబాద్ లో 90.75 శాతం, చొప్పదండిలో 84.01 శాతం, కొత్తపల్లిలో 72.15 శాతం, కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో 55.26 శాతం సర్వే పూర్తయినట్లు వివరించారు. కరీంనగర్ లో సర్వే మరింత వేగవంతం చేయాలని, త్వరగా పూర్తిచేసేలా ప్రణాళిక రూపొందించుకునే ముందుకు సాగాలని కలెక్టర్ సూచించారు. మున్సిపాలిటీలో వార్డు ఆఫీసర్లు, గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో పొరపాట్లు జరగకుండా పక్కాగా వివరాలు నమోదు చేస్తూ గడువులోగా సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. రోజు వారీగా పూర్తయిన సర్వే వివరాలను అందించాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ,పొరపాట్లకు తావులేకుండా దరఖాస్తుదారుల వివరాలను ఆన్లైన్ మొబైల్ యాప్‌లో జాగ్రత్తగా వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఈ నెలాఖరులోగా నూటికి నూరు శాతం సర్వే పూర్తి అయ్యేలా ప్రణాళి కాబద్ధంగా కృషి చేయాలన్నారు. శిథిలావస్థకు చేరిన పాతకాలం నాటి ఇళ్లలో నివాసం ఉంటున్న వారు ఎవరైనా వాటి స్థానంలో కొత్త ఇళ్లను నిర్మించుకునేందుకు ముందుకు వస్తే, అలాంటి వారి వివరాలను కూడా పూర్తిస్థాయిలో సేకరించి సర్వే యాప్ లో పొందుపర్చాలని సూచించారు. అర్హత కలిగిన కుటుంబాలకు ప్రభుత్వం ప్రాధాన్య తక్రమంలో నిరంతర ప్రక్రియగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయనున్న దృష్ట్యా, దరఖాస్తుదారుల వివరాల నమోదులో పొరపాట్లు లేకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఏమైనా సందేహాలు ఉంటే మున్సిపాలిటీ పరిధిలోని వారు వార్డు అధికారి, గ్రామాల్లో ఉండే వారు పంచాయతీ కార్యదర్శిని సంప్రదించవచ్చన్నారు.

**కరీంనగర్ వార్త**

## రూ. 3.50 లక్షల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే



**మానకొండూర్, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పోచంపల్లి గ్రామానికి చెందిన పిల్లి రాజమోళి కుమారుడు పిల్లి జేయ్ అనే యు వకుడు ఈనెల 17న అలుగునూర్ బ్రిడ్జి వద్ద ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రికి కుటుంబ సభ్యులు తరలించారు. తీవ్ర గాయాలైన వ్యక్తికి పరిస్థితి విషమిం చిందని అక్కడి వైద్యులు తెలపడంతో కాంగ్రెస్ నేతల సహకారంతో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నిమ్స్ హాస్పిటల్ యజమా న్యంతో మాట్లాడి యువకుడికి చికిత్సకు అయ్యేంత ఖర్చు ప్రభుత్వం ద్వారా రూ. మూడు లక్షల 50 వేల ఎల్ఓసి అందజేశారు. దీంతో బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలిపారు.

**న్యూ ఇయర్ వేడుకలకు**

# పటిష్ట బందోబస్తు

**పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి**

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:** కరీంనగర్ కమిషనరేట్‌లో డిసెంబర్ 31న న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కరీంనగర్ పోలీసులు పకడ్బందీ చర్యలు చేపట్టారు. అందులో భాగంగా మంగళవారం సాయంత్రం 6 గంటల నుంచి బుధవారం ఉదయం 5:గంటల వరకు కరీంనగర్ పట్టణ శివారులోని తీగల వంతెన,లోయర్ మానేరు డ్యాం కట్టపైకి వెళ్ళుటకు అనుమతించబోమని, అక్కడ వేడుకలు నిర్వహించడం,నిషేధమని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి సోమవారం తెలిపారు. వాహనదారులు ఈ విషయాన్నీ గమనించి ఇతర మార్గాల్లో వెళ్లాలన్నారు. అంతేకాకుండా రోడ్లమీద కూడా ఎటువంటి వేడుకలు నిర్వహించుటకుగాని, డీజే లను వినియోగించడం నిషేదాజ్ఞలు ఉన్నాయన్నారు. బైక్ సైలెన్సర్లను మార్చి శబ్దకాలుష్యం చేస్తూ రోడ్లపై తిరగడం, ట్రిపుల్ రైడింగ్ చేస్తూ పట్టుబడిన వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తూ, కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మద్యం సేవించి వాహనము నడుపుతూ పట్టుబడినా, ఎవరైనా ముందస్తు అనుమతులు లేకుండా జనసముహముగా ఏర్పడి కార్యక్రమాలు నిర్వహించినా, ప్రైవేట్ పార్టీలు నిర్వహించినా లేదా చట్ట వ్యతిరేక, అసాంఘీక కార్యకలాపాలు లేదా ప్రజాశాంతికి భంగం కలిగించే చర్యలకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం చాలా కఠినంగా వ్యవహరించడంతోపాటు నూతన చట్టాలకనుగుణంగా పలుసెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని ప్రజలు ప్రశాంత వాతావరణంలో చట్ట పరిధిలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని కమిషనర్ సూచించారు.

# రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమావేశం

**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:** తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీ య సమావేశం నిర్వహించి,,నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఆదివారం కొత్తపల్లి మండలం మల్కాపూర్ లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో తెలంగాణ తహశీల్దార్ అసోసి యేషన్, తెలంగాణా రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా రెవెన్యూ ఉద్యోగుల పాల్గొన్నారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ చైర్మన్, తెలంగాణా ఎంప్లాయిస్ జేఏసి వి.లచ్చి రెడ్డి మాట్లాడుతూ ప్రజల,రైతుల భూ సమస్యలు తీర్చడానికి ధరణి స్థానంలో ప్రభుత్వం "భూ భారతి చట్టం2024" తీసుకురావడం జరిగిందన్నారు.గతంలో నిర్వీర్యం అయిన గ్రామా రెవిన్యూ వ్యవస్థను పునః ప్రతిష్టాపన చేయడానికి చర్యలు రాష్ట్ర ప్రభుత్వం తీసు కుంటుందని స్పష్టం చేశారు.రెవిన్యూ ఉద్యోగుల సంక్షేమం కొరకు, తెలం గాణా రెవెన్యు సర్వీసెస్ అసోసి యేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. పూర్వ గ్రామా రెవిన్యూ అధికారులను, గ్రామ రెవిన్యూ సహాయకులను తిరిగి రెవిన్యూ శాఖలోకి తీసుకురావడానికి తమ సంఘం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. ధరణి ఆపరేటర్లు, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్య లను కూడా త్వరలో పరిష్కరించేలా చూస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాల టిజీఆర్ఎస్ఏ కార్యవర్గ సభ్యు లను ఎన్నుకోవడం జరిగిందన్నారు. నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గాన్ని అభినందించారు..ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి చేయా లన్నారు. ఈ కార్యక్రమంలో టిజిటిఎ రాష్ట్ర అధ్యక్షుడు రాములు,ప్రధాన కార్యదర్శి పాక రమేష్,సెక్రటరీ జనరల్ పూల్ సింగ్,మహిళా అధ్యక్షురాలు రాధ, టిజీఆర్ఎస్ఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.భిక్షం, తహశీల్దార్లు బండి రాజేశ్వరి,చిల్ల శ్రీనివాస్,ఇతర తహశీల్దార్లు,ఉమ్మడి జిల్లా రెవిన్యూ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





**సంఘ బలోపేతానికి కృషి:**

ఉద్యోగులందరూ లచ్చిరెడ్డి మీద నమ్మకంతో ఉన్నారని వారి వెంట ఉండి మరింత సంఘ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపినట్లు, కరీంనగర్ టిజిఆర్ఎస్ఏ అధ్యక్షుడు కిషన్ తెలియజేశారు.

# గ్రామస్థాయిలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

**అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్**

**కరీంనగర్,ప్రభాతవార్త:**

గ్రామ,మండల కేంద్రాల్లో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి ఎంపీడీవోలను ఆదేశించారు. పంచాయతీరాజ్ శాఖ, ఉపాధి హామీ, జిల్లా పరిషత్తు అభివృద్ధి పనులపై కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో సోమవారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ ఎంపీడీవో కార్యాలయాలకు మరమ్మతులు పూర్తి చేయాలని ఆదేశించారు. మార్చి నెల సమీపిస్తున్న నేపథ్యంలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పశువైద్యశాలలు,మండల రిసోర్స్ కేంద్రాలు,పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు సంబంధించిన భవనాలకు మరమ్మతులు చేయించాలని ఆదేశించారు. ఇంతకుముందే కేటాయించిన నిధులను వినియోగించుకోవాలని తెలిపారు. మండల కేంద్రాల్లోని సంపద వనాల ఎదుగుదలపై దృష్టి సారించాలన్నారు.కొత్త గ్రామపంచాయతీ భవనాల నిర్మాణం,అవసరమైన పాత భవనాలకు మరమ్మతులు వంటివి వెంటనే పూర్తి చేయించాలని, అభివృద్ధి పనులు పూర్తిచేసి జిల్లా పరిషత్ నిధులను వినియోగించుకోవాలన్నారు. రానున్న వేసవిలో మంచినీటి సరఫరా కోసం అధికారులు తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. మరమ్మతులను గుర్తించి ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లకు అర్హులను మాత్రమే గుర్తించాలన్నారు. సర్వే వేగవంతం చేయాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి రవీందర్,డిఆర్డిఓ శ్రీధర్, ఎంపీడీవోలు,ఎంపీఓలు, ఏఈలు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మార్పులు చేసిన పోలీస్ లోగో

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక విషయాలలో మార్పులు, చేర్పులు చేస్తూ, పరిపాలన సౌలభ్యం కోసం ప్రజా ముంగిట పాలనకు దర్పణంగా మార్పులు, చేర్పులు చేస్తూ వస్తుంది. ఇప్పటికే రాష్ట్ర రవాణ సంస్థలో టిఎస్ స్థానంలో టిజిగా, ధరణీ స్థానంలో భూ భారతిగా, యదాద్రి దేవస్థానాన్ని తిరిగి యదావిధిగా యాదగిరిగుట్టగా మార్చిన విషయం విధితమే. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణే ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తూ, దేశంలోని అన్ని రాష్ట్రాల పోలీసులకంటే తెలంగాణ రాష్ట్ర పోలీసులను శాస్త్ర సాంకేతిక పరంగా ఎప్పటికప్పుడు ఆధునీకరిస్తున్నది. వారి డ్రెస్ కోడ్ విషయంలో సైతం ఇంత కాలం పోలీస్ లోగోలో గతంలో తెలంగాణ స్టేట్ పోలీస్ అని ఉండగా, ఇప్పుడు దానిని కొత్త సంవత్సరం నుండి తెలంగాణ పోలీస్ అని మార్చింది. ఈ లోగో నుండి స్టేట్ అనే పదాన్ని ప్రభుత్వం తొలగించింది. ఇప్పటికే టిఎస్ స్థానంలో టిజిలుగా మార్పులు వస్తునే ఉన్నాయి. పోలీస్ శాఖలో వారి చాతిపైన, భుజాలకు, బెల్ట్‌కు ఉన్న లోగో చాలా సృజనాత్మకంగా తీర్చిదిద్దారు. భవిష్యత్తులో ఇంక ఎన్ని మార్పులు వస్తాయో.. వేచి చూడాల్సిందే.




# ప్రభుత్వ భూములను కబ్జాదారుల నుండి రక్షించాలి

## కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కిషోర్..

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

ప్రభుత్వ భూములను కబ్జాదారుల కబంద హస్తాలలోకి జారిపోకుండా కాపాడవల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులది. " కంచె చేను మేసినట్లుగా.. " అధికారులే కబ్జాదారులకు చేయుతనిస్తే.. బడుగు, బలహీన వర్గాల ప్రజలు రోడ్డున పడుతారని, ప్రభుత్వ భూములను కాపాడవల్సిందిగా కరీంనగర్ కలెక్టర్‌కు సోమవారం ప్రజావాణిలో జిల్లా కెవిపిఎస్ ఉపాధ్యక్షులు వడ్లూరి కిషోర్ కబ్జా అయిన భూముల వివరాలను అధారాలతో యుక్తంగా ఫిర్యాదు చేసారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ధర్మారం సర్వే నెంబర్ 467, 887 సర్వే నెంబర్‌లలో కొంత మంది భూ కబ్జాదారులు తప్పుడు దృవీకరణ పత్రాలతో భూమిని ఆక్రమించుకున్నారని, పేద ప్రజలకు చెందవల్సిన భూమి కోటీశ్వరుల పాలైందని కిషోర్ తన లేఖలో ఫిర్యాదు చేసారు. గత పది సంవత్సరాల నుండి ప్రభుత్వ భూములను నిలువ నీడలేని పేదలకు పంచకుండా రెవెన్యూ అధికారులు కబ్జాదారులకు వత్తాసు పలుకుతున్నారని, తప్పుడు దృవీకరణ పత్రాలు ఇస్తున్నారని తన లేఖలో కిషోర్ ఫిర్యాదు చేసారు. జమ్మికుంట పట్టణంలో నివేశ స్థలాల కోసం సుమారు 5000మంది ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీ పేదలు ఇళ్ల స్థలాల కోసం జమ్మికుంట తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారని, వాటిని పరిశీలించకుండా, పేదలకు న్యాయం



చేయకుండా కొంత మంది దళారులకు తొత్తులుగా మారి, 467 సర్వే నెంబర్‌లో తప్పుడు దృవీకరణ పత్రాలు తయారు చేసి, ప్రైవేట్ సర్వే నెంబర్‌లతో అమ్ముకుంటున్నారని కిషోర్ కలెక్టర్‌కు చేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్, సంబంధిత జిల్లా రెవెన్యూ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి సమగ్రమైన న్యాయ విచారణ జరిపి, ఆక్రమించుకున్న ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీనం చేసుకుని, నిరేపేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించి ఇవ్వాలని వడ్లూరి కిషోర్ తన లేఖలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసారు.

# సిబిఎస్ఈ సెలబస్‌లో.. శ్రీ కాకతీయ స్కూల్ జిల్లాకు ఆదర్శం

## సామాజిక విద్యావేత్త యంవిఎన్ కష్యప్..

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలోని కార్పోరేట్ విద్యాసంస్థలతో పోటీ పడుతూ, గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికితీయడమే లక్ష్యంగా, గత 30 సంవత్సరాలుగా కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని కాకతీయ విద్యాసంస్థలు జిల్లాతో పాటు రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచి, ఇక్కడ ప్రాంత విద్యార్థులకు సిబిఎస్ఈ సెంట్రల్ సెలబస్‌ను ఇక్కడి విద్యార్థులకు అందించేందుకు, అధునాతన హంగులతో అంతకుమించిన చక్కటి క్రమశిక్షణ విద్యార్థుల్లో స్పోకెన్ ఇంగ్లీష్ శక్తి సామార్థ్యాలను తీర్చిదిద్దారని సామాజిక విద్యావేత్త యంవిఎన్ కష్యప్ కొనియాడారు. సోమవారం జమ్మికుంట పట్టణంలోని యంపిఆర్ గార్డెన్స్‌లో శ్రీ కాకతీయ విద్యాసంస్థల ఆధ్వర్యంలో, సిబిఎస్ఈ సెలబస్ స్కూల్ పక్షాన వాయిస్ ఆఫ్ కాకతీయ ప్రోగ్రాంను విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులచే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లైఫ్ కోచ్, మోటీవేటర్ యంవిఎన్ కష్యప్ హజరైయ్యారు. రెండు గంటల పాటు పలు తరగతుల విద్యార్థినీ, విద్యార్థులతో, ఉపాధ్యాయులతో అనేక విషయాలలో సుదీర్ఘంగా కష్యప్ అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఎన్విరాల్‌మెంట్స్‌ను ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత వాతవారణంలో ఇంటర్నేషనల్ లాంగ్వేజ్ ఇంగ్లీష్ భాషాను ఇక్కడి కాకతీయ పాఠశాల విద్యార్థులు మాట్లాడే ప్రొనౌషేషన్ ఎంతగానో మనుసును ఆకట్టుకున్నదని, ఇక్కడి విద్యార్థులకు ఇంగ్లీష్ భాషపై చక్కటి పటుత్వం, పరిపక్వత వారిలో ఉందన్నారు. ఈ పాఠశాలలో తమ పిల్లలను చదివిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు కష్యప్ ధన్యావాదాలు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం పాఠశాల






యాజమాన్యానికి విద్యార్థుల పేరెంట్స్ సపోర్ట్‌గా నిలవాలని విద్యావేత్త కష్యప్ పిలుపునిచ్చారు. అనంతరం కాకతీయ విద్యాసంస్థల చైర్మన్ ఆవిర్నేని సుధాకర్‌రావు మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలోని నలుమూలాలలో ఉన్న గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు సిబిఎస్ఈ ఇంగ్లీష్ మీడియంలో రాణించాలని, వారు జాతీయంగా, అంతర్జాతీయంగా ఎదుగాలన్న ఆకాంక్షతో సిబిఎస్ఈని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో జమ్మికుంట పట్టణంలో శ్రీ కాకతీయ సిబిఎస్ఈ పాఠశాలను, అత్యున్నత ప్రమాణాలతో అందరి సహకారంతో నడుపుతామని ఈ కార్యక్రమంలో సుదాకర్ రావు తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు. విద్యార్థుల ఎదుగుదలకు ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల కృషి, వారి సహకారం విధిగా అవసరమని, ఈ విషయాన్ని పెద్ద మనస్సుతో తల్లిదండ్రులు అర్థం చేసుకుని, మా కృషికి మీ సహకారం తోడ్పాటు కావాలని చైర్మన్ సుధాకర్‌రావు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో వివిధ తరగతుల విద్యార్థినీ, విద్యార్థులు ప్రదర్శిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ప్రతి కార్యక్రమం ఆంగ్ల భాషలో ప్రదర్శించడం, తల్లిదండ్రులను, చూపరులను మంత్ర ముగ్దులను చేసాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# హుజూరాబాద వార్త



## కమలాపూర్ లో కిసాన్ టెక్ మొబైల్ యాప్ ఆవిష్కణ

*కమలాపూర్, ప్రభాత వార్త:*



రైతుల అవసరాల కోసం ప్రత్యేకంగా కిసాన్ టెక్ అనే మొబైల్ యాప్‌ను కమలాపూర్ మండలంలో ప్రారంభించారు. ఈ యాప్ ద్వారా రైతులు నాణ్యమైన వ్యవసాయ పరికరాలను, గడ్డి షీట్లు, చెట్లను కత్తిరించే యంత్రాలు, స్ప్రేయర్‌లు, పివిసి పైపులు, సీడ్ డ్రిల్లర్లు, నైలాన్ థ్రెడ్‌లను సరసమైన ధరలకు వారి ఇళ్లలో నుండి కొనుగోలు చేయడానికి అనుమతిస్తుంది. రైతులు ప్లే స్టోర్ నుండి కిసాన్ టెక్ మొబైల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు, అవసరమైన వ్యవసాయ పరికరాలను పొందవచ్చు. కిసాన్ టెక్ వ్యవస్థాపకుడు నాగుల ఓం ప్రకాష్ ఈ యాప్‌ను లాంచ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, తుమ్మల రఘుపతి, కార్తీక్, అనిల్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంజెపి పాఠశాల విద్యార్థుల క్షేత్ర పర్యటన

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*



హుజురాబాద్ పట్టణంలోని ఎంజెపి పాఠశాల విద్యార్థులు సోమవారం క్షేత్ర పర్యటనలో భాగంగా పట్టణ శివారులోని నాగార్జున డైరీ, నాగార్జున సీడ్ ప్రాసెసింగ్ యూనిట్ లను సందర్శించారు. ఈ సందర్భంగా వారికి డైరీ డైరెక్టర్ పి. గణేష్ రావు, ఏజిఎం సుధాకర్, మేనేజర్ శ్రీనివాస్ లు పిల్లలకు పాల పదార్థాలను తయారు చేసే విధానం, సీడ్ ప్రాసెసింగ్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుడు అకినపెల్లి ప్రవీణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## సగరుల అభివృద్ధికి కృషి చేయాలి

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

సగరులు ఐకమక్యంతో పని చేస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తూ ముందుకెళ్లాలని రాష్ట్ర సగర సంఘం అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర అన్నారు. హుజురాబాద్ పట్టణంలోని కేరళ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో సగర సంఘం ఎన్నికలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సగరులను ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని, సగరుల సమస్యలపై ప్రభుత్వాలపై పోరాటం చేసేందుకు ఐకమత్యంతో ముందుకెళ్లాలని సూచించారు. హుజురాబాద్ పట్టణంలోని కేరళ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నిర్వహించిన ఎన్నికలలో అధ్యక్షుడిగా దేవునూరి శ్రీనివాస్ సగర, ప్రధాన కార్యదర్శిగా కట్టరాజు సగర, కోశాధికారిగా కాటిపెల్లి కుమారస్వామి సగర గెలుపొందారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సగర సంఘం గౌరవ అధ్యక్షుడు ముత్యాల హరికిషన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరక్క, సత్యం సగర, రాష్ట్ర కోశాధికారి వడ్లకొండ కుమారస్వామి సగర, ఉపాధ్యక్షుడు నలుబాల భిక్షపతి సగర, కార్యనిర్వాహణ కార్యదర్శి కానిగంటి శ్రీనివాస్ సగర, మహిళా విభాగం అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి సగర, యువజన విభాగం అధ్యక్షుడు మర్క సురేష్, ప్రధాన కార్యదర్శి ఉప్పరి మహేందర్ సగర, హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కురుమళ్ళ కుమారస్వామి, రాష్ట్ర కమిటీ సభ్యులు బొడిపెల్లి కొటేశ్వర్ సగర, కుర్మిండ్ల రాజు సగర, నలుబాల మధు సగర, సీనియర్ నాయకులు ఏరుకొండ ప్రసాద్ సగర, నలుబాల మురళి సగర, దేవునూరి శ్రీనివాస్ సగర్, గుంటి శ్రీనివాస్ సగర, నలుబాల వేణు సగర తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభావంతులైన విద్యార్థులకు తోడ్పాటు

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- ఆర్చరీ క్రీడాకారుడికి కాంపౌండ్ బో అందజేత**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

జిల్లాలో క్రీడలకు సంబంధించి ప్రతిభావంతులైన విద్యార్థినీ, విద్యార్థులకు అవసరమైన తోడ్పాటు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ప్రతిభావంతుడైన ఆర్చరీ క్రీడాకారుడు ధీరజ్ రావుకు కాంపౌండ్ బో అందజేశారు. రామగుండం నగరానికి చెందిన ధీరజ్ రావు జాతీయ స్థాయి ఆర్చరీ పోటీలలో మంచి ప్రతిభ కనబరిచిన నేపథ్యంలో ఆర్చరీ తనకు కాంపౌండ్ బో కావాలని జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు చేసుకున్నాడు. విద్యార్థి దరఖాస్తు పరిశీలించిన కలెక్టర్ 4లక్షల 43వేల 300 రూపాయలను మంజూరు చేస్తూ విద్యార్థికి అవసరమైన కాంపౌండ్ బో కొనుగోలు చేసి నేడు పంపిణీ చేశారు. విద్యార్థి భవిష్యత్‌లో ఆర్చరీలో గొప్ప క్రీడాకారుణిగా ఎదగాలని, అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు, తోడ్పాటు జిల్లా యంత్రాంగం తరుపున అందిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి సురేష్, ఎస్‌జిఎఫ్ జిల్లా కార్యదర్శి కొమురోజు శ్రీనివాస్, పేట సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వి.సురేందర్, డి.రమేష్, ధీరజ్ రావు తల్లిదండ్రులు తదితరులున్నారు.



## మరో ఏడాది పాటు సింగరేణి సీఎండీగా బలరాం కొనసాగింపు

గోదావరిఖని, ప్రభాత వార్త:



మరో ఏడాది పాటు సింగరేణి లో ఐ ఆర్ ఎస్ అధికారి ఎన్. బలరామ్ ఉండనున్నారు. ఆయనకు కేంద్రం నుంచి సీఎండీగా పొడిగింపు లభించింది. వచ్చే 12 నెలల పాటు ఆయనే కొనసాగుతారు. అయితే బలరామ్ గత ఏడాది జనవరి 1 నుంచి సింగరేణి సీఎండీగా కొనసాగుతున్నారు. అతను గతంలో దాదాపు నాలుగు సంవత్సరాలు డైరెక్టర్‌గా పనిచేశాడు. అతని డిప్యుటేషన్ గడువు డిసెంబర్ 31తో ముగుస్తున్నందున రాష్ట్ర ప్రభుత్వం అతనిని పొడిగించాలని కేంద్రాన్ని అభ్యర్థించింది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఈ సిఫార్సును ఆమోదించింది.

## మోట్లపల్లి లో పౌర హక్కుల దినోత్సవం

ప్రభాతవార్త కాల్వ శ్రీరాంపూర్:



కాల్వ శ్రీరాంపూర్ మండలం మొట్లపల్లి గ్రామంలో సోమవారం డిప్యూటీ తాసిల్దార్ శంకర్ పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో కుల వివక్ష చూపరాదని అందరూ కలిసిమెలిసి ఉండాలని ఎవరైనా వివక్ష చూపుతే చట్టరీత్యా చర్య లు తీసుకుంటామని ఆయన తెలిపారు అందరూ ఐక్యంగా ఉండి గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఆర్ ఐ అజీమ్ ఎంపీఓ కిరణ్ కార్యదర్శి మహేందర్ రెడ్డి గ్రామ ప్రజలు బోల్లమల్ల శంకర్ బొమ్మల నవీన్ అరుణ్ రాంప్రసాద్ లతోపాటు ప్రజలు పాల్గొన్నారు .

## డిసెంబర్ 31 వేడుకలు శాంతి యుతంగా జరుపుకోవాలి

ప్రభాతవార్త కాల్వ శ్రీరాంపూర్ :



డిసెంబర్ 31 వేడుకలను మండల ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జరుపుకోవాలని స్థానిక ఎస్సై వెంకటేష్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్కెస్ట్రా ,డీజేలు ,మైకులు ఉపయోగించడం బాణాసంచా నిషేధం నిబంధనలు అధికమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ముఖ్యంగా యువతపై కేసు నమోదు అయితే భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాలు ఇతర దేశాలకు వెళ్ళుటకు వీసాలు లాంటివి ఇవ్వబడవని యువత గమనించాలని అన్నారు అదేవిధంగా ముందస్తుమండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు

## అబాకస్ విజేతలను అభినందించిన సాక్షి టి.వి.డైరెక్టర్

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



కరీంనగర్‌లో ఆదివారం విశ్వం ఎడ్యుటెక్ వారు నిర్వహించిన జోనల్ లెవెల్ అబాకస్ పోటీల్లో తమ ప్రతిభ కనబరిచి కన్సోలేషన్ బహుమతిని సాదించిన వేద వ్యాస విద్యార్థులను సాక్షి టీవీ డైరెక్టర్ కాల్వ రాజ ప్రసాద్ రెడ్డి కాల్వ వెంకటేశ్వర్ రెడ్డి సోమవారం అభినందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు విద్యా సంబంధిత అంశాలపై ప్రావీణ్యతను సాధించి గొప్పవారుగా ఎదగాలని, వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు గొప్ప పేరు తీసుకువచ్చి,ఉన్నత స్థానాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కన్సోలేషన్ బహుమతిని సాధించిన కనవేన మనిత్ కు మెమొంటో తో పాటు ఈ పోటీలో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జూపాక ఉమామహేశ్వర్, డైరెక్టర్ దివాకర్, ప్రిన్సిపల్ సదయ్య ,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసిన మండల విద్యాధికారి

చందుర్తి డిసెంబర్ 30 ప్రభాతవార్త



చందుర్తి మండలం సనుగుల ప్రాథమిక పాఠశాలను మండల విద్యాధికారి వినయ కుమార్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా విద్యార్థులకు మిడ్ లైన్ పరీక్షలు నిర్వహించి ఫలితాలను నమోదు చేయాలని ఆదేశించారు, పాఠశాల రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పరిశుభ్రంగా అందించాలని కోరారు, ప్రతి తరగతి నుండి ఇద్దరు విద్యార్థులను మధ్యాహ్న భోజన వారియర్స్ ని ఏర్పాటు చేసుకుని భోజన పరిశుభ్రతని రుచిని తెలుసుకునేలా బాద్యతలను ఇవ్వాలన్నారు. వంటగదులను, వంట సామాగ్రిని ప్రతిరోజు శుభ్రపరచుకునేలా చూడాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగమణి, హరిష్మ, మాదవి, నవ్యలు తదితరులు ఉన్నారు.

## దుబ్బ రాజన్న జాతరకు సంబంధించి వేలం

సారంగాపూర్ ప్రభాత వార్త :

మండలములోని పెంబట్లా కొనపూర్. గ్రామ దుబ్బ రాజేశ్వర స్వామి దేవస్థానము మహాశివరాత్రి జాతర సంబందించి వేలంలు నిర్వహించగా తలనీలాలు సేకరించుకుని హక్కు వేలమునకు 1,85,000 రాగా ఈ సంవత్సరమునకు 3,75,000, హెచ్చు పాట వచ్చినట్లు కొబ్బరి ముక్కలు సేకరించుకొను హక్కు వేలమునకు గత సంవత్సరము 185000/ రాగ, ఈ సంవత్సరమునకు రూ.. 2,02,000 రూపాయలు హెచ్చుపాట వచ్చినట్లు మిగతా వేళములు వాయిదా పడినట్లు మిగతా వేలం లు తర్వాత నిర్వహిస్తామని ఆలయ దేవాలయ కార్యనిర్వహణాధికారి వి అనూష, ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ పోరండ్ల శంకరయ్య తెలిపారు ఈ కార్యక్రమంలో పాట దారులతోపాటుగా పెంబట్ల గ్రామ విడిసి సభ్యులు, మాజి ధర్మకర్తలు, పెంబట్ల కోనాపూర్ పోచంపేట గ్రామాల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

# పెద్దపల్లి వార్త



## నాణ్యమైన బియ్యాన్ని రేషన్ ద్వారా అందించాలి

**- ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య**

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఆహార భద్రత కార్డు దారులకు రేషన్ ద్వారా ఇస్తున్న బియ్యం సరైన నాణ్యత ఉండటం లేదని, నూకలు, డస్ట్‌తో కూడి బియ్యం రావడం జరుగుతుందని, నాణ్యమైన బియ్యాన్ని ప్రజలకు సరఫరా చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య, నగర అధ్యక్ష, కార్యదర్శులు సాదుల శివ, ఆసాల నవీన్ డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆహార భద్రత కార్డుదారులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఇచ్చేదే దొడ్డు బియ్యం అంటే అందులో కూడా నాణ్యతపై దృష్టి పెట్టకపోవడం సివిల్ సప్లై, ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యమని పేర్కొన్నారు. జిల్లా సివిల్ సప్లై అధికారులు ప్రత్యేక నిఘా పెట్టడంతోపాటు బియ్యాన్ని సరఫరా చేసే ముందు పరిశీలన చేసి సరఫరా చేయాలని విజ్ఞప్తి చేశారు. మరోసారి ఇలా జరిగితే సివిల్ సప్లై కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు.

## నల్ల జెండాలతో హమాలీ కార్మికుల నిరసన

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని కూరగాయల మార్కెట్‌లో పని చేస్తున్న హమాలీల కూలీ రేట్లు పెంచాలని డిమాండ్ చేస్తూ నల్ల జెండాలతో హమాలీలు నల్ల జెండాలతో సోమవారం నిరసన వ్యక్తం చేశారు. అనంతరం హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఎం.ఎ.గౌస్ మాట్లాడుతూ 2017లో చేసిన ఒప్పందం ప్రకారం కూలీ రేట్లు 2019 వరకు చెల్లించేందుకు హోల్ సేల్ వ్యాపారులు ఒప్పందం చేసుకున్నారని, ఒప్పందం ముగిసిన వెంటనే మరల కూలీ రేట్లు పెంచేందుకు ఒప్పందం జరగాల్సి ఉండగా, కరోనా పేరుతో హోల్ సేల్ వ్యాపారులు వాయిదా వేశారని అన్నారు. ఐదు సంవత్సరాలు గడిచిన హమాలీలకు కూలీ రేట్లు పెంచడం లేదని, గత సంవత్సరం కూలీ రేట్లు పెంచాలని హోల్ సేల్ వ్యాపారులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింని, అయినా ఇప్పటి వరకు కూలీ రేట్లు పెంచకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని, ఇప్పటికైనా స్పందించి కూలీ రేట్లు పెంచాలని, లేకపోతే మరిన్ని ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు కండె లక్ష్మయ్య, గడ్డం రాంచందర్, గాలిపల్లి సతీష్, ఎండి.జానిమియా, కౌటం రవీందర్ తదితరులున్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

**- అదనపు కలెక్టర్ డి.వేణు**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా బెల్లంపల్లికి చెందిన టి.రమాదేవి, మంథని మండలం అడవీ నాగపల్లి గ్రామానికి చెందిన తోటపల్లి గుట్టయ్య, రామగిరి మండలం జల్లారం గ్రామానికి చెందిన లివ్ ఫర్ క్రైస్ట్ అనే సంస్థ నుంచి వారి సమస్యలపై దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు తదితరులున్నారు.



## వెంకటేశ్వర లేబర్ యూనియన్ అధ్యక్షునిగా ముద్దం కుమార్

చొప్పదండి ప్రభాతవార్త



మండల పరిధిలోని గుమ్లాపూర్ శ్రీ వెంకటేశ్వర లేబర్ యూనియన్ అధ్యక్షునిగా ముద్దం కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ మేరకు సోమవారం ఎన్నికలను నిర్వహించగా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షునిగా ముద్దం కుమార్ ఎన్నిక కాగా ఉపాధ్యక్షులుగా రామడుగు రాజయ్య ప్రధాన కార్యదర్శిగా దాసరి స్వామి సహాయ ప్రధాన కార్యదర్శిగా రామడుగు కనకయ్య కోశాధికారిగా బత్తుల వెంకటి ఏజెంట్గా బత్తులహరీష్ కోలపురి హరీష్ గౌరవ సభ్యులుగా భక్తుల లక్ష్మీనారాయణ ఎన్నికయ్యారు ఈ సందర్భంగా నూతన కార్యవర్గం మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు వారి ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు

## మండల స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్


చొప్పదండి ప్రభాతవార్త



విద్యార్థుల్లో ఆరోగ్యకరమైన పోటీని పెంపొందించి,సబ్జెక్ట్ నైపుణ్యాలను మెరుగుపరుచుకునేందుకై ప్రతి సంవత్సరం సోషల్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించే మండల స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ ను స్థానిక ఎమ్మార్సీ లో ఫోరం బాధ్యులు ముల్కల కుమార్,ఎం శ్రీనివాస్,ఆర్ శ్రీనివాస్,ఎస్ అంజయ్య, కనకయ్య,సావిత్రి,పుష్పలత లు నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాధికారి శ్రీనివాస్ దీక్షితులు ప్రశ్నా పత్రాన్ని ఆవిష్కరించి, ప్రథమ ద్వితీయ తృతీయ విజేతలు ప్రభుత్వ పాఠశాలల నుండి జి నవీన(జెడ్పిహెచ్ఎస్ రాగంపేట),ఎస్ సాత్విక్ (జడ్పీహెచ్ఎస్ బాయ్స్ చొప్పదండి),ఆర్ సిద్ధార్థ (జెడ్పి హెచ్ఎస్ గుమ్లాపూర్), రెసిడెన్షియల్ స్కూళ్ల నుండి ఆర్ శ్రావణి (కేజీబీవీ),ఎస్ శరణ్య (మోడల్ స్కూల్) లకు ప్రశంసా పత్రాలను అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులను భావిభారత సత్పౌరులుగా తీర్చిదిద్దడానికి, పౌరుల సామాజిక జీవన వికాసాని తోడ్పడి,భిన్నత్వంలో ఏకత్వాన్ని నెలకొల్పడంలో,దేశ ఐక్యతను సాధించి సమైక్యతను పరిరక్షించడంలో,ప్రజల మధ్య సోదర భావాన్ని పెంపొందించడంలో సాంఘిక శాస్త్రం కీలక పాత్ర పోషిస్తుందనీ,సోషల్ ఉపాధ్యాయుల పాత్ర అనితర సాధ్యమైందనీ, వెలకట్టలేనిదన్నారు.

## లంబాడి పల్లి గ్రామస్తులకు క్యాలెండర్ ల పంపిణీ

మల్యాల, ప్రభాతవార్త



మల్యాల మండలం లంబాడి పల్లి గ్రామానికి చెందిన మిల్కూరి మల్లారెడ్డి స్వయాన రూపొందించిన 20 25 సంవత్సర క్యాలెండర్ ను సోమవారం గ్రామస్తుల సమక్షంలో ఆవిష్కరించి పలువురికి పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి చెందిన ప్రతి కుటుంబానికి కొత్త సంవత్సర క్యాలెండర్ అందించాలని సంకల్పంతో క్యాలెండర్ ముద్రించి నట్లు , వీటిని గ్రామస్తులందరికీ అందజేస్తామన్నారు, కార్యక్రమంలో రైతు మిత్ర సంఘం అధ్యక్షులు మరాటి శీను, యూట్యూబ్ ఫేమ్ అంజి, వికలాంగుల సంఘం అధ్యక్షులు ఎడిపల్లి శీను, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు మల్లయ్య తోపాటు పలువురు యువకులు పాల్గొన్నారు

## ప్రసాద తయారీ యంత్రానికి విరాళం అందించిన భక్తుడు

మల్యాల, ప్రభాతవార్త



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో లడ్డు పులిహోర తయారీ యంత్రానికి ఓ భక్తుడు ఒక లక్ష యాభై వేల రూపాయలు విరాళం అందించాడు, ఈ మేరకు బోయిన్పల్లి మండలం వరద వెల్లి గ్రామానికి చెందిన పీచర శ్రీహర్ష తన కుటుంబ సభ్యులైన ఐశ్వర్య, రాజ్యలక్ష్మి, ఇరావతి లు సోమవారం కొండగట్టు కొండగట్టు అంజన్న ఆలయానికి వచ్చి శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు, ఈ సందర్భంగా ఆలయంలో లడ్డు పులిహోర ప్రసాద తయారీ యంత్రం నిమిత్తం విరాళాన్ని అధికారులకి అందించారు, ఆలయ అర్చకులు అధికారులు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు జరిగిన అనంతరం శ్రీ స్వామివారి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు, ఆలయ ఇన్స్పెక్టర్లు రాజేందర్ రెడ్డి ధర్మేందర్ పాల్గొన్నారు

## సీఎంకప్ రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

చొప్పదండి ప్రభాతవార్త



ఈనెల 31 వ తేదీ నుండి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్ర సిఎం కప్ నెట్ బాల్ (సీనియర్స్) టోర్నమెంట్ లో పాల్గొనే కరీంనగర్ జిల్లా జట్టుకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) చొప్పదండి విద్యార్థులు . కృష్ణ (8 వ తరగతి), గి. తరుణ్ కుమార్ (ఎనిమిదవ తరగతి) ఎంపికైనారని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కొమురోజు కృష్ణ తెలిపారు. ఈనెల 18వ తేదీన కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో జరిగిన జిల్లాస్థాయి ఎంపిక పోటీలలో పాల్గొని చక్కటి ప్రతిభ కనబరిచి జిల్లా జట్టుకు ఎంపిక కావడం జరిగింది. సిఎం కప్ రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీలో పాల్గొనే విద్యార్థులను , వీరి కి శిక్షణ ఇచ్చిన పాఠశాల వ్యాయామ విద్య ఉపాధ్యాయుడు కే. కృష్ణను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి అభినందిస్తూ రాష్ట్రస్థాయి పోటీలో రాణించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా పాఠశాల ఉపాధ్యాయులు ,విద్యార్థులు క్రీడాకారులను అభినందించారు.

## మాదక ద్రవ్యాలతో భవిష్యత్ అందకారం

గంగాధర ప్రభాతవార్త

యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దని కరీంనగర్ రూరల్ ఎక్సైజ్ ఎస్ ఐ విజయభాస్కర్ సూచించారు. మంగళవారం గంగాధర మండలం గర్షకుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మత్తు పదార్థాల పైన నిర్వ హించిన అవగాహనా సదస్సులో మాట్లాడుతూ మత్తు పదార్థాల వలన విద్యార్థుల భవిష్యత్తు అందకారమయం అవుతుందని,జీవితంలో నిప్రయోజ కులుగా మిగిలిపోతారని విద్యార్థుల కు వివరించి వారి భవిష్యత్తు కాపాడు కోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ సూచన మేరకు పాఠశాలలో కాన్షియ స్నెస్ క్లబ్ ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు ఎక్సైజ్ సిబ్బంది ,అశోక్ ,రమాదేవి పాల్గొన్నారు



# చొప్పదండి వార్త



## న్యూ ఇయర్ వేడుకల్లో అలజడి సృష్టిస్తే కేసులు తప్పవు

....మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్



**మల్యాల, ప్రభాతవార్త** మండల ప్రజలు న్యూ ఇయర్ వేడుకల ను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని, వేడుకల సందర్భంగా డిసెంబర్ 31 రాత్రి రోడ్డుపై కేకు కట్ చేయడం, గుంపులు గుంపులుగా రోడ్లపై తిరగడం, మద్యం తాగి వాహనాలు నడపడం, త్రిబుల్ రైడింగ్ డిజే సౌండ్ వంటివి నిషేధమని, కేకలు వేస్తూ అలజడికి పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని మల్యాల ఎస్సై నరేష్ కుమార్ హెచ్చరించారు, మండల వ్యాప్తంగా 31 రాత్రి స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు నిర్వహిస్తామని పట్టుబడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయడం జరుగుతుందని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వేడుకలు జరుపుకోవాలని ఆయన కోరారు

## నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు..

ఎస్సై గొల్లపల్లి అనూష

**చొప్పదండి ప్రభాతవార్త** ప్రభాకర్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠినచర్యలు తప్పవని ఎస్సై గొల్లపల్లి అనూష హెచ్చరించారు ఈ మేరకు డిసెంబర్ 31న ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పనులకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని అన్నారు రాత్రి వేళల్లో స్ట్రీట్ లైట్లు పగలగొట్టడం రోడ్లమీద కేకులు కట్ చేయడం కేకలు వేయడం బైకుల సైలెన్సర్లు తీసేసి శబ్ద కాలుష్యం చేయడం ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడిన మద్యం సేవించి వాహనాలను నడిపిన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు చొప్పదండి పట్టణంతోపాటు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో పోలీసు బృందాలు గస్తీ తిరుగుతాయని తెలిపారు అనుమతి లేని సభలు సమావేశాలు నిర్వహించవద్దని తెలిపారు శాంతియుత వాతావరణం లో సెలబ్రేషన్ జరుపుకోవాలని సూచించారు నిబంధనలను ఉల్లంఘిస్తే మాత్రం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు

## సి యం కప్ రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలకు గంగాధర మోడల్ స్కూల్ విద్యార్థినిలు

గంగాధర.. ప్రభాత వార్త



గంగాధర మండలకేంద్రం లోని మోడల్ స్కూల్ విద్యార్థినిలు శ్రీ హర్షిని. సాహితీ. జీ అర్చన.సి యం కప్ రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీలకు ఎంపికైనట్లు పిజికల్ డైరెక్టర్ నాగార్జున తెలిపారు ఈ నెల 30నుండి జనవరి 2వరకు వరంగల్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు గంగాధర మోడల్ స్కూల్ విద్యార్థినిలు ఎంపిక కావడం పట్ల ప్రధానోపాధ్యాయురాలు పద్మ ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందించారు

## శబరిమల కు బయలుదేరిన అయ్యప్ప స్వాములు

గంగాధర.. ప్రభాత వార్త

గంగాధర కేంద్రం లోని మధురానగర్ లో ని అయ్యప్ప స్వాములు కార్తీక మాసంలోఅయ్యప్ప మాల ధరించి నిష్టగామండలం దీక్ష పునుకొని అ శభారిమళ అయ్యప్ప స్వామిదర్శనం కోసం ఇరుముడి తోబయలుదేరిన అయ్యప్ప స్వాములు ఈ కార్యక్రమం లో అయ్యప్ప గురు స్వామి ప్రసాద్ స్వామి జీ కె శ్రీనివాస్ రావు గురు స్వామి అయ్యప్ప స్వాములు భక్తులు పాల్గొన్నారు

# అంతరించిపోతున్న బిసి కుల చేతి వృత్తులకు చేయూత నివ్వాలి

## - రాష్ట్ర సంఘం గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్రంలో బిసి కులాలకు చెందిన కులచేతి వృత్తులు రోజురోజుకు అంతరించి పోతున్నందున బిసి కులాల జీవనోపాధి చాల కష్టంగా మారుతుందని, బిసి కులాల సంక్షేమం కొరకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని కులాలవారికి ఆర్థిక కార్పొరేషన్లు ఏర్పాటు చేసి, అట్టి కార్పొరేషన్లకు తగిన నిధులు కేటాయించాలని సోమవారం వేములవాడ ఉత్తర తెలంగాణ బీసీ సాధికారిత సంఘం కార్యాలయంలో జరిగిన ముఖ్యుల సమావేశంలో రాష్ట్ర సంఘం గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య పభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసి ల సంక్షేమం కొరకు గత ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను యధావిధిగా కొనసాగిస్తూ, ఇటీవల బిసి కమీషన్ జిల్లాల వారీగా పర్యటించిన సందర్భంగా బిసి సంఘాల వారు ఇచ్చిన వినతి పత్రాలను పరిశీలించి వాటన్నింటిని పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం రాజన్న సిరిసిల్లా జిల్లా బిసి సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ మాట్లాడుతూ..... బిసిలు రాజ్యాధికారం దిశగా ముందుకు సాగాలని, బిసిలు సీట్లు అడిగే స్థాయి నుండి సీట్లు ఇచ్చే స్థాయికి ఎదుగాలని అన్నారు. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బిసిలకు చేసిన వాగ్దానాలను అమలు చేయాలని రాష్ట్ర జనాభాలో 50 శాతం పైబడిన బిసి కులాలను విస్మరించవద్దని, బిసి జనాభా ప్రాతిపదికపై రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని ఉద్దేశించి అన్నారు. బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తానన్న విషయంలో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని, స్పష్టత ఇచ్చిన తదుపరి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో తూపుకారి సత్తయ్య, పట్టణ బిసి సాధికారిత సంఘం అధ్యక్షులు, ఇల్లందుల వెంకటేష్, బిసి సాధికారిత సంఘం ప్రధాన కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

# రూ.13.75లక్షల విలువగల 6ఎల్ఓసి చెక్కుల మంజూరు

## - మంజూరు చేయించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ నియోజక వర్గ పరిధిలోని పేద అనారోగ్య బాధితులకు ప్రభుత్వ పరంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అండగా నిలుస్తున్నారు. వేములవాడ నియోజక వర్గ పరిధిలో అనారోగ్య సమస్యలతో బాధ పడుతూ అత్యవసర చికిత్స కోసం ప్రభుత్వ పరంగా సహాయం అందించాలని పలువురు నిరుపేద కుటుంబాల లబ్ధిదారులు కోరగా, వెంటనే స్పందించిన వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రభుత్వ పరంగా ఒకే రోజు 13.75లక్షల విలువజేసే 6 ఎల్ఓసి చెక్కులు మంజూరు చేయించారు. ఇందులో వేములవాడ పట్టణానికి చెందిన పి.సంతోష్‌కు 3లక్షలు, పి.పోచవ్వకు 3లక్షలు, జి.రాజయ్యకు 1.75లక్షలు, కొనరావుపేట మండల కేంద్రానికి చెందిన వి.శ్రీనివాస్‌కు 2.5లక్షలు, తంగళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన పి.కృష్ణకు లక్ష, తాడూరుకు చెందిన బి.శిరీషకు 2.5లక్షల రూపాయలు మంజూరు అయ్యాయి. తమ ఆర్థిక పరిస్థితి దృష్టిలో పెట్టుకొని వైద్య ఖర్చులకు ప్రభుత ్వ పరం సిఎంఆర్ఎఫ్ ద్వారా చెక్కులు మంజూరు చేయించిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు ఈ సందర్భంగా బాధితులు, వారి కుటుంబాలు కృతజ్ఞతలు తెలిపారు.

# సోషల్ టాలెంట్ టెస్ట్

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండల సోషల్ ఫోరం ఆధ్వర్యంలో స్థానిక జడ్పిహెచ్ఎస్‌లో మండల స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. పోటీల్లో మండల స్థాయిలో ఎ.సాయితేజ ప్రథమ స్థానం, ఆర్.హర్షవర్ధన్ రెడ్డి ద్వితీయ స్థానం, కె.గాయత్రి తృతీయ స్థానంలో నిలిచారు. అదేవిధంగా రెసిడెన్షియల్ కేటగిరిలో మండల స్థాయి ప్రథమ స్థానంలో జె.సంజన, ద్వితీయ స్థానంలో ఐ.ప్రణిత, తృతీయ స్థానంలో పి.అఖిల విజయం సాధించి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. మండల విద్యాధికారి మురళీ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కొనరావుపేట జడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు ఎ.రాజేశం, జిల్లా సోషల్ ఫోరం అధ్యక్షుడు రెడ్డి రవి, మండల సోషల్ ఫోరం అధ్యక్షులు చిరంజీవి, జనరల్ సెక్రటరీ విష్ణు తదితరులున్నారు.

# అభివృద్ధి పనులకు నిధులు విడుదల

కొనరావుపేట, ప్రభాతవార్త.

వేములవాడ నియోజక వర్గ పరిధిలోని కొనరావుపేట మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా మహాత్మ గాంధీ జ4ఆతీయ ఉపాధి హామీ పథకం కింద అభివృద్ధి పనులకు నిధులు విడుదల అయ్యాయని మండల కాంగ్రెస అధ్యక్షులు ఫిరోజ్ పాషా ఒక ప్రకటనలో తెలిపారు. నూతనంగా నిర్మించబోయే సిసి రోడ్లు, సైడ్ డ్రైన్‌ల నిర్మాణానికి 3కోట్ల 27లక్షల ఇజిఎస్ నిధులు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నిధుల మంజూరుకు కృషి చేయడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# చిన్ననాటి మిత్రులతో జ్ఞాపకాలు పంచుకున్న చెన్నమనేని వెంకటేశ్వర్ రావు

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలం నాగారం గ్రామంలో గ్రామస్తులు, చిన్న నాటి మిత్రులను చెన్నమనేని వెంకటేశ్వర్ రావు సోమవారం కలిశారు. ఈ సందర్భంగా గత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆనందంగా వారితో గడిపారు. ఆయన వెంట మాజీ జడ్పిటిసి చెన్నమనేని శ్రీకుమార్ రావు, గ్రామస్తులు, ప్రొఫెసర్ రాజగోపాల్ తదితరులున్నారు. అనంతరం నాగారం కోదండ రామస్వామి ఆలయాన్ని దర్శించుకొని మక్కులు తీర్చుకున్నారు. ఆయన వెంట అర్చకులు శ్రీనివాస చారి, ఆలయ కమిటీ సభ్యులున్నారు.

# నేషనల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కొల్లూరి శ్రీనివాస్ కు ఘన సన్మానం

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



ఎన్యూజేఐ నేషనల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా రాజన్న సిరిసిల్ల జిల్లా టీఏస్టేయూ జిల్లా అధ్యక్షులు కొల్లూరి శ్రీనివాస్ గుప్తా ఆదివారం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా 27వ వార్డు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, కాంగ్రెస్ బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు రాములు గౌడ్, పట్టణ ఉపాధ్యక్షుడు నెరేళ్ల శ్రీధర్ గౌడ్, కాంగ్రెస్ పట్టణ కార్యదర్శి పోతుగంటి వెంకటేష్ లు శాలువాతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. అలాగే విశ్వహిందూ పరిషత్ నాయకుడు గడప కిషోర్ రావు కొల్లూరి శ్రీనివాస్ ను మర్యాద పూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్యూజేఐ నేషనల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా కొల్లూరి శ్రీనివాస్ గుప్తా ఎన్నిక కావడం హర్షణీయమని కొనియాడారు. ఇలాంటి ఉన్నత పదవులు మరెన్నో వరించాలని ఆకాంక్షించారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కోసం మరింత పట్టుదలతో పని చేయాలని కోరుకున్నారు. అనంతరం వారికి కొల్లూరి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పబ్బ శ్రీనివాస్ గౌడ్, అంబాటి చంద్ర శేఖర్, అన్నారం సాగర్, విక్రమ్, వంశీలు ఉన్నారు.

# విద్యార్థుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఎస్ఎఫ్ఐ ముందుకు

## - మల్లారపు ప్రశాంత్

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



విద్యార్థుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఎస్ఎఫ్ఐ ముందుకు సాగుతుందని మల్లారపు ప్రశాంత్ తెలిపారు. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వేములవాడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షుడు సామల భరత్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ.... ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం దేశంలో నెంబర్ వన్ గా ఉందని, విద్యార్థుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు.

# సబ్ కోర్ట్ ఏజిపిగా బొడ్డు ప్రశాంత్

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:




వేములవాడ సబ్ కోర్ట్ (అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్) ఏజీపీగా వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామానికి చెందిన న్యాయవాది బొడ్డు ప్రశాంత్ కుమార్ ను నియమిస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా బొడ్డు ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ... ప్రభుత్వం నాపై ఉంచిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తూ, ప్రభుత్వానికి కక్షిదారులకు మెరుగైన సేవలందిస్తానని తెలిపారు. ఏజీపీ నియామకానికి సహకరించిన ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బొడ్డు ప్రశాంత్ కు బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం, న్యాయవాదులు శుభాకాంక్షలు తెలిపారు.

# తండ్రి మందలించడంతో ఉరివేసుకొని విద్యార్థి ఆత్మహత్య

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

తండ్రి మందలించడంతో కుమారుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొండిల్ల సాయి అవినాష్ (20) మందమర్రిలోని అమ్మమ్మ ఇంట్లో ఉంటూ మంచిర్యాల ప్రభుత్వ కాలేజీలో ఐటిఐ చదువుతున్నాడని, ఆదివారం పోతనకాలనీలోని క్వార్టర్ నెంబర్ 452, బ్లాక్ నెంబర్ 33లో నివాసముండే తన తండ్రి వద్దకు వచ్చాడని తెలిపారు. రాత్రి పదిన్నర గంటల సమయంలో బయటకు వెళ్తానని తండ్రికి చెప్పగా వద్దనడంతో అలిగి బాల్కానీ రూమ్‌లోకి వెళ్లి పడుకున్నాడని, ఉదయం బాల్కనీ డోర్ కొట్టగా ఎంతకు తీయకపోవడంతో పక్కనే ఉన్న బాల్కానీ కిటికిలో నుంచి చూడగా బెడ్ సీట్‌తో ఇనుప పైప్‌కు ఉరివేసుకొని వేలాడుతూ కనిపించాడని తెలిపారు. మృతుని తండ్రి వెంటనే చాకుతో బెడ్ సీట్‌ను కట్ చేసి కొడుకును సింగరేణి ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారని చెప్పారు. మృతదేహాన్ని గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టు మార్టం నిమిత్తం తరలించారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# నూతన సంవత్సర వేడుకల్లో హద్దు మీరి ప్రవరిస్తే చర్యలు తప్పవు

**- ప్రశాంతంగా వేడుకలు జరుపుకోవాలి**

**- ముత్తారం ఎస్ఐ గోపతి నరేష్**

ముత్తారం, ప్రభాతవార్త.



నూతన సంవత్సర వేడుకల్లో మండలంలో ఎవరైనా హద్దు మీరి ప్రవరిస్తే చర్యలు తప్పవని ముత్తారం ఎస్ఐ గోపతి నరేష్ హెచ్చరించారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మండల ప్రజలకు ఎస్ఐ ఒక ప్రకటనలో సూచనలు, హెచ్చరికలు చేశారు. మండలంలో డిజెలు, ఎక్కువ శబ్దాన్ని ఇచ్చే సౌండ్ సిస్టంను వినియోగించరాదని, మద్యం సేవించి రోడ్లపై ర్యాష్ డ్రైవింగ్, రాంగ్ రూట్, త్రిబుల్ డ్రైవింగ్ చేస్తూ వాహనాలు నడపవద్దని, ఒకవేళ పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాత్రి వేళ కేకలు వేస్తూ వాహనాలపై తిరుగుతూ గుంపులు, గుంపులుగా చేరి నడిరోడ్డుపై కేకులు కోసి అల్లర్లు, గొడవలకు, బెదిరింపులకు పాల్పడరాదని అన్నారు. అన్ని ప్రాంతాల్లో పెట్రోలింగ్, విసిబుల్ పోలీసింగ్, వాహనాల తనిఖీలు, స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్‌లు ముమ్మరంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మద్యం సేవించి అల్లర్లకు పాల్పడటం, ద్విచక్ర వాహనంకు సైలెన్సర్ తీసేసి అధిక శబ్దాలతో హంగామా సృష్టించడం, బాణ సంచా కాల్చడం వంటి వాటి వలన ప్రశాంతతకు భంగం కలిగి ప్రజలకు ఇబ్బందులు ఏర్పడుతాయని, ఇలాంటి వాటికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినా, ఈవ్ టీజింగ్‌కు పాల్పడిన చట్ట రిత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, తల్లిదండ్రులు ఈ విషయాలను గమనించి పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంతంగా వేడుకలు జరుపుకోవాలని సూచించారు.

## కాజిపల్లిని సర్వారంలో విలీనం చేయవద్దు

**- అదనపు కలెక్టర్‌కు గ్రామస్తుల వినతి**

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలంలో నూతన గ్రామ పంచాయతీగా ఏర్పడనున్న సర్వారం పంచాయతీలో కాజిపల్లి గ్రామాన్ని విలీనం చేయవద్దని గ్రామస్తులు కోరారు. ఈ మేరకు సోమవారం అదనపు కలెక్టర్ వేణుకు గ్రామస్తులు వినతి పత్రాన్ని సమర్పించారు. లక్కారం గ్రామ పంచాయతీలో ఉన్న కాజిపల్లి గ్రామాన్ని నూతనంగా పంచాయతీ ఏర్పడనున్న సర్వారంలో విలీనం చేస్తే గ్రామాలకు ఇబ్బందులు ఎదురవుతాయని తెలిపారు. కాజిపల్లికి లక్కారం నుంచి అరకిలోమీటర్ దూరం ఉండగా, అదే సర్వారంకు మూడు కిలోమీటర్ల దూరం ఉందని, దీని కారణంగా ప్రజల అవసరాల నిమిత్తం వెళ్లే క్రమంలో దూర భారం పెరిగి సమస్యలు ఉత్పన్నమవుతాయని తెలిపారు. సర్వారం పంచాయతీలో విలీనం చేసే ప్రక్రియకు గ్రామస్తులు పూర్తిగా వ్యతిరేకించడం జరుగుతుందని, దీన్ని దృష్టిలో పెట్టుకొని లక్కారం పంచాయతీలో కాజిపల్లిని కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి, కుమార్, అబ్బు కార్తీక్ రెడ్డి, జంగా మోహన్ రెడ్డి తదితరులున్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించాలి

**-కళాశాల సందర్శనలో**

**జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి బి. నారాయణ**

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను జగిత్యాల జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి బి నారాయణ సోమవారం రోజున అకస్మిక తనిఖీ చేశారు. సందర్శనలో భాగంగా అధ్యాపకుల సమావేశం ఏర్పాటు చేసి కళాశాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు. అధ్యాపకులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థుల హాజరు శాతం పెంచే విధంగా చూడాలని వారు వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించే దిశగా ప్రతి లెక్చరర్ కృషి చేయాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, కళాశాలకు క్రమం తప్పకుండా హాజరై అధ్యాపకుల ఆదేశాల మేరకు ప్రణాళికాబద్ధంగా భయం లేకుండా చదివి ఉత్తమ ఫలితాలు సాధించి ఉత్తీర్ణత శాతం పెంచి తల్లిదండ్రులతో పాటు కళాశాలకు మంచి పేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె.వేణు, అధ్యాపకులు జైపాల్ రెడ్డి, ప్రమోద్ కుమార్, బాలకృష్ణారెడ్డి, జయశీల, అనిల్ కుమార్, తిరుపతి, సుమన్, భాస్కర్, ప్రవీణ్, దీక్షిత, ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళా మృతి నివాళులు అర్పించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

సారంగపూర్ ప్రభాత వార్త:



సారంగాపూర్ మండలంలోని అర్పపల్లి గ్రామానికి చెందిన పెద్ది సుమ లత అనారోగ్యంతో సోమవారం మరణించగా విషయం తెలుసుకున్న మాజీ మంత్రి వర్యులు పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించి అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

## ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్‌లో శ్రీ చైతన్య విద్యార్థులు ఉత్తమ ప్రతిభ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలోని కేంద్రం లోని జగిత్యాలలో శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ మొదటి లెవెల్ లో ఉత్తమ ప్రతిభను కనబరిచారని సత్తా చాటినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సదుల మాధురి తెలిపారు. విద్యార్థుల్లోని ప్రతిభని వెలికి తీయడానికి ఇటువంటి టాలెంట్ పరీక్షలు ఎంతగానో ఉపయోగపడుతాయని తెలిపారు. అకాడమిక్ డీన్ నరేష్ మాట్లాడుతూ ఐ న టి ఎస్ ఓ లో మూడు నుండి పదవ తరగతి విద్యార్థులు గణితం లో 38 మంది సైన్స్‌లో 52 మంది జీకే లో 17 మంది , ఆంగ్లం లో 43మంది రీజనింగ్ లో 15 మంది మొత్తంగా 165 మంది ఫిబ్రవరి 2 న జరగబోయే రెండొవ లెవెల్ కి ఎంపికయ్యారని తెలిపారు .ఈ కార్యాక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్ ,డైరెక్టర్ మల్లంపాటి శ్రీవిద్య,డిజిఎం చేతన్,ఏజిఎం రాజు , డిఎసి సదాశివ రెడ్డి ,అకాడమిక్ డీన్ నరేష్, ఇంచార్జ్ ఎం.అంజలి, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

మంథని వార్త

## మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం తెలిపిన ఐఎన్‌టియుసి, కాంగ్రెస్ నాయకులు

రామగిరి ప్రభాతవార్త:



మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు అని ఐ ఎన్ టి యు సి బ్రాంచ్ సెక్రటరీ బెల్లం శ్రీనివాస్ అన్నారు. సోమవారం సెంటినరీ కాలనీ లోని ఆర్జీ 3 జిఎం కార్యాలయం ఆవరణలో బెల్లం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇటీవల మృతిచెందిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాప కార్యక్రమం ఏర్పాటు చేశారు.వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఐ ఎన్ టి యు సి ఆర్ జి త్రీ, ఏపీ ఏ బ్రాంచ్ సెక్రటరీ బెల్లం శ్రీనివాస్ మాట్లాడుతూ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతితో దేశం ఒక మహా నాయకుడిని కోల్పోయిందని అన్నారు. ఆర్థిక శాస్త్రవేత్తగా ప్రస్థానం ప్రారంభించి,1991లో ఆర్థిక సంస్కరణల ద్వారా దేశ ఆర్థిక వ్యూహాన్ని మారుస్తూ, దేశాన్ని గ్లోబల్ మార్కెట్‌లోకి చేర్చడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు.ఐఎంఎఫ్, రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ వంటి అంతర్జాతీయ స్థాయి బాధ్యతలను నిర్వహించిన అనంతరం, కేంద్ర ఆర్థిక మంత్రి,10 సంవత్సరాలు ప్రధానమంత్రిగా పని చేశారని,ఏ బాధ్యత నిర్వహించినా ప్రతి చోటా తనదైన ముద్ర కనబరిచారని అన్నారు.ప్రధానమంత్రిగా తెలంగాణను ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేసి తెలంగాణ ప్రజల కలను సాకారం చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి,ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ ఎం రామచంద్రారెడ్డి, కాంగ్రెస్ నాయకులు వనం రాంచందర్ రావు,రొడ్డ బాపన్న, ఎల్లె రామ్మూర్తి ,తీగల సమ్మయ్య,కాటం సత్యం,కార్మిక సంఘాల నాయకులు,జిఎం ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఓడేడులో పౌర హక్కుల దినోత్సవం

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం ఓడేడు గ్రామంలో పౌర హక్కుల దినోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో అధికారులు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశానికి ముఖ్య అతిథిగా ఎంపిడిఓ సురేష్ హాజరై మాట్లాడుతూ గ్రామాల్లో దళితుల పట్ల ఎవరూ చిన్న చూపు చూడరాదని, వివక్ష చూపితే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. దళితులను ఆలయాల్లోకి రానివ్వకపోవడం, రెండు గ్లాసుల విధానం పాటించడం, అంటరానివారిగా చూడటం నేరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజబాబు, పోలీసు సిబ్బంది, గ్రామస్తులు తదితరులున్నారు.

## చిన్నాపూర్ చందయ్యాపల్లెను ఎంపిటిసిగా ఏర్పాటు చేయాలి

ప్రజావాణిలో కలెక్టర్ కు ప్రజల వినతి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా బుగ్గారం మండలంలోని చిన్నాపూర్ చందయ్యాపల్లె గ్రామాలను కలిపి ప్రత్యేక ఎంపిటిసి గా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ను రెండు గ్రామాల ప్రజలు కోరారు.ఈ మేరకు సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు వినతిపత్రం సమర్పించారు.ప్రస్తుతం చిన్నపూర్, చందయ్యాపల్లె, బుగ్గరాం మూడు గ్రామాలు కలిపి బుగ్గారం ఎంపిటిసి(మండల ప్రాదేశిక నియోజకవర్గం) గా ఉన్నది.అయితే బుగ్గారం మండల కేంద్రంగా ఏర్పడడంతో పాటు జనాభా పెరుగడంతో పాటు మూడు కిలోమీటర్ల దూరం ఉన్న దృష్ట్యా చిన్నాపూర్, చందయ్యాపల్లె గ్రామాలను కలిపి నూతనంగా ఎంపిటిసి ఏర్పాటు చేసినట్లయితే ప్రజలకు ప్రభుత్వ సేవలు అందుబాటులో ఉంటాయాని ప్రభుత్వానికి జిల్లా కలెక్టర్ ధ్వారా ప్రజలు విజ్ఞప్తి చేశారు.చిన్నాపూర్ చందయ్యాపల్లె గ్రామాలను బుగ్గారం ఎంపిటిసి పరిధి నుండి విడదీసి ప్రత్యేక ఎంపిటిసిగా ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు చిన్నాపూర్, చందయ్యాపల్లె గ్రామాల ప్రజలు ఇటీవలే కలిసి వినతిపత్రం సమర్పించగా స్పందించిన లక్ష్మణ్ కుమార్ ఉన్నతాధికారులకు ఈ విషయాన్ని తెలియజేసి తగు చర్యలు తీసుకోవాలని అదేశించారని ప్రజలు తెలిపారు.

## నేడు సూరారంలో పౌరహక్కుల దినోత్సవం

ఎండపల్లి ప్రభాతవార్త:

మండలం లోని సూరారం గ్రామంలో మంగళవారం మధ్యాహ్నం షెడ్యూల్ కులాల కాలనిలో పౌర హక్కుల దినోత్సవ సమావేశం నిర్వహించ బడుతుందని ఎండపల్లి మండల తహశీల్దార్ కడార్ల రవికాంత్ అంతర్జాల సమూహ వేదికగా విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు షెడ్యూల్ కులములు, తెగల వారిపై అంటరానితనం నిర్మూలనకై,రాజ్యాంగం పౌరులకు కల్పించిన హక్కులపై అవగాహన కల్పిస్తూ,మండల స్థాయి అధికారులు, ప్రతి మాసము చివరి రోజున అధికారులు నిర్దేశించిన గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహిస్తున్న విషయం విదితమే

## సోమావతి అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు

గొల్లపల్లి , ప్రభాతవార్త :



సోమావతి అమావాస్య సందర్భంగా గొల్లపల్లి మండలం లోని శివాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.మండలం లోని చిల్వాకోడూర్ శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి ఆలయం, రాపల్లి శ్రీ రాజ రాజేశ్వర ఆలయం ,ఇస్రాజ్పల్లి త్రికుటాలయం లో స్వామివారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం రుద్రాభిషేకం నిర్వహించారు. త్రికూటాలయంలో లక్ష్మీదేవి సమేత అశ్వద్ధ నారాయణ వృక్షాన్ని నాటారు.ఈ అమావాస్య వేళ చెట్లను నాటడం వల్ల అదృష్టం మరింత పెరిగే అవకాశం ఉందనీ.మొక్కలను నాటడం వల్ల దేవతలు, పూర్వీకుల అనుగ్రహం లభిస్తుందని ఈ అమావాస్య కాలంలో అశ్వత్థ, వేప, అరటి, మర్రి, తులసి, ఉసిరి చెట్లను నాటడం శ్రేయస్కరం అన్నారు.ఈ కార్యక్రమాలలో అర్చకులు గణేష్ శర్మ, లక్ష్మణ స్వామి బాలస్వామి, లక్ష్మణస్వామి,మాధవి ఆలయ అర్చకులు గుగ్గిళ్ళ రఘునందన చారి భక్తులు, మహిళలు పాల్గొన్నారు

## వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంబరాలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



దేశవ్యాప్తంగా సీనియర్ వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులను ఆర్గనైజింగ్ చైర్మన్ విక్రమ్ సింగ్ ఆధ్వర్యంలో నియామకం చేశారు. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులుగా సీనియర్ వాలీబాల్ క్రీడాకారుడు అర్జున్ అవార్డు గ్రహీత రవికాంత్ రెడ్డి ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా గొల్లపల్లి మండల కేంద్రంలో జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గురిజెల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో గొల్లపెల్లి మండల కేంద్రంలోనీ పాఠశాల మైదానం లో టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో వాలీబాల్ క్రీడాకారులు పాల్గొన్నారు

## నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

**-ఎస్సై చిర్ర సతీష్**

గొల్లపల్లి, ప్రభాతవార్త :




ప్రశాంతమైన వాతావరణంలో ప్రజలు నూతన సంవత్సర వేడుకలను జరుపుకోవాలని ఎస్సై చిర్ర సతీష్ అన్నారు. మద్యం తాగి బండి నడిపి ప్రమాదాల గురికావద్దని సూచించారు రోడ్లపై కేక్ కటింగ్ మద్యం సేవించడం వంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడవద్దని హెచ్చరించారు రోడ్లు బహిరంగ ప్రదేశాలలో డీజేలు సౌండ్ సిస్టం లు వినియోగిస్తూ ఇతరులకు ఇబ్బంది కలిగిస్తే చట్ట పరంగా చర్యలు తీసుకుంటామన్నారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చర్యలు తప్పవన్నారు.మద్యం మత్తులో వాహనాలు నడపడం, ప్రైవేట్, ప్రభుత్వ ఆస్తులను ధ్వసం చేయడం, వీధి దీపాలను పగులగొట్టడం లాంటివి చేయకూడదన్నారు. ర్యాష్ డ్రైవింగ్‌తో పాటు వాహనాలకు సైలెన్సర్ తీసివేసి శబ్ధ కాలుష్యం చేయకూడదన్నారు. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారితో పాటు వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు.

## మల్లికార్జున స్వామికి రుద్రాభిషేకం

గొల్లపల్లి ప్రభాతవార్త :



మండలం లోని మల్లన్నపేట మల్లికార్జున స్వామి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు హోమం నిర్వహించారు. ఈనెల ఆరవ తేదీ నుండి 29వ తేదీ వరకు నిర్వహించిన దొంగ మల్లన్న జాతర ఉత్సవాలు ఘనంగా జరిగాయి.సోమవారం మల్లికార్జున స్వామి ఆలయ ప్రాంగణంలో ఆర్చకులు రాజేందర్ శర్మ వైదిక నిర్వహణలో స్వామివారికి ఏకాదశ రుద్రాభిషేకం, చండీ హోమం,పూర్ణాహుతి వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. ఏడు వారాలపాటు జాతర ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి బందోబస్తు నిర్వహించిన పోలీస్ శాఖ,బహరులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకున్న ఆరోగ్యశాఖ,గ్రామపంచాయతీ సిబ్బంది,పర్యవేక్షించిన ప్రజా ప్రతినిధులకు ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ ట్రస్టి కొండూరు శాంతయ్య, ఈవో విక్రమ్ గౌడ్ లు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వైభవంగా అయ్యప్ప పడిపూజ

ధర్మపురి ప్రభాతవార్త:



ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి అయ్యప్ప పడిపూజ కార్యక్రమాన్ని వైభవ నిర్వహించారు.గురుస్వామి పెండ్యాల బాలకృష్ణ గురుస్వామి నేతృత్వంలో స్వామివారికి మెట్ల పూజ నిర్వహించగా అయ్యప్ప స్వామి భక్తులు, సాధారణ భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజల్లో పాల్గొన్నారు . అనంతరం భక్తులకు ప్రసాధం పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, నియోజకవర్గం లోని వివిధ మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాత కక్షలు నేపథ్యంలో హత్య

**-నిందితునికి జీవిత ఖైదు**

**-ఐదు వేల జరిమాన**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని బార్లపాటి రాజేశ్వర్ అదే గ్రామానికి చెందిన బెల్లాల పల్లె పోశెట్టీ కి మద్యలో పాత కక్షలు ఉండేవి . విటిని మనుసులో పెట్టుకొని బార్లపాటి రాజేశ్వర్ ను ఎలాగైనా చంపాలని ఉద్దేశంతో నిందితుడు ఆయన పల్లె పోశెట్టీ ఒంటరిగా ఉన్న బార్లపాటి రాజేశ్వర్ ను గమనించిన తన వెంట తెచ్చుకున్న కత్తితో విచక్షణారహితంగా పొడవుగా తీవ్ర గాయాలైన బార్లపాటి రాజేశ్వర్ మెట్పల్లి ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో చనిపోవడం జరిగింది. మృతుని బార్య పద్మ ఫిర్యాదు మేరకు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగినది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు నిదితుడు అయన బెల్లాల పల్లె పోశెట్టీ ని కోర్టులో హాజరు పరచడం జరిగింది. కేస్ ను విచారించిన న్యాయమూర్తి శ్రీమతి నీలమ జిల్లా జడ్జి గారు నిదితుని కు జీవిత ఖైదు పాటు 5000 / రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు.ఈ యొక్క కేస్ లో పీపీ గా మల్లికార్జున్ గారు, ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్ గా ఇన్స్పెక్టర్ శ్రీను ,ఎస్.ఐ వెంకట్ రావు మరియు కోర్టు కానిస్టేబుల్ రంజిత్, లైజనింగ్ కానిస్టేబుల్ కిరణ్ కుమార్ నిందితునికి శిక్ష పడడం లో గౌరవ కోర్టుకు సాక్షాధారాలు అందించడం లో ప్రముఖ పాత్ర వహించడం జరిగింది. పై కేస్ లో నిందితులకు శిక్ష పడటం పడటం లో కృషి చేసిన పోలీసు అధికారుల ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ అభినందించారు.

## నృసింహుడి హుండీ ఆదాయం రూ. 60.87 లక్షలు

ధర్మపురి ప్రభాతవార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి హుండీ ఆదాయాన్ని సోమవారం లెక్కించగా రూ. 60,87,598 ఆదాయం సమకూరింది.సెప్టెంబర్ 25, 2024 నుండి డిసెంబర్ 25 , 2024 వరకు 97 రోజులకు గాను ఇట్టి ఆదాయం సమకూరింది.అలాగే మిశ్రమ బంగారం 55 గ్రాములు, మిశ్రమ వెండి 6 కిలోల 50 గ్రాములు సమకూరాయి. ఉదయం నుండి సాయంత్రం వరకు నిర్వహించిన లెక్కింపు కార్యక్రమంలో దేవదాయ శాఖ సహాయ కమిషనర్ సుప్రియ, దేవస్థానం ఈవో శ్రీనివాస్, స్వచ్ఛంద సంస్థ సభ్యులు, అర్చకులు ,అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన నియామకం

ధర్మపురి ప్రభాతవార్త:



మేర సంగం ధర్మపురి పట్టణ శాఖ అధ్యక్షులుగా రాపర్తి మహేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే ఉపాధ్యక్షులుగా కొత్తకొండ రాజు, రాపర్తి రాజు కిరణ్ లు , ప్రధాన కార్యదర్శిగా రామగిరి నరేష్, కోశాధికారిగా గట్ల శ్రీనివాస్ , సంయుక్త కార్యదర్శి కర్నే అఖిల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా కొత్తకొండ శ్రీనివాస్ వ్యవహరించగా, నూతనంగా ఎన్నుకున్న కార్యవర్గాన్ని మేరి సంఘం నాయకులు అభినందించారు.

## పంచాయతీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

పెగడపల్లి, ప్రభాతవార్త:



పంచాయతీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని పెగడపల్లి ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డికి పంచాయతీ మల్టీ వర్కర్స్ సమ్మె నోటీసును సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీలో మల్టీ వర్కర్ గా పలు రకాల పనులు చేస్తున్నప్పటికీ తమ సమస్యల పట్ల ప్రభుత్వం పట్టించుకోవడంలేదని , పట్టింపు లేకుండా వ్యవహరిస్తుందని , జనవరి 4 తర్వాత నిరవధిక సమ్మెకు వెళ్తున్నట్లు వారు తెలిపారు. వేతనాలు ప్రతినెల చెల్లించాలని, సిబ్బందిని పెంచాలని, మల్టీ వర్కర్ విధానాన్ని రద్దుచేసి పనికి తగ్గ వేతనాలు అందజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కారో బార్లు, పారిశుద్ధ్య సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడిగా ఏలేశ్వరం సత్తయ్య చారి

బుగ్గారం డిసెంబర్ 30, ప్రభాత వార్త :



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో 10 గ్రామాల విశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్షులతో కలుపుకొని బుగ్గారం మండలంలో విశ్వబ్రాహ్మణ సంఘాన్ని ఏర్పాటు చేశారు సోమవారం మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఏలేశ్వరం సత్తయ్య చారి, ఉపాధ్యక్షులుగా వంతడుపుల బ్రహ్మచారి, కార్యదర్శిగా గుగ్గిళ్ళ లక్ష్మణ చారి, సహాయ కార్యదర్శిగా మేడిపెల్లి గంగాధర్ చారి, కోశాధికారిగా బ్రమండ్ల పెల్లి శంకరయ్య చారి, ఎన్నికయ్యారు మండల విశ్వబ్రాహ్మణ కులస్తులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు సత్తయ్య చారి

# తెలంగాణ శ్రీవారి భక్తులకు.. కొత్త సంవత్సర కానుకగా.. గుడ్ న్యూస్



**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** కలియుగ ప్రత్యేక్షదైవం తిరుమల తిరుపతి ఏడు కొండలపై వేంచి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శననానికి, సంవత్సర కాలంగా తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలకు అక్కడ ప్రాధాన్యత ఇవ్వడం లేదంటూ ఇటీవల తెలంగాణకు చెందిన ప్రస్తుత మంత్రులు, మాజీ మంత్రులు ఏడు కొండలపై వారు ఆవేదనను వ్యక్తం చేయడంతో అందుకు స్పందించిన తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు చైర్మన్ బి.ఆర్. నాయుడు, సోమవారం అమరావతిలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును కలిసి, తెలంగాణ శ్రీవారి భక్తుల మనోభావాలను గౌరవించి, ఆ రాష్ట్ర ప్రథమ శ్రేణి ప్రజాప్రతినిధుల సిఫారసుల లేఖలపై తగిన నిర్ణయం తీసుకోవాలని చైర్మన్‌ను కోరడంతో, అప్పటికప్పుడే నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇక నుండి జనవరి 1వ తారీఖు నుండి తెలంగాణ రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపిల సిఫారసులను అనుమతించాలని అందులో వారానికి నాలుగు సార్లు వారు సిఫారసులను అనుమతించాలని, అందులో వారానికి రెండు సార్లు బ్రేక్ దర్శనం, మరో రెండు సార్లు మూడు వందల రూపాయల స్పెషల్ దర్శనానికి సిఫారసు లేఖలకు ప్రాదాన్యత ఇవ్వాలని సిఎం చంద్రబాబు నాయుడు అంగీకరించడంతో, సామాజిక మాద్యమాల్లో అప్పటికప్పుడు విస్తృత ప్రచారం జరుగుతుండడంతో, తెలంగాణ రాష్ట్ర శ్రీవారి భక్తులకు 2025 నూతన సంవత్సరం గుడ్ న్యూస్‌గా పరిగణించి సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

# దరఖాస్తులు సత్వరం పరిష్కరించాలి

**కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** ప్రజావాణి దరఖాస్తులను ఆలస్యం చేయకుండా సత్వరం పరిష్కరించాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ (స్థానిక సంస్థలు) , లక్ష్మీ కిరణ్ ( రెవెన్యూ) మున్సిపల్ కమిషనర్ చాహత్ భాజ్ పాయ్, శిక్షణ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీవో మహేశ్వర్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి పవన్ కుమార్ తో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దరఖాస్తులను పెండింగ్ లో ఉంచొద్దన్నారు. ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. ప్రజావాణిలో మొత్తం 240 వినతులు వచ్చాయన్నారు. అత్యధికంగా కరీంనగర్ నగరపాలక సంస్థ కు సంబంధించి 38 దరఖాస్తులు అందాయన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా ఉన్నతాధికారులు, తహసీల్దార్లు,సిబ్బంది పాల్గొన్నారు. తప్పనిసరిగా ప్రజావాణికి హాజరు కావాలి: జిల్లాలోని అన్ని మండలాల ఎంపీడీవోలు, తహసీల్దార్లు తప్పనిసరిగా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికి హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. ఆయా శాఖలకు సంబంధించిన పూర్తి నివేదికలతో రావాలని స్పష్టం చేశారు.

# పోలీసుస్టేషన్‌కు వచ్చే భాదితులకు భరోసా కల్పించాలి

**- ప్రజలకు అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలి - రామగుండం సీపీ శ్రీనివాస్**



**మంథని - ప్రభాతవార్త:** పోలీసుస్టేషన్‌కు వచ్చే భాదితులకు పోలీసులంటే భరోసా కల్పించే విధంగా ఉండాలని ప్రజలకు అందుబాటులో ఉంటూ విదులు నిర వ్రహించాలని రామగుండం పోలీసు కమీషనర్ ఎం. శ్రీనివాస్ అన్నారు. సోమవారం వార్షిక తనిఖీల్లో భాగంగా సీపీ మంథని పోలీసుస్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీసుస్టేషన్‌కు వచ్చిన సీపీకి ఎస్సై రమేష్, సిఐ రాజు స్వాగతం పలుకగా సాయుద పోలీసులు గౌరవ వందనం చేశారు. అనంతరం సీపీ పోలీసుస్టేషన్ పరిసరాలను పరిశీలించారు. రైటర్‌గది లాకప్ గదిని పరిశీలించి రిసెప్షన్ సిబ్బందితో ఆయన కొద్ది సేపు మాట్లాడారు. పోలీసుస్టేషన్‌లోని కేసుల వివరాలు, పెండింగ్‌కేసుల వివరాలు, కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసుల గురించి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాల నివారణకునేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు సమస్యాత్మక గ్రామాల వివరాలు రౌడీషీటర్స్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పోలీసుస్టేషన్‌కు వచ్చేవారితో అధికారులు సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని ఫిర్యాదు దారునికి తమ సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకం కల్పించాలన్నారు. నేరాల కట్టడికోసం అధికారులు మరింత శ్రమించటంతో పాటు నేరం జరిగిన వెంటనే పోలీసులు స్పందించాలన్నారు. చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడే వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. బ్లూకోట్స్ సిబ ్బంది డయల్ 100కు వెంటనే స్పందించాలన్నారు. పోలీసుస్టేషన్ పరిధిలో పల్లెనిద్రలు నిర్వహించి ప్రజల సమస్యలు తెలుసుకోవాలన్నారు. గంజాయి, మత్తు పదార్థాల సరఫరా, విక్రయం, అక్రమరవాణా వంటి అసాంఘీక కార్యక్రమాలపై నిరంతరం నిఘా ఉంచాలని అధికారులకు సూచించారు. సీపి వెంట పెద్దపల్లి డిసిపి చేతన, గోదావరిఖని ఎసిపి మడత రమేశ్, సిఐ రాజు, ఎస్సై డి. రమేశ్ తదితరులు ఉన్నారు.

# మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి

**- వేములవాడలో ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి విస్తృత ప్రచారం**



**వేములవాడ టౌన్, ప్రభాత వార్త:** రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యరంగ సమస్యలపై అవగాహన ఉన్న తనను భారీ మెజారిటీ తో గెలిపించాలని ఆల్ఫోర్స్ విద్య సంస్థల చైర్మన్ డా. వి నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం వేములవాడ పట్టణంలో పలువురు పట్టభద్రులను కలిసి మద్దతు కోరారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ.... పేద విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం తాను కట్టుబడి ఉంటానని అన్నారు. ఉద్యోగ, నిరుద్యోగ, పట్టభద్రుల సమస్యల పై అవగాహన ఉన్న తనను ఆశీర్వదించి అవకాశం ఇస్తే చట్టసభల్లో పట్టభద్రుల గొంతుక వినిపిస్తానని స్పష్టం చేశారు. పట్టభద్రుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని, విద్య రంగం నుండి తాను ఎమ్మెల్సీ గా బరిలోకి దిగుతున్నాని తెలిపారు. విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాడుతానని వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా చాలా లైబ్రరీలలో వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతి, యువకులకు విఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన ఉచిత స్టడీ మెటీరియల్ ను అందజేస్తున్నామని వెల్లడించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ పరిధిలోని నాలుగు ఉమ్మడి జిల్లాలలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని, రెండు నెలల తన పర్యటనలో పలు గ్రంథాలయాలను సందర్శించి తన వంతుగా చాలాచోట్ల మౌళిక సదుపాయాలు కల్పించారని గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రంథాలయాల బలోపేతానికి కృషి చేస్తున్నారని వెల్లడించారు. దూర ప్రాంతాల నుండి జిల్లా కేంద్రంలోకి లైబ్రరీలకు వచ్చి చదివుకునే నిరుద్యోగుల కోసం చాలా చోట్ల తన సొంత డబ్బులతో మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పించినట్టు వెల్లడించారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతి, యువకులు విఎన్ఆర్ ఈ క్లాసెస్ ద్వారా ఉచితంగా అందజేసే స్టడీ మెటీరియల్ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. నిరుద్యోగ నిర్మూలనకు కృషి చేస్తున్న తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.


విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

పెద్దపల్లి జిల్లా : అంతర్గాం, రామగుండం, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్, సింగరేణి ప్రతినిధి, పాలకుర్తి, పెద్దపల్లి ఆర్సీ, కమాన్పూర్.

వార్త

సంప్రదించ వలసిన చిరునామా

జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364

## బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా కృషి చేయాలి

-వార్షిక తనిఖీల్లో భాగంగా జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ప్రతి ఫిర్యాదు పై వేగంగా స్పందించి బాధితులకు తక్షణమే న్యాయం చేసే విధంగా విధి నిర్వహణ ఉండాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. వార్షిక తనిఖీ లో భాగంగా సోమవారం జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు. ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని, బాధితులకు ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్ ని సంప్రదించవచ్చుని అన్నారు. పోలీస్ స్టేషన్ లో పెట్రోల్ కార్ మరియు బ్లూ కోట్ సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారని సంఘటన స్థలానికి నిమిషాల్లో చేరుకునే విధంగా పని చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా పెండింగ్ లో ఉన్న కేసుల గురించి, మరియు పెండింగ్ ఉన్న కేసులపై రివ్యూ చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్ ల పరిధిలోని కేసుల నమోదు, శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వారి యొక్క డ్యూటీ ల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రిసెప్షన్ వర్టికల్ నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుళ్ల ను పిటిషన్ మేనేజ్మెంట్లో ఎంట్రీ చేసిన డాటా ను తనిఖీ చేశారు. రిసెప్షన్‌ఇస్ట్ గా ప్రతి దరఖాస్తు పై తప్పనిసరిగా పిటిషన్ మేనేజ్మెంట్ లో జనరేట్ చేసినా రిసిప్ట్ ఇవ్వాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5ఎస్ విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు. రికార్డ్ రూమ్, రైటర్ రూమ్ తదితర అన్నివిభాగాలు తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. సైబర్ నేరాల బారిన పడకుండా పరిధి పోలీస్ స్టేషన్ పరిధిలో అవగాహన పెంచాలన్నారు. తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలన ఆక్సిడెంట్ జోన్ లుగా, బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి, రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం సిబ్బంది తో మాట్లాడుతూ..., ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలి అని సూచించారు. ఈ సందర్భంగా పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పోలీస్ స్టేషన్ కి అనుసంధానం చేసే విధంగా ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూం ను ఎస్పీ గారు ప్రారంభించారు, పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్పీ మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రఘు చందర్, టౌన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్, డి సి ఆర్ బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్సైలు కిరణ్ కుమార్, మన్మధరావు, గీత, మల్లేశం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించాలి

### సందర్శనలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి బి. నారాయణ

కొడిమ్యాల, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను జగిత్యాల జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి బి నారాయణ సోమవారం రోజున ఆకస్మిక తనిఖీ చేశారు. సందర్శనలో భాగంగా అధ్యాపకుల సమావేశం ఏర్పాటు చేసి కళాశాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు. అధ్యాపకులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థుల హాజరు శాతం పెంచే విధంగా చూడాలని వారు వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించే దిశగా ప్రతి లెక్చరర్ కృషి చేయాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, కళాశాలకు క్రమం తప్పకుండా హాజరై అధ్యాపకుల ఆదేశాల మేరకు ప్రణాళికాబద్ధంగా భయం లేకుండా చదివి ఉత్తమ ఫలితాలు సాధించి ఉత్తీర్ణత శాతం పెంచి తల్లిదండ్రులతో పాటు కళాశాలకు మంచి పేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె.వేణు, అధ్యాపకులు జైపాల్ రెడ్డి, ప్రమోద్ కుమార్, బాలకృష్ణారెడ్డి, జయశీల, అనిల్ కుమార్, తిరుపతి, సుమన్, భాస్కర్, ప్రవీణ్, దీక్షిత, ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ టాలెంట్ టెస్ట్‌లో మండల విద్యార్థుల ఎంపిక

జూలపల్లి, ప్రభాతవార్త:



జూలపల్లి మండల కేంద్రంలో సోమవారం రోజున తెలంగాణ స్టేట్ సోషల్ స్టడీస్ టీచర్స్ ఫోరం ( టిఎస్ఎస్ టిఎఫ్) ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు మండల స్థాయిలో సాంఘిక శాస్త్ర ప్రతిభా పోటీలు జూలపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ పోటీలలో జిల్లా పరిషత్ విభాగంలో జూలపల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన పలు విద్యార్థులు ప్రథమ స్థానం ఎండి సోహెల్ (55/60 మార్కులు), ద్వితీయ స్థానం జి. అనూష (52/60 మార్కులు), తృతీయ స్థానం పి. సాయి ప్రసాద్ (51/60 మార్కులు) సాధించారు. తెలంగాణ మోడల్ స్కూల్ పెద్దాపూర్ లో ప్రథమ స్థానం పి. మధుప్రియ (29/60 మార్కులు), ద్వితీయ స్థానం పి. అశ్విత (20/60 మార్కులు), తృతీయ స్థానం ఎస్. సాయినందిని (20/60 మార్కులు) వీరు జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనారు. వీరిని జూలపల్లి మండల విద్యాధికారి కే. సరస్వతి, కాంప్లెక్స్ హెచ్ఎం లక్ష్మణ్, కే.శ్రీనివాస్ రెడ్డి అభినందించారు.

## నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

ఓదెల ప్రభాతవార్త.



ఓదెల మండల ప్రజలు, యువత డిశంబర్ 31 వేడుకలు శాంతి యుత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జరుపుకోవాలి పోత్కపల్లి ఎస్సై డి రమేష్ కోరారు 31వ తేది రాత్రి 7 గం. నుండి స్పెషల్ డ్రంకెన్ డ్రైవ్ కొలనూర్, ఓదెల , కనగర్తి ,గుంపుల, గుండ్లపల్లి, పొత్కపల్లి లో నిర్వహిస్తామన్నారు డ్రంకెన్ డ్రైవ్ లో పట్టుబడ్డ వారిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరస్తామని వాహనం షీల్ చేసి లైసెన్సు రద్దు చేయడమే కాకుండా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని గంజాయి డ్రగ్స్ ఇతర మదకద్రవ్యాలు సేవించే వారిపై ఎప్పటికప్పుడు డ్రగ్స్ టెస్టింగ్ కిట్ల ద్వారా తనిఖీలు నిర్వహిస్తామని వారిపై చర్యలు తీసుకొని జైలుకు పంపుతామని నూతన సంవత్సర వేడుకలలో ఆర్కెస్ట్రా ,డీజేలు ,మైకులు ఉపయోగించడం బాణాసంచా నిషేధం నిబంధనలు అధికమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ముఖ్యంగా యువతపై కేసు నమోదు అయితే భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాలు ఇతర దేశాలకు వెళ్ళుటకు వీసాలు లాంటివి ఇవ్వబడవని యువత గమనించాలని అన్నారు అదేవిధంగా ముందస్తుగా ఎస్సై దీకొండ రమేష్ మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపార.

## 31 న వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి



సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త డిసెంబర్ 31 వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని పట్టణ సీఐ కృష్ణ అన్నారు. సోమవారం పట్టణ పోలీస్ స్టేషన్లో నిర్వహించిన సమావేశంలో సీఐ మాట్లాడుతూ డిసెంబర్ 31 న నిర్వహించుకునే వేడుకలు సిరిసిల్ల ప్రజలు యువత శాంతి యుత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జరుపుకోవాలని అన్నారు. 31వ తేది రాత్రి 10 గం. నుండి స్పెషల్ డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. డ్రంకెన్ డ్రైవ్ లో పట్టుబడ్డ వారిపై కేసు నమోదు చేసి బైండోవర్ చేయడం జరుగుతుందని తెలిపారు. డిసెంబర్ 31 వేడుకలు నిర్వహించుకునే ప్రజలు ప్రమాదాలకు దూరంగా ఉంటూ పోలీసు వారి సూచనలు పాటించాలన్నారు. వేడుకలు నిర్వహించుకునే వారు ఇతరుల మనోభావాలు దెబ్బతినకుండా, ప్రమాదాలకు దూరంగా ఉంటూ నిర్వహించుకోవాలని అన్నారు. మద్యం దుకాణాలు, వైన్ షాప్స్ రాత్రి 12.00 గంటలు, బార్స్ రెస్టారెంట్స్ రాత్రి 1.00 గంట వరకు ప్రభుత్వ అనుమతించిన సమయపాలన పాటించాలని అన్నారు .ట్రిబుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండ వాహనం నడిపితే కూడా చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. షీ టీమ్స్ తో అక్రమ సిట్టింగులు, ఆరుబయట మద్యం సేవించడం, గుంపులు గుంపులుగా తిరుగుతూ మహిళలను వేదింపులకు గురి చేస్తూ,ఇబ్బందులను పెట్టే వారిపై షి టీం బృందాలు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయడం జరుగుతుందని తెలిపారు.

## వేములవాడ రూరల్ గ్రామాల అభివృద్ధికి రెండు కోట్లునిధులు మంజూరు

వేములవాడ రూరల్ ప్రభాత వార్త:

వేములవాడ రూరల్ మండలంలోని గ్రామాలలో అభివృద్ధి పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం రెండు కోట్ల నిధులు మంజూరు చేయడం హర్షనీయమని వేములవాడ రూరల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వాకలభరణం శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు అన్నారు. సోమవారం వేములవాడ లోని రూరల్ మండల కాంగ్రెస్ కార్యాలయంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కృషితో విశిష్టమైన నిధులతో రూరల్ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కొరకు రెండు కోట్ల నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో గ్రామాలలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని, వేములవాడ రూరల్ మండల గ్రామాలలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి, కృషిచేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రంగు వెంకటేష్, డీసీసీ కార్యదర్శి బాలసాని శ్రీనివాస్, మైనార్టీ సెల్ అధ్యక్షులు అదిల్ పాష , రూరల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రోమాల ప్రవీణ్, మాజీ సర్పంచ్ మల్లేశం, నాయకులు కైలాసం, నర్సయ్య, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## సంకేపల్లి ఆర్ అండ్ ఆర్ కాలనీలో అక్రమ కట్టడాలు ఆపాలి

వేములవాడ రూరల్ ప్రభాతవార్త :

వేములవాడ అర్బన్ మండలం సంకెపల్లి గ్రామంలోని శి శి కాలనీలో అక్రమ కట్టడాలు ఆపాలని, అలాగే కొందరు అక్రమార్కులు ఖాళీ స్థలాల పై కన్నేసి కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పండుగ పరశురాం అన్నారు..సోమవారం వేములవాడ తాసిల్దార్ కార్యాలయంతో పాటు, ప్రజావాణిలో అక్రమాలకు పాల్పడుతున్న వారిపై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అక్రమ కట్టడాలతో పాటు, భూములపై కన్నేసిన వారిపై చర్యలు తీసుకొని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు మరోసారి జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు..

## చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు

రాయికల్ ప్రభాతవార్త :

రాబోయే నూతన సంవత్సర వేడుకలను ప్రతి ఒక్కరు ఆనందంగా జరుపుకోవాలని అన్నారు రాయికల్ ఎస్ హెచ్ ఓ సుధీర్ రావు. డిసెంబర్ 31 రోజున, నూతన సంవత్సర వేడుకల్ని జరుపుకునే వాళ్ళు చట్టాన్ని అతిక్రమిస్తే వారిపై కఠిన చర్యలు చేపడుతామన్నారు. డిసెంబర్ 31న అర్ధరాత్రి రోడ్ల పైన కెకులు కట్ చేయడం, బాణాసంచాలు పేల్చడం చట్టరీత్యా నేరమని, మద్యం తాగి వాహనాలు నడిపితే డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు చేపడుతామన్నారు. అంతే కాకుండా మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, మద్యం సేవించి వాహనం నడిపి అపాయాన్ని కొని తెచ్చుకొని, మిమ్మల్ని నమ్ముకున్న, మీ మీద ఆధార పడ్డ వారి జీవితాలను నాశనం చేసుకోవద్దని తెలిపారు. ప్రతి ఒక్కరు నూతన సంవత్సరాన్ని కుటుంబ సమేతంగా జరుపుకోవాలని రాయికల్ ఎస్సై ద్వి. సుధీర్ రావు ప్రజలను యువతను సూచించారు.. ఈ సందర్భంగా మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## సోషల్ టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకుసోషల్ టాలెంట్ టెస్ట్

వేములవాడ రూరల్ ప్రభాతవార్త :

వేములవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో వేములవాడ అర్బన్, వేములవాడ రూరల్ 10వ తరగతి విద్యార్థులకు సోషల్ టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో సోషల్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ టాలెంట్ టెస్ట్ ఆన్లైన్లో నిర్వహించగా ఈ పోటీలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ఎంఈఓ లు బన్నాజీ, ఎల్ కిషన్ ల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు, జనరల్ నాలెడ్జ్ పుస్తకాలు అందించారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజరత్నం, సదానందం , శ్రీకాంతరావు, వేములవాడ రూరల్, అర్బన్ సోషల్ ఫోరం ప్రతినిధులు మానవాడ శంకర్, తిరుపతి, మురళి, మహేష్, జీవన్ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## ఆపదలో ఆపన్న హస్తం..

తంగళ్ళపల్లి, డిసెంబర్ 30, ప్రభాతవార్త:

తంగళ్ళపల్లి మండల కేంద్రానికి చెందిన కృష్ణ రూ.100000, శిరీషకు రూ.250000ల ఎల్ఓసిలను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి లు ఒకే రోజులో ఇప్పించి ఆపదలో అండగా నిలిచారు. ఆపదలో ఉన్న విషయం తెలియజేయగానే వెంటనే స్పందించి బాధితులకు ఆపన్న హస్తం అందించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్‌రెడ్డి లకు బాధితుల తరఫున కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జె టోనీ కృతజ్ఞతలు తెలిపారు..

## శాంతియుతంగా న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

శాంతియుతంగా న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలని గంభీరావుపేట ఎస్సై శ్రీకాంత్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. మండల వ్యాప్తంగా డిసెంబర్ 31 పురస్కరించుకొని డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టనున్నట్లు తెలిపారు. మద్యం సేవించి పట్టుబడితే శిక్షలు తప్పవని హెచ్చరించారు మండల వ్యాప్తంగా డీజే లు నిషేధమన్నారు. నిబంధనలకు విరుద్ధంగా డీజే లు వినియెగిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు ఉంటాయన్నారు. మండల ప్రజలంతా శాంతియుత వాతావరణంలో న్యూ ఇయర్ వేడుకలు జరుపుకొని పోలీస్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

## రామగుండం కమిషనరేట్‌లో తగ్గిన నేరాలు

– వార్షిక నేర వివరాలను వెల్లడించిన సిపి

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త.

గత సంవత్సరంతో పోలీస్తే రామగుండం కమిషనరేట్‌లో ఈ సంవత్సరం నేరాలు తగ్గు ముఖం పట్టాయని పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ తెలిపారు. కమిషనరేట్‌లోని సమావేశ మందిరంలో విలేకరుల సమావేశాన్ని సోమవారం ఏర్పాటు చేసి వార్షిక నేర వివరాలను వెల్లడించారు. గత సంవత్సరంలో పోలీస్తే ఈ సారి 1257 కేసులు తగ్గాయని తెలిపారు. గత ఎన్నికల సందర్భంగా రూ.1.79 కోట్ల నగదు సీజ్ చేసినట్లు, 16.88లక్షల రూపాయల విలువజేసే 3216.93 లీటర్ల మద్యం, 23 కేజీల పటిక, 22 కేజీల బెల్లం సీజ్ చేసినట్లు తెలిపారు. 74.89లక్షల విలువజేసే 1042.37 గ్రాముల బంగారం, 6.13లక్షల రూపాయల విలువజేసే 6731.29 గ్రాముల వెండి, 8వేలరూపాయల విలువజేసే 32 వాల్ క్లాక్స్, 4.22లక్షల రూపాయల విలువజేసే 11.481 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీటి విలువ సుమారు రూ.2.81 కోట్లు ఉంటుందని చెప్పారు. మహారాష్ట్ర ఎన్నికల నేపథ్యంలో 11 ఎక్సైజ్ యాక్ట్ కేసులు నమోదు చేసి, 448.19లీటర్ల లిక్కర్ సీజ్ చేసినట్లు, దాని విలువ 3,81,556 రూపాయలు ఉంటుందని తెలిపారు. అంతేగాకుండా ఈ చలాన్స్ కింద 505639 కేసులు నమోదు చేసి, ఈ కేసుల్లో 12,23,99,450 రూపాయల జరిమానా విధించామని, డ్రంక్ అండ్ డ్రైవ్ కింద 12779 కేసులు నమోదు చేసి, 5469 మందికి 76,99,329 రూపాయల జరిమానా విధించినట్లు తెలిపారు. మొత్తం కమిషనరేట్ పరిధిలో 755 రోడ్డు ప్రమద కేసులు నమోదు అయ్యాయని, 263 మంది మరణించగా, 810 మందికి గాయాలు అయ్యాయని, గ్యాంబ్లింగ్ కేసులు 141 నమోదు కాగా, 928 మందిపై కేసు నమోదు చేసినట్లు, వారి వద్ద నుంచి 77,25,461 రూపాయల నగదు సీజ్ చేసినట్లు చెప్పారు. 201 ఐడి లిక్కర్ కేసులలో 218 మందిపై కేసు నమోదు చేసి, వారి వద్ద నుంచి 5,69,760 రూపాయల విలువజేసే 1215 లీటర్ల ఐడి లిక్కర్ స్వాధీనం చేసుకున్నామని, ఐఎంఎఫ్ఎల్ కేసులు 297 నమోదు కాగా, 306 మందిపై కేసులు నమోదు చేసి వారి వద్ద నుంచి 20,71,146 రూపాయల విలువజేసే 3392 లీటర్లు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. అదేవిధంగా ఆపరేషన్ స్మైల్ అండ్ ముస్కాన్, షీ టీమ్స్, ఉమెన్ రిలేటెడ్ కేసులు, సైబర్ క్రైమ్ కేసులపై వివరాలను వెల్లడించారు. అదేవిధంగా పల్లె నిద్ర, ఆపరేషన్ గరుడ, గంజాయి నియంత్రణ చర్యలు, డిడిఆర్ఎఫ్ పోలీస్ టీమ్ సేవలు, మావోయిస్లు కార్యకలాపాలపై ఆపరేషన్ డ్రోన్ పెట్రింగ్ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో పెద్దపల్లి డిసిపి చేతన, మంచిర్యాల డిసిపి ఎ.భాస్కర్, అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్, రామగుండం ట్రాఫిక్ ఎసిపి నర్సింహులు, ఎఆర్ ఎసిపిలు ప్రతాప్, సుందర్ రావు, ఆర్ఐలు దామోదర్, మల్లేష్ తదితరులున్నారు.

## =రామగుండం గడ్డపై బిఆర్ఎస్ జెండా ఎగురవేస్తాం

గోదావరిఖని, ప్రభాతవార్త.

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో విహెచ్ఆర్ ఫౌండేషన వ్యవస్థాపకుడు, బిఆర్ఎస్ ఎన్ఆర్ఐ లీడర్ వ్యాళ్ల హరీష్ రెడ్డి నాయకత్వంలో రామగుండం గడ్డ మీద బిఆర్ఎస్ జెండా ఎగురవేస్తామని బిఆర్ఎస్ నాయకులు అన్నారు. గోదావరిఖని గంగానగర్ స్వాగత్ పంక్షన్ హాల్‌లో రామగుండం నియోజక వర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల, నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 420 హామీలను ఇచ్చిన కాంగ్రెస్ వాటిని నెరవేర్చడంలో విఫలం అయ్యిందని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో వ్యాళ్ల హరీష్ రెడ్డి నాయకత్వంలో రామగుండం నియోజక వర్గంలో బిఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకు వస్తామని, అలాగే ప్రతి డివిజన్‌లో, గ్రామాల్లో వ్యాళ్ల హరీష్ రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తామని అన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ అధికార ప్రతినిధి జాహిద్ పాషా, నాయకులు తోడేటి శంకర్ గౌడ్, పొలాడి శ్రీనివాస రావు, బొబ్బిలి సతీష్, వంశీకృష్ణ, మామిడాల రాము, గోపి, నూతి రజ్‌కుమార్, కొండ సురేష్, పోయిల రవి, ఖాజా, పిడుగు కుమార్, షఫీ, కడర్ల శ్రీధర్, మధు తదితరులున్నారు.

## రోడ్లపై న్యూ ఇయర్ వేడుకలు నిర్వహిస్తే చర్యలు తప్పవు

సబ్‌ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్ బండి రాజేష్

చిగురుమామిడి, ప్రభాతవార్త

నూతన సంవత్సర వేడుకలను చిగురుమామిడి మండల గ్రామాల్లోని ప్రజలు, యువకులు ప్రశాంతంగా జరుపుకోవాలని, రోడ్ల మీద డీజేలతో హంగామా చేయవద్దని ఎస్సై బండి రాజేష్ సోమవారం రోజున జరిగిన విలేకరుల ప్రత్యేక సమావేశంలో కోరారు. వీరు ఈ సందర్భంగా మాట్లాడుతూ డిసెంబర్ 31వ తేదీ రాత్రి 12 గంటల తర్వాత ఎవ్వరు కూడా రోడ్లమీద తిరగడం, కేకులు కట్ చేయడం వంటివి చేయకూడదని, రోడ్లపై వేడుకలను నిర్వహిస్తే ఉపేక్షించేది లేదని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలుకు వెళ్తారని, వాహనాన్ని సైతం సీజ్ చేయడం జరుగుతుందన్నారు. రాత్రి సమయంలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు, తనిఖీలు విస్తృతంగా నిర్వహించబడునని, చట్టాన్ని అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని తెలుపుతూ మండల ప్రజలందరూ శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలని ఎస్సై కోరుతున్నారు. ఇంట్లోనే నూతన సంవత్సర వేడుకలను కుటుంబ సభ్యులతో ప్రశాంతంగా జరుపుకోవాలని, నూతన సంవత్సర వేడుకలను పోలీస్ శాఖ వారు సూచించిన నియమ నిబంధనలకు లోబడి, ఎటువంటి విషాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని చిగురుమామిడి పోలీస్ శాఖ వారు కోరుతున్నారు.

### కేజీవీల్స్ రోడ్లపై నడిపితే కఠిన చర్యలు

చిగురుమామిడి మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న తారు రోడ్లపై కేజీవీల్స్‌తో యథేచ్ఛగా వెళుతూ రోడ్లను ధ్వంసం చేస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు పోలీస్ శాఖ దృష్టికి తీసుకువస్తున్న సమాచారం మేరకు పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించిందని ఎస్సై బండి రాజేష్ తెలుపుతున్నారు. రోడ్లను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని, ట్రాక్టర్ యజమానులు కేజీవీల్స్‌తో రోడ్లపైకి రావద్దని కోరుతున్నారు. కేజీవీల్స్‌తో రోడ్లపై వెళుతున్న క్రమంలో పోలీసులకు పట్టుబడితే చర్యలు, కేసులు తప్పవంటున్నారు.

## విద్యార్థి పోరాటాల వేగు చుక్క ఎస్ఎఫ్ఐ

బోయినిపల్లి, ప్రభాత వార్త:

బోయినిపల్లి మండల కేంద్రంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం ఆశయాలతో కూడిన జెండాను ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కుర్ర రాకేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కుర్ర రాకేష్ మాట్లాడుతూ... విద్యార్థి ఉద్యమాల పోరాటాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ అన్నారు. దేశంలో ఉన్నటువంటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయి అన్నారు. ప్రైవేట్ కార్పొరేటు విద్యాసంస్థలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ విద్య రంగాన్ని దెబ్బతీసే కుట్ర కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించడంలో విఫలమైందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి సంవత్సరంన్నర దగ్గరికి వస్తున్న కూడా ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్రానికి విద్యశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించి విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి ప్రభుత్వ విద్య సమస్యలను బాగుచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మోడల్ కాలేజ్ కమిటీ బుర్ర ఉదయ్, దీప్తి, హర్షిత, కావ్య, అక్షయ, సాయి, శృతి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ మండల కమిటీ నూతన కార్యవర్గం ఎన్నిక

బోయినిపల్లి, ప్రభాత వార్త:

బోయినిపల్లి మండలం ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ల నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా రంగు తిరుపతి, ఉపాధ్యక్షులుగా ఎలగుర్తి దుర్గయ్య, జనరల్ సెక్రటరీగా కుర్మ సురేష్, కోశాధికారిగా గోనే జయంత్, సభ్యులుగా బూరుగు పుష్పలత, బూర్ల జ్యోతి, రమణారెడ్డి, కనకరాజులను ఎన్నుకున్నట్లు ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ తెలిపారు.

### న్యూ ఇయర్ వేడుకలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

న్యూ ఇయర్ వేడుకలు ప్రజలంతా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని హుజురాబాద్ టౌన్ సిఐ సిహెచ్ తిరుమల్ గౌడ్ అన్నారు. ఆయన మాట్లాడుతూ సంవత్సరం ముగింపు సందర్భంగా డిసెంబర్ 31 రోజున రోడ్ల మీద నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవద్దని, ఇతరులకు ఇబ్బంది కలిగించవద్దని అన్నారు. ఇతరులకు ఇబ్బంది కలిగించినట్లు, ప్రవర్తించిన చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. మండల పరిధిలో నాలుగు బృందాలుగా ఏర్పడి స్పెషల్ డ్రైవ్, వెహికల్ చెకింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు జరపడం జరుగుతుందని అన్నారు. ఎవరికి ఇబ్బందులు కలగకుండా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని ఆయన సూచించారు.

## సమస్య పరిష్కారమవుతుందనే నమ్మకాన్ని ఫిర్యాదుదారులకు కలిగించాలి

– రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సమస్యతో పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకం, భరోసా వారిలో కలిగించేలా పని చేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ పోలీస్ సిబ్బందికి సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్ పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ సోమవారం తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా వచ్చిన సిపికి పోలీసు అధికారులు మొక్క అందజేసి స్వాగతం పలకగా, సాయుధ పోలీసులు గౌరవ వందనం చేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్క నాటి, స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం సిపి స్టేషన్ రిసెప్షన్, సిబ్బంది పని తీరును, రికార్డ్స్‌ను పరిశీలించడంతోపాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని, ఆన్‌లైన్ చేస్తున్నారా అని సిబ్బంది, అధికారులను అడిగి తెలుసుకున్నారు. అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న సిడి ఫైల్స్‌ను, పెండింగ్ ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను, గ్రేవ్ కేసులలో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు. నిందితుల అరెస్ట్, రౌడీ షీటర్ల వివరాలు, కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులు, వాటికి సంంధించిన దర్యాప్తు వివరాలను, రోడ్డు ప్రమాదాల నివారణకు, నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు, లా అండ్ ఆర్డర్ సమస్యల గురించి, సమస్యాత్మక గ్రామాల వివరాలు, ట్రబుల్ మాంగర్స్, రౌడీ సీటర్స్ వివరాలు, నమోదు అయిన కేసుల వివరాలు, ఎన్ని కేసులు డిటెక్టివ్ చేశారని సిపి ఇన్‌స్పెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. నూతన సంవత్సరంలో నేరాల నియంత్రణకు సంబంధించి ప్లాన్ ఆఫ్ యాక్షన్, ముందస్తు ప్రణాళిక గురించి పరిశీలించారు. అసాంఘిక కార్యలాకాలపై నిరంతరం నిఘా ఉంచాలని, విధుల్లో ఎవరూ నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు. ఈ తనిఖీల్లో పెద్దపల్లి డిసిపి చేతన, గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్, టూటౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ రావు, లింగమూర్తి తదితరులున్నారు.

## తూతూ మంత్రంగా సివిల్ రైట్స్ డే

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలోని మూడు మండలాల్లో తూతూ మంత్రంగా సివిల్ రైట్స్ డేను నిర్వహిస్తున్నారని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు ఆరోపించారు. ఈ మేరకు ఆయన కలెక్టర్‌కు, అదనపు కలెక్టర్‌కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. స్థానికంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి నెల నిర్వహిస్తున్న సివిల్ రైట్స్ డేను రామగుండం అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలోని రామగుండం, అంతర్గాం, పాలకుర్తి మండలాల్లో అధికారులు నిర్లక్ష్యం వల్ల తూతూ మంత్రంగా నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ ప్రాంతం నుంచి ప్రభుత్వ పరంగా ప్రాతినిధ్యం వహిస్తున్న ముగ్గురు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ సభ్యులతోపాటు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘానికి కూడా వివిధ మండలాలలో సర్క్యులర్ పంపించిన విధంగానే సమాచారాన్ని ప్రభుత్వ ఇవ్వాలని అధికారులకు సూచించారు.

## గోదావరి బ్రిడ్జీపై పెన్సింగ్ ఏర్పాటులో నిర్లక్ష్యం

గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరి బ్రిడ్జీపై పెన్సింగ్ ఏర్పాటులో అధికారులు నిర్లక్ష్యం హిస్తున్నారని, దీంతో నదిలో జరుగుతున్న ఆత్మహత్యలకు ప్రజాప్రతినిధులే బాధ్యత వహించాలని సిపిఐ నగర కార్యదర్శి కె.కనకరాజ్ అన్నారు. గోదావరి నదిలో జరుగుతున్న ప్రమాదాలను నివారించేందుకు పెన్సింగ్ ఏర్పాటు చేయాలని సిపిఐ అనేక ఆందోళన కార్యక్రమాలు నిర్వహించినప్పటికీని పాలకులు, అధికారులు ఏ మాత్రం పట్టించుకోకపోవడం వలన ఆహ్లాదకరంగా ఉన్న గోదావరి నది ఆత్మహత్యలకు నిలయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకా ఎంత మంది చనిపోతే పెన్సింగ్ ఏర్పాటు చేస్తారని ఆయన ప్రశ్నించారు. ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు తక్షణం స్పందించి పెన్సింగ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సిపిఐ పక్షాన పలు ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.

## మతోన్మాదులను కఠినంగా శిక్షించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడలోని ప్రభుత్వ పాఠశాల దళిత ప్రధానోపాధ్యాయులు రాములుపై భక్తి ముసుగులో దాడి చేసిన మతోన్మాదులను కఠినంగా శిక్షించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి డిమాండ్ చేశారు. గోదావరిఖనిలోని మున్సిపల్ కార్యాలయం వద్ద నున్న అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ చిత్ర పటాలు, నల్లజెండాలతో నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎన్.బిక్షపతి, నాయకులు శివ కుమార్, సతీష్ కుమార్, రాజయ్యా, శ్రీనివాస్, సమీర్, శివ, లక్ష్మణ్, పీర్ మహమ్మద్, దీప, మహేశ్వరీ, సుజాత, అంజలి, వాణి, రజిత, వరలక్ష్మి, నర్సమ్మ, సరిత, భాగ్యలక్ష్మి, రాజ్యలక్ష్మి, రమ, రాము, కొమురయ్య తదితరులున్నారు.